ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

కేరళలో మళ్లీ పెరుగుతున్న కరోనా
భద్రతా వైఫల్యం కేసు: ఆరో నిందితుడు అరెస్టు 5లో

epaper.vaartha.com WWW.VAARTHA.COM
మహబూబ్‌నగర్ : fb.com/vaartha
PUBLISHED FROM MAHABUBNAGAR, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
17-12-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 317 పేజీలు : 10+4 వెల : 8.00

## అసెంబ్లీ 20కి వాయిదా

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబర్16:** తెలంగాణ శాసనసభ సమావేశాలు డిసెంబర్ 20వ తేదీకి వాయిదా పడ్డాయి. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై శాసనసభలో చర్చ ముగిసింది. దీంతో గవర్నర్ ప్రసంగంపై ధన్యవాద తీర్మానానికి రాష్ట్ర అసెంబ్లీ ఆమోదం తెలిపింది. అనంతరం అసెంబ్లీ సమావేశాలను తిరిగి బుధవారం పునః ప్రారంభించనున్నట్లు స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ తెలిపారు. ఈనెల 21న కూడా అసెంబ్లీ సమావేశం జరగవచ్చునని సమాచారం. ఇంత వరకు స్పీకర్ ప్రసాద్‌కుమార్ అధ్యక్షతన ≫2

## ముఖ్యమంత్రితో జైరాం భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబర్16:** తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు హాట్‌హాట్‌గా నడుస్తున్నాయి. శనివారం నాడు కేంద్ర మాజీ మంత్రి,కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేష్ అసెంబ్లీకి వచ్చారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ఛాంబర్‌కి జైరాం రమేశ్ వచ్చారు. సిఎం రేవంత్,డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్కలతో పాటు ఇతర మంత్రులను జైం రామేశ్ కలిశారు. ఈ సమావేశంలో పలు అంశాలపై మాట్లాడినట్లు సమాచారం. గవర్నర్ ప్రసంగంపై ధన్యవాద చర్చల ≫2

# ఢీ అంటే ఢీ

ఎన్నారైకేం తెలుసు.. ప్రజాస్వామ్య విలువలు



గవర్నర్ ప్రసంగమంతా తప్పుల తడక



బిఆర్ఎస్ నేత కెటిఆర్‌పై బాణం విసిరిన సిఎం రేవంత్

కెసిఆర్‌కు రాజకీయ భిక్ష పెట్టింది కాంగ్రెస్సే..

ఆయనకు మంత్రి పదవి కూడా కాంగ్రెస్ భిక్షే..

**మేనేజ్‌మెంట్ కోటాలో వచ్చిన కెటిఆర్**

మీ పాపాలన్నీ ఎక్స్‌రే తీసి ప్రజల ముందు పెడతా

అసెంబ్లీలో సిఎం రేవంత్ అగ్గిరవ్వలు

**హైదరాబాద్, డిసెంబర్16 ప్రభాతవార్త:** తెలంగాణ శాసనసభలో అసెంబ్లీలో వాడివేడిగా చర్చ జరిగింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో మాజీ మంత్రులు కెటిఆర్, హరీశ్‌రావు మాటల యుద్ధం జరిగింది. అసెంబ్లీ విపక్షాలతీరుపై ముఖ్యమంత్రి ≫2

**అది వినడానికే సిగ్గుపడుతున్నా**

**నిప్పులు చెరిగిన మాజీ మంత్రి కెటిఆర్**

నామినేటెడ్ సిఎం రేవంత్

**సంస్థల అప్పులే కాని ఆస్తులు చెప్పరా?**

రెండు గ్యారంటీలలో పావలా వంతైనా అమలు కాలేదు

అసెంబ్లీలో కెటిఆర్ ఆగ్రహం

2లో

## కూనంనేని సహా ప్యానల్ స్పీకర్లుగా నలుగురు

**ప్రతిపక్ష నాయకుడిగా కెసిఆర్ పేరును ప్రకటించిన స్పీకర్**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబర్16:** అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ప్యానెల్ స్పీకర్ల పేర్లను స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ ప్రకటించారు. కాంగ్రెస్ నుంచి రేవూరి ప్రకాశ్‌రెడ్డి, బాలూనాయక్, ఎంఐఎం నుంచి కౌసర్ మొహియుద్దీన్,సిపిఐ నుంచి కూనంనేని సాంబశివరావు ఇందులో చోటు దక్కించుకున్నారు. కాగా, ప్రతిపక్ష నాయకుడిగా బిఆర్ఎస్ అధినేత కెసిఆర్‌ను స్పీకర్ ప్రసాద్‌కుమార్ సభలో అనౌన్స్ చేశారు. బిఆర్ఎస్ శాసనసభ నాయకుడిగా కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావును ఎన్నుకొని తీర్మానం కాపి ఇచ్చారని అందుకు ఆయనకు ప్రతిపక్షనాయకుడిగా గుర్తింపు ఇస్తున్నామని స్పీకర్ ప్రసాద్‌కుమార్ తెలిపారు. భారత రాష్ట్ర సమితి రెండో అతిపెద్ద సంఖ్యాబలం వున్న పార్టీ కావడంతో అది ప్రధాన ప్రతిక్షంగా వుంటుందని చెప్పారు.

# డ్రగ్స్‌పై ఉక్కుపాదం

**ఎంత పెద్ద వాళ్లున్నా జైలుకే**

**రాష్ట్ర సరిహద్దులో డ్రగ్స్, గంజాయి వస్తే ఊరుకోం**

గత ప్రభుత్వం సిబ్బందిని కేటాయించలేదు, నిధులు ఇవ్వలేదు

**అసెంబ్లీలో సిఎం రేవంత్‌రెడ్డి**



**హైదరాబాద్, డిసెంబరు 16 ప్రభాతవార్త:** బిఆర్ఎస్ పాలనలో రాష్ట్రం డ్రగ్స్, గంజాయికి అడ్డాగా మారిందని, ఈ డ్రగ్స్ కారణంగా ఎన్నో సంఘటనలు జరిగాయని, కానీ తమ ప్రభుత్వంలో డ్రగ్స్ అరికట్టేందకు పటిష్టమైన ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని ముక్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. శనివారం గవర్నర్ ప్రసంగానికి దన్యవాదాలు తెలిపిపే తీర్మానంపై ముఖ్యమంత్రి సమాధానం ఇచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో డ్రగ్స్ నివారణకు అందరు కలిసి కట్టుగా ముందుకు రావాలన్నారు. డ్రగ్స్ అరికట్టే విషయంలో కఠినంగా వ్యవహరిస్తామన్నారు. డ్రగ్స్ విషయంలో ఎంతటివారినైనా ఉపేక్షించేది లేదన్నారు. రాష్ట్ర సరిహద్దులో డ్రగ్స్ గంజాయి వస్తే ఊరుకోం అన్నారు. రాష్ట్రానికి గంజాయి తీసుకురావాలంటే భయపడాలన్నారు. ఎవరైనా డ్రగ్స్ తీసుకోవాలంటే వణకాలన్నారు. గంజాయి మత్తులో ఎన్నో హత్యలు జరిగాయని, డ్రగ్స్ వెనుక ఎంత పెద్ద వాళ్లున్నా వదిలిపెట్టేది లేదన్నారు. గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన న్యాబ్ కాగితాలకే పరిమితం అయిందన్నారు. డ్రగ్స్ నివారణకు 319 సిబ్బంది కావాలంటే ఒక్క సిబ్బందికి అనుమతి ఇవ్వలేదని, రూ.29కోట్లు అడిగితే ఒక్క రూపాయి ఇవ్వలేదన్నారు. డ్రగ్స్‌ను అరికట్టేందుకు రూ.50కోట్లు అయినా ఇస్తామన్నారు. ఈ విషయంలో మాజీ మంత్రి కెటిఆర్ జోక్యం చేసుకుని మాట్లాడారు. డ్రగ్స్‌ను అరికట్టేందుకు తాము చర్యలు తీసుకున్నామని సమాధానం ఇచ్చారు. సివి ఆనంద్ నేతృత్వంలో న్యాబ్‌ను ఏర్పాటు చేశామని, అన్ని రకాల చర్యలు తీసుకున్నామని తెలిపారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ సివి ఆనంద్‌కు ఇంచార్జ్ మాత్రమే ఇచ్చారని, అవసరమైన నిధులు, సిబ్బందులు ఇవ్వలేదన్నారు. డ్రగ్స్ అరికట్టే విషయంలో అందరు కలిసి సహకరించి మద్దతు ఇవ్వాలన్నారు. ఈ రాష్ట్రం ప్రపంచంతో పోటీ పడే విధంగా సంక్షేమ, అభివృద్ధి విషయంలో ముందుకు వెళ్తున్నామని, దీనికి ప్రతిపక్షాలు సహకరించాలన్నారు. డ్రగ్స్‌కు సంబందించి తాను న్యాయస్థానాన్ని ఆశ్రయించాని తెలిపారు. కోర్టు డ్రగ్స్‌కు సంబంధించిన వివరాలు అందించాలని కోరితే ఒక్క వివరాలు కూడా ఇవ్వలేదన్నారు. పంజాబ్‌కు సంబంధించిన అంశాలను సిఎం ప్రస్తావించగా, దీనిపై మాజీ మంత్రి కెటిఆర్ మాట్లాడుతూ పంజాబ్‌లో ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వంఅన్నారు. కరోనా సమయంలో మందులను బ్లాక్ చేసుకుని అమ్ముకున్న వ్యక్తి ప్రాధాన్యత ≫2

## ఇసుకపై రగడ


**అసెంబ్లీ వెల్‌లోకి దూసుకెళ్లిన బిఆర్ఎస్ నేతలు**

**హైదరాబాద్, డిసెంబరు16 ప్రభాతవార్త:** ఇసుక దోపిడిలో మీ వాటా లేదా అంటూ అని మాజీ మంత్రి కెటిఆర్‌ను సిఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. నేరెళ్లలో దళితులను పోలీసులతో కరెంటు షాకుల పెట్టారని, సంసార జీవితానికి పనికి రాకుండా చేశామరంటూ సిఎం మండిపడ్డారు. మీరా కుమారి చుద్దాం అని వస్తే పోలీసులతో అడ్డుకుని మీరు, దానికి మీరు సిగ్గుపడాలంటూ ఆరోపించారు. ఇక ఖమ్మంలో రైతులను అరెస్టు చేసి బేడీలు వేసిన చరిత్ర మీది, అందుకు సిగ్గుపడు, సిగ్గుతో తలదించుకోవాలంటూ సిఎం వ్యాఖ్యానించారు. ఈ క్రమంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు స్పీకర్ పోడియం వద్దకు వచ్చి సభను అడ్డుకున్నారు. స్పీకర్ సభ వెల్‌లోకి రావద్దని చెప్పారు. సభ ఇంకా అయిపోలేదని, సభ కొనసాగుతుందన్నారు. ఈ క్రమంలో మంత్రి కెటిఆర్ మాట్లాడుతూ ఇసుక విషయంలో తాము స్పష్టంగా ఉన్నామన్నారు. 2004-2014 సంవత్సర కాలంలో ఇసుకపై రూ.39కోట్లు వచ్చిందని అంటే సంవత్సరానికి రూ.4కోట్ల ఆదాయం అన్నారు. 2014-2023 ≫2

## 22న ఎల్‌బి స్టేడియంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**భారీగా గిఫ్ట్‌ల పంపిణి: డిప్యూటీ సిఎం భట్టి**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్16:** ప్రభుత్వం ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. శనివారం రాత్రి ప్రజాభవన్ కార్యాలయంలో క్రిస్మస్ వేడుకల నిర్వహణపై సెలబ్రేషన్ కమిటీ అధికారులతో డిప్యూటీ సిఎం సమీక్ష నిర్వహించారు. తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నిర్వహిస్తున్న మొట్టమొదటి పండుగ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరగాలన్నారు. ప్రజల సంపద ప్రజలకు పంచడంలో భాగంగా పేద కుటుంబాలకు క్రిస్మస్ సందర్భంగా గిఫ్ట్ ప్యాక్‌ల పంపిణీ,విందును ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని ఈనెల 22న ఎల్‌బి స్టేడియంలో నిర్వహిస్తున్న విందు కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హాజరవుతున్న నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. క్రిస్మస్ పేదలు కూడా సంతోషంగా జరుపుకోవాలనే ఆలోచనతో పేదలకుప్రభుత్వం గిఫ్ట్‌ప్యాక్‌లు(దుస్తులు) పంపిణి చేస్తోందని, ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా పకడ్బందీగా నిర్వహించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. జిహెచ్‌ఎంసీ పరిధిలోని 200 ప్రాంతాల్లో 500 మందికి,95 అసెంబ్లీ నియోజకవర్గాల్లో వెయ్యి మందికి చొప్పున గిఫ్ట్ ప్యాక్‌లను పంపిణీ చేయడంతో పాటు విందు ఏర్పాటు చేయాలని సూచించారు. క్రిస్మస్ వేడుకలు నిర్వహణ యాక్షన్ ప్లాన్ గురించి మైనారిటీ సంక్షేమ ≫2





శనివారం న్యూఢిల్లీలో జరిగిన కాంగ్రెస్ సమావేశంలో ఖర్గే, రాహుల్

## అసెంబ్లీ 20కి వాయిదా

అసెంబ్లీ వ్యవహారాల సలహా కమిటీ ఏర్పాటు కాలేదు. బిఆర్ఎస్ఎల్పీ నాయకుడు ఎవరుండాలో బిజెపి ఇంకా తేల్చుచోలేదు. ఎంఐఎం కూడా తమ ఎల్పీ నేతగా అక్బరుద్దీన్ ఓవైసి పేరును ఖరారు చేయలేదు.

**శాసనమండలి నిరవధిక వాయిదా**

శాసన మండలి సమావేశాలు నిరవధికంగా వాయిదా పడ్డాయి.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఈనెల 9వ తేదీన అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఈనెల 14న స్పీకర్ ఎన్నిక జరిగింది. 16న ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ తమిళిసై ప్రసంగించారు. ఈ క్రమంలో శాసనమండలి సమావేశం శనివారం ఒక్కరోజు జరిగింది.

# గవర్నర్ ప్రసంగమంతా తప్పుల తడక

### రెండు గ్యారంటీలలో పావలా వంతైనా అమలు కాలేదు: అసెంబ్లీలో కెటిఆర్ ఆగ్రహం

**హైదరాబాద్, డిసెంబర్ 16,ప్రభాతవార్త:** గవర్నర్ ప్రసంగం పూర్తిగా అసత్యాలు, అభూతకల్పన తప్పుల తడకగా సాగింది, ఇలాంటి ప్రసంగాన్ని వినడానికి ఒక సభ్యుడిగా సిగ్గుపడుతున్నా, ఇంత దారుణమైన ప్రసంగం రాష్ట్ర శాసనసభ చరిత్రలో విని ఉండం అని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారకరామారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై కెటిఆర్ మాట్లాడుతూ వెయ్యి ఎలుకలు తిన్న పిల్లి తీర్థయాత్రలకు బయల్దేరినట్లు చేయాల్సిన ఘాతుకాల్నిచేసి ఆ పాపాలను గత ప్రభుత్వంపై నెపాన్ని నెట్టే ప్రయత్నం ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది.కాంగ్రెస్ పాలన అంటేనే పడావుపడ్డ భూములు, పాడుబడ్డ ఇండ్లు,ఆకలికేకలు,ఆత్మహత్యలు వలసలు,కరువులు, కర్ఫ్యూలు, ఎన్‌కౌంటర్లు,కరెంట్‌కోతలు, కటికచీకట్లు,నెర్రలు బారిన నేలలు నెత్తురుకారిన నేలలు ఇదే కదా 50ఏళ్ళ ఘనత వహించిన కాంగ్రెస్ ప్రభుత్వంలోని అద్భుత పాలన అని ఆయన గుర్తుచేశారు. అలిశెట్టి ప్రభాకర్ ఒక నక్క ప్రమాణం చేసిందనే చురకలు మిని కవితను ఉటంకిస్తూ గవర్నర్ ప్రసంగాన్ని తప్పు పడుతున్నాను అని కెటిఆర్ అన్నారు. గవర్నర్ ప్రసంగం చూసిన తరువాత కాంగ్రెస్ పరిపాలనలో రాష్ట్ర భవిష్యత్ ఐదేండ్లు ఎట్ల ఉండబోతుందో మాకు, రాష్ట్ర ప్రజలకు అర్థమైంది. వాస్తవాలు ప్రజల ముందు పెట్టాల్సిన బాధ్యత మాపై ఉందని కెటిఆర్ స్పష్టం చేశారు. మేము ఎక్కడ ఉన్న ప్రజా ప్రక్షమే అని కెటిఆర్ అన్నారు. కాంగ్రెస్ పాలనలో 2014వరకు తాగునీటికి, సాగునీటికి, కరెంటుకు దిక్కులేదని ఆయన అన్నారు. నల్లగొండజిల్లాలో ఫ్లోరోసిస్ తప్ప ఏమైనా ఉందా అనిప్రశ్నించారు. మహబూబ్‌నగర్ జిల్లాలో కాంగ్రెస్ పాలనలో 50ఎకరాల ఆసామి కూడా వలసపోయి మేస్త్రీగా పనిచేసేవారు అలాంటిది ఇప్పుడు మనవద్దకు నాట్లు వేసేందుకు ఇతర రాష్ట్రాల కూలీలు వస్తున్నారని తెలిపారు. బస్సు బంగారం ఫ్రీ అని మభ్యపెట్టి అధికారంలోకి కాంగ్రెస్ వచ్చిందని అని ఆయన ఎద్దేవాచేశారు. మహాలక్ష్మి పథకం కింద తెలంగాణ మహిళలకు 2500 ఇవ్వడం, గ్యాస్‌సిలెండర్ 500 రూపాయలకు ఇవ్వడం ఎప్పటినుంచిమొదలుపెడుతారని కెటిఆర్ అడిగారు. లగ్జరీ గరుడ,బస్సులో కూడా ఉచిత ప్రయాణం అని చెప్పి ఇప్పుడు పల్లెవెలుగు, సిటి,ఎక్స్‌ప్రెస్ బస్సులకు మాత్రమే పరిమితం చేయడం అన్యాయం అని కెటిఆర్అన్నారు. అధికారంలో కూర్చున్నా ఒక్కరికికూడా ఐటిఐఆర్ తెల్వదు అభ్యుదయం తెల్వని వాళ్ళు అవాస్తవాలుచెబుతున్నారు. 2035లో 2లక్షల ఐటి ఎగుమతులు లక్ష్యంగా మీరు పెట్టుకొంటే మేం ఐటిఐఆర్ లేకున్నా కూడా 2022-23 వరకు రూ.2లక్షల 41వేల కోట్ల ఎగుమతులు లక్ష్యం సాధించాం. మొదటి రోజునే మెగా డిఎస్సీ వేస్తామన్నారు అదే విధంగా రెండులక్షల ఉద్యోగాలు ప్రతి సంవత్సరం భర్తీ చేస్తామనే హామికి సంబంధించిన వివరాలు ఇంకా ప్రకటించలేదని కెటిఆర్ గుర్తుచేశారు. చెన్నూరు నియోజకవర్గంకు 40వేల ఉద్యోగాలు ఇస్తామని వివేక్ హామి ఇచ్చారు ఆయన ఆహామి నిలబెట్టుకోవాలని ఆకాంక్షిస్తున్నాను. ట్రాన్స్‌కోకు 81516కోట్ల అప్పులు మాత్రమే చూపారు కాని ఆస్తులు వివరించడంలేదని ఆయన అన్నారు. ట్రాన్స్‌కో ఆస్తులు24వేల కోట్లు జెన్‌కో 53వేల కోట్లు డిస్కాం 59వేల కోట్లు ఆస్తులుమొత్తంగా ఒక లక్షా 75వేల కోట్లు వున్నాయనిఆయన గణాంకాలతో వివరించారు. కాంగ్రెస్ 2014లో 11వేల డిస్కాం అప్పులు వదిలేస్తే దానితో పాటు 9వేల కోట్లు చెల్లించాము. 2009-13 సంవత్సరాలలో 8198 మంది రైతులు కరెంటుశాఖతో చనిపోయారు అనికెటిఆర్ గుర్తుచేశారు. మార్చి 17వరకు ఆరుగ్యారెంటీలు అమలు కోసం ప్రజలు వేచి ఉన్నారు. హరీష్‌రావు ఆరోగ్యమంత్రిగానే ఆరోగ్యశ్రీ 10లక్షలు అమలు చేశాం. ప్రజావాణి ప్రతి సోమవారం కలెక్టరేట్‌లో జరుగుతూనే ఉంది. ఫస్ట్ క్యాబినెట్‌లో ఆరు గ్యారెంటీలకు చట్ట బద్దత ఇస్తామని మీ నాయకుడు రాహుల్‌గాంధీ అన్నారు మూడు క్యాబినెట్‌లు అయ్యాయి చట్టబద్ధతరాలేదు. మీ హయాంలో అంకాపూరు గంగాదేవిపల్లి మాత్రమే ఉండేవి కానీ 30శాతం గ్రామపంచాయతీలు ఆదర్శంగా ఎదిగాయి.

**పొన్నమన్న కాంగ్రెస్ దురాగతాలను బరాబర్ చెప్తాం:**

ఇందిరమ్మ కాంగ్రెస్ పాలనలో దేశపరిస్థితులు కెటిఆర్ మననం చేసుకుంటుండగా పొన్నం ప్రభాకర్ అడ్డుతగిలాడు దీనితో పొన్నం ప్రభాకర్ మొదటిసారి శాసనసభకు వచ్చారు. మంత్రి అయ్యారు తొందరపడకండి.మా తాతలు నేతులు తాగింద్రు మా మూతులు వాసన చూడండ్రీ అంటే కుదరదు కేవలం క్రెడిట్ మాత్రమే మేం తీసుకుంటాం నాగార్జున సాగర్ కట్టినం, శ్రీశైలంకట్టినం మిగితాది అంతా వేరే ఖాతాలో తోస్తాంమంటే కుదరదు కాంగ్రెస్ దురాగతాలను బరాబర్ చెప్తాం.పొన్నం అన్నా ఉలికిపాటు ఎందుకే అని కెటిఆర్ ప్రశ్నించారు.పొన్నం ప్రభాకర్ ఏపి చరిత్ర మాట్లాడొద్దని అంటారు పరిగి ఎమ్మెల్యే మాజీ సిఎం రాజశేఖర్‌రెడ్డి గత ముఖ్యమంత్రుల పేర్లు తీసుకున్నారు కదా అందుకే 50ఏళ్ళ విధ్వంసం గురించి మాట్లాడుతున్నాను. ఇంతెందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తమ బంధువు దహనసంస్కారం అయ్యాక స్నానంచేసేందుకు నీళ్ళులేక తలపై నీళ్ళుచల్లుకున్న దుర్భరపరిస్థితులు అసెంబ్లీలో వివరించిన రికార్డులను చదివి వినిపించారు.

**SINGAM KUIL WHITE SATURDAY**
DrawDate on:16/12/23

| DAY - SINGAM SERIES Dr No:217 | DAY - KUIL SERIES Dr No:217 |
|---|---|
| 1st Prize Rs.100000/- 517841 | 1st Prize Rs.100000/- 735656 |
| 2nd Prize Rs.7000/- 94284 | 2nd Prize Rs.7000/- 17048 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 01792 10203 26086 40215 56402 | 05115 31252 47077 48419 54390 |
| 62359 68571 82181 96047 96681 | 59950 63991 65218 69009 92606 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0899 0905 1656 3123 3444 5706 6009 | 0887 0908 2116 3530 3615 6120 6135 |
| 8964 8976 9863 | 6154 7001 9466 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0001 1657 2597 4993 5194 5893 6185 | 3962 5306 5447 6377 7032 7155 7414 |
| 7989 8134 9432 | 8232 9192 9789 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0012 2042 3193 4854 6599 7905 9006 | 0176 2099 4028 5585 6979 8301 9606 |
| 0139 2090 3442 5102 6614 8115 9045 | 0356 2204 4070 5798 7097 8352 9669 |
| 0175 2199 3461 5155 6708 8170 9091 | 0811 2209 4226 5944 7262 8493 9722 |
| 0412 2271 3613 5268 6745 8181 9118 | 0816 2366 4270 5946 7340 8632 9771 |
| 0513 2357 3791 5282 6762 8227 9290 | 0826 2444 4529 6030 7496 8667 9780 |
| 0595 2490 3804 5362 6820 8263 9609 | 1084 2509 4738 6248 7562 8751 9802 |
| 0608 2558 3996 5370 7008 8384 9678 | 1132 2645 4749 6250 7567 8878 9812 |
| 1270 2580 4125 5649 7061 8404 9698 | 1324 2716 5054 6316 7588 8979 9831 |
| 1501 2707 4172 5804 7069 8589 9714 | 1516 2802 5061 6464 7661 9027 9900 |
| 1555 2949 4353 5838 7105 8645 9840 | 1668 2845 5151 6475 7823 9112 9927 |
| 1564 2954 4523 5861 7150 8692 | 1754 2910 5161 6494 8055 9147 |
| 1610 2975 4607 6068 7385 8722 | 1776 3341 5225 6733 8115 9207 |
| 1651 3031 4672 6146 7416 8818 | 1850 3508 5237 6779 8183 9276 |
| 1908 3047 4697 6160 7511 8865 | 1857 3755 5298 6916 8240 9512 |
| 1987 3054 4736 6373 7630 8992 | 2040 3929 5378 6931 8251 9567 |

**THANGAM VAIRAM SKILL SATURDAY**
DrawDate on:16/12/23

| DAY - THANGAM SERIES Dr No:217 | DAY - VAIRAM SERIES Dr No:76 |
|---|---|
| 1st Prize Rs.100000/- 156306 | 1st Prize Rs.50000/- 824109 |
| 2nd Prize Rs.7000/- 50659 | 2nd Prize Rs.7000/- 63937 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 17132 32268 36551 61827 63653 | 01786 19546 28050 31071 36048 |
| 65559 77027 82591 84437 86079 | 41338 45172 50732 58959 72705 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0414 0534 1746 1873 2657 3921 5113 | 0408 1203 3313 3544 3654 4140 4871 |
| 6462 7586 8680 | 5907 7862 9817 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1132 1581 2080 3057 5707 6587 6909 | 2461 3147 3948 4657 4957 6137 6385 |
| 9123 9393 9691 | 7139 8788 9338 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0116 1323 2573 3660 5290 7461 8663 | 0071 1891 3357 4415 5571 6939 9265 |
| 0121 1389 2687 3724 5332 7498 8717 | 0097 1928 3359 4580 5643 7182 9383 |
| 0159 1441 2741 4024 5603 7559 8908 | 0123 1973 3414 4726 5787 7357 9387 |
| 0219 1454 2782 4453 5715 7864 9072 | 0447 1982 3443 4733 5809 7840 9554 |
| 0224 1475 2900 4562 5763 8240 9386 | 0579 1987 3500 4981 5892 7844 9622 |
| 0299 1516 2929 4579 6022 8290 9392 | 0654 2104 3504 5022 5944 7951 9647 |
| 0428 1586 3125 4620 6111 8296 9456 | 0669 2170 3536 5104 6029 8069 9772 |
| 0469 1613 3187 4624 6114 8318 9508 | 0924 2343 3630 5139 6060 8449 9921 |
| 0704 1634 3229 4715 6243 8425 9772 | 1032 2780 3735 5162 6191 8543 9946 |
| 0764 1831 3273 4748 6245 8440 9917 | 1309 2890 3766 5245 6354 8698 9962 |
| 0956 2016 3291 4750 6343 8452 | 1351 2940 3804 5345 6415 8743 |
| 1032 2137 3341 4836 6555 8500 | 1429 3131 4062 5369 6521 8764 |
| 1130 2143 3358 4880 6570 8503 | 1482 3213 4170 5395 6601 8773 |
| 1245 2232 3367 4891 6948 8585 | 1496 3221 4179 5477 6742 8843 |
| 1251 2380 3575 5102 7289 8622 | 1722 3345 4311 5547 6839 9252 |

**KUMARAN VISHNU WAVE SATURDAY**
DrawDate on:16/12/23

| DAY - KUMARAN SERIES Dr No:217 | DAY - VISHNU SERIES Dr No:217 |
|---|---|
| 1st Prize Rs.50000/- 678741 | 1st Prize Rs.50000/- 954275 |
| 2nd Prize Rs.7000/- 64307 | 2nd Prize Rs.7000/- 68934 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 24418 34108 37795 40219 62527 | 01498 14785 26553 33323 42937 |
| 66761 76952 77086 88028 90629 | 51210 53094 72295 79553 98088 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0293 0712 2188 3062 5033 5465 6895 | 2237 2979 3379 3613 3704 4622 5140 |
| 7933 9677 9961 | 7551 9504 9547 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0286 2008 2223 3145 3421 4037 4367 | 0173 0442 1036 1735 2523 3340 3839 |
| 6383 8462 9913 | 4333 4795 5621 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0111 1309 2715 4132 5748 7228 8751 | 0197 2668 4125 5174 6801 7469 8296 |
| 0173 1406 2929 4179 5805 7336 8842 | 0303 2778 4293 5235 6860 7481 8306 |
| 0179 1504 2982 4417 5834 7537 9034 | 0381 2865 4310 5327 7020 7553 8536 |
| 0321 1517 3080 4436 5970 7614 9048 | 0578 2879 4311 5334 7055 7565 8657 |
| 0415 1526 3108 4501 6184 7760 9143 | 0722 2911 4364 5361 7123 7648 8727 |
| 0440 1536 3435 4559 6256 7831 9310 | 0743 2948 4439 5732 7133 7790 8967 |
| 0470 1581 3516 4666 6377 7917 9411 | 0791 2989 4457 5995 7145 7845 9013 |
| 0489 1629 3549 4684 6565 7931 9707 | 1443 3309 4503 6032 7218 7946 9386 |
| 0580 1726 3594 4831 6604 7937 9858 | 1444 3510 4590 6063 7281 7951 9391 |
| 0627 2225 3735 4833 6657 7943 9876 | 1506 3532 4682 6074 7287 7954 9450 |
| 0716 2227 3753 4854 6712 7984 | 1549 3669 4730 6198 7352 8037 |
| 0747 2422 3824 4913 6716 8065 | 1611 3703 4988 6358 7355 8123 |
| 0840 2508 3936 5268 6810 8112 | 2074 3766 5044 6590 7358 8177 |
| 1030 2569 3995 5642 6917 8453 | 2474 3768 5071 6712 7410 8213 |
| 1112 2677 4076 5687 7026 8674 | 2563 4120 5104 6728 7461 8237 |

**ROSA DEAR DIAMOND SATURDAY**
DrawDate on:16/12/23

| DAY - ROSA SERIES Dr No:217 | DAY - DEAR SERIES Dr No:217 |
|---|---|
| 1st Prize Rs.100000/- 473552 | 1st Prize Rs.100000/- 345488 |
| 2nd Prize Rs.7000/- 45671 | 2nd Prize Rs.7000/- 29490 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 01240 37825 40713 41297 46882 | 23318 23708 33417 52664 59393 |
| 55976 60011 85606 88001 88821 | 61180 67406 73805 77483 97338 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0541 1261 2897 3035 3081 3306 3999 | 0285 2428 3389 3412 3847 3849 3917 |
| 4410 6272 9901 | 4347 5982 7990 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1084 2261 2708 2901 2951 3738 4493 | 0689 0740 2210 2332 4598 5251 6104 |
| 6056 7269 9763 | 6692 7113 7719 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0208 1416 3257 4344 5436 6921 8962 | 0057 1697 3690 4824 6285 7631 9223 |
| 0220 1418 3543 4365 5450 7039 9088 | 0101 1751 3692 4887 6420 7669 9353 |
| 0222 1550 3549 4424 5503 7131 9453 | 0102 1927 3759 4969 6468 7869 9411 |
| 0233 1695 3622 4596 5880 7236 9485 | 0228 1930 3769 5056 6503 7985 9519 |
| 0366 1824 3647 4748 6327 7464 9526 | 0259 2335 3788 5237 6646 8142 9558 |
| 0470 1851 3763 4828 6352 7550 9579 | 0583 2673 3804 5399 6857 8183 9659 |
| 0529 2031 3787 4882 6363 7565 9602 | 0647 2749 3837 5467 6883 8191 9751 |
| 0612 2112 3840 4914 6446 7581 9651 | 0707 2799 3991 5742 7254 8302 9821 |
| 0865 2119 3850 5111 6447 7589 9827 | 0725 2954 4054 5769 7405 8381 9973 |
| 0905 2129 3902 5132 6688 7688 9911 | 0974 3177 4100 5886 7450 8525 9989 |
| 1036 2148 3910 5203 6726 8184 | 1002 3238 4215 5950 7464 8748 |
| 1235 2495 4074 5204 6775 8196 | 1150 3242 4216 5953 7528 8756 |
| 1268 2517 4226 5348 6794 8349 | 1461 3351 4735 6038 7549 8793 |
| 1285 2610 4231 5374 6831 8487 | 1534 3362 4787 6189 7619 8899 |
| 1341 2968 4262 5411 6899 8854 | 1553 3654 4790 6219 7628 9139 |

**NALLANERAM MANI SKILL SATURDAY**
DrawDate on:16/12/23

| DAY - NALLANERAM SERIES Dr No:217 | DAY - MANI SERIES Dr No:76 |
|---|---|
| 1st Prize Rs.50000/- 956167 | 1st Prize Rs.50000/- 276384 |
| 2nd Prize Rs.7000/- 33695 | 2nd Prize Rs.7000/- 93683 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 03757 26048 27729 29618 46287 | 18183 20911 22465 39513 39813 |
| 54722 57980 63584 70875 81093 | 43558 44734 49371 78441 87268 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0307 0973 1096 1421 2531 3121 3242 | 1026 2334 2563 2688 4969 5607 6287 |
| 4888 7609 8466 | 7882 9211 9314 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0986 1377 2159 3592 4138 4635 6073 | 0436 2215 2767 3006 3121 3598 3658 |
| 6903 8140 8909 | 6846 6855 9193 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0007 1720 3410 4616 6422 7741 9010 | 0088 1603 3188 4758 6572 8010 8965 |
| 0037 1776 3468 4621 6534 7983 9032 | 0330 1664 3211 4836 6600 8022 9119 |
| 0266 1860 3536 5088 6560 8040 9069 | 0406 1801 3306 5291 6605 8050 9169 |
| 0407 1919 3686 5257 6633 8178 9455 | 0774 2079 3369 5303 6607 8087 9395 |
| 0470 1997 3783 5679 6782 8232 9523 | 0823 2375 3403 5595 6856 8210 9407 |
| 0486 2018 3793 5877 6984 8471 9722 | 0878 2450 3427 5714 7134 8297 9498 |
| 0737 2081 3799 5957 7008 8538 9798 | 1047 2586 3612 5823 7247 8308 9540 |
| 0815 2082 3819 6044 7020 8556 9908 | 1075 2922 3736 5895 7431 8495 9601 |
| 0850 2089 3860 6080 7067 8559 9927 | 1122 2936 3913 5931 7433 8612 9614 |
| 0866 2577 3864 6087 7141 8657 9966 | 1271 2978 3958 6005 7583 8613 9700 |
| 0920 2834 4072 6090 7250 8687 | 1415 2980 4092 6037 7824 8616 |
| 1551 3075 4162 6098 7359 8890 | 1416 2983 4114 6181 7891 8756 |
| 1621 3093 4403 6148 7401 8912 | 1531 2999 4384 6183 7912 8873 |
| 1660 3275 4418 6204 7499 8991 | 1539 3075 4509 6261 7926 8932 |
| 1711 3371 4446 6417 7607 9009 | 1601 3138 4543 6263 7984 8933 |

**SWARNALAXMI LION GOLD SATURDAY**
DrawDate on:16/12/23

| SWARNALAXMI SERIES Dr No:217 | DAY - LION SERIES Dr No:76 |
|---|---|
| 1st Prize Rs.50000/- 782346 | 1st Prize Rs.50000/- 824146 |
| 2nd Prize Rs.7000/- 58935 | 2nd Prize Rs.7000/- 92500 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 14487 25765 36312 47140 58114 | 13356 13755 24330 35542 46723 |
| 58488 69969 71849 82815 93406 | 57348 68273 68881 79928 81164 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0474 0535 1311 2484 2918 4354 4697 | 0130 0957 2478 2579 5264 5762 5821 |
| 6138 9185 9837 | 6291 6843 8299 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0896 2157 2705 3241 3313 3874 6550 | 1305 1365 3975 4279 5142 5321 7415 |
| 6577 8857 9542 | 8522 8916 9929 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0008 1378 3011 4193 5599 7041 8967 | 0029 1541 2511 3583 5578 7262 9225 |
| 0238 1435 3040 4212 5677 7098 8990 | 0060 1564 2566 3633 5621 7402 9267 |
| 0315 1545 3146 4258 5694 7130 9046 | 0205 1637 2615 3735 5739 7422 9375 |
| 0367 1606 3173 4443 5732 7274 9073 | 0483 1665 2828 3904 5811 7488 9417 |
| 0566 1623 3215 4614 5901 7543 9261 | 0592 1763 2864 4082 5959 7668 9578 |
| 0587 1653 3629 4631 6122 7688 9534 | 0674 1834 2869 4166 5971 7840 9644 |
| 0761 1868 3646 4665 6211 7696 9620 | 0887 1839 2874 4353 6080 8089 9682 |
| 0829 1967 3695 4701 6278 7819 9692 | 0897 1909 2907 4524 6254 8181 9718 |
| 0833 2167 3818 5152 6367 7829 9801 | 0928 2045 2984 4742 6272 8213 9777 |
| 0957 2186 3820 5244 6420 8052 9830 | 0952 2050 3038 4927 6557 8349 9813 |
| 1023 2320 3942 5331 6480 8287 | 1121 2068 3158 5007 6623 8668 |
| 1087 2394 3953 5338 6825 8561 | 1143 2112 3263 5015 6885 8820 |
| 1105 2398 4000 5431 6885 8567 | 1275 2340 3499 5451 6888 8877 |
| 1261 2617 4066 5464 6911 8680 | 1408 2422 3544 5460 6894 9082 |
| 1347 2618 4098 5488 6950 8738 | 1465 2464 3549 5576 7033 9201 |

# ఎన్నారైకేం తెలుసు.. ప్రజాస్వామ్య విలువ

తీవ్రస్థాయిలో ముఖ్యమంత్రి విరుచుకపడ్డారు. అదేస్థాయిలో హరీష్, కెటిఆర్ ప్రత్యుత్తరం ఇచ్చారు. 'కొంతమంది ఎన్ఆర్ఐలకు ప్రజాస్వామిక స్ఫూర్తి అర్థం తెలియట్లేదు. మనం ప్రయత్నం చేసినా కూడా వారు తెలుసుకోరు. సభ్యుల సంఖ్య ముఖ్యం కాదు ప్రజాస్వామ్య స్ఫూర్తి వుండాలి... పాలకపక్షంకు సలహాలు సూచనలు ప్రజాప్రయోజనం కోసం ఇవ్వండి, మేం ఆచరిస్తాం అవి ఆచరించకపోతే ధర్నాలు,రాస్తారోకోలు ఆమరణ దీక్షలు చేయండి.. మా భాష గౌరవంగా సూచనలు సలహాలు ప్రతిపక్షాల నుంచి స్వీకరిస్తాం అంటే మీరేమో అచ్చోసిన ఆంబోతులా పోడియంకు వస్తాం అంటే సరికాదు" అంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాజీ మంత్రి సిరిసిల్ల ఎమ్మెల్యేపై సెటైర్ వేశారు . తెలంగాణ అసెంబ్లీలో కెటిఆర్ రేవంత్‌రెడ్డి మధ్య ఎన్ఆర్ఐ, చీమలు పెట్టిన పుట్టలో పాములు దూరినట్లు అన్న అంశంపై హాట్‌హాట్‌గా చర్చజరిగింది. గవర్నర్ ధన్యవాదాలు తెలిపే తీర్మాణంపై కెటిఆర్ చేసిన వ్యాఖ్యలకు రేవంత్ కౌంటర్ ఈ విధంగా ఉంది..."గత పాలన గత పాలన అంటూ ఎప్పుడు నిందించే కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుకు రాజకీయ బిక్షపెట్టింది కాంగ్రెస్ పార్టీ సింగిల్ విండో సీటు ఇస్తే ఓడిపోయారు.ఎంపి చేసింది కాంగ్రెస్ పార్టీ ,ఆయనకు షిప్పింగ్ మినిస్టర్ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ,ఎమ్మెల్యే కాకుండా నే ఆరోజు రాజశేఖర్‌రెడ్డి మా నాయకుడు ఆయన అల్లున్ని మంత్రిగా ప్రమాణస్వీకారం చేయించాడని చరిత్రను ముఖ్యమంత్రి గుర్తుచేశారు. కెసిఆర్‌కు యూత్‌కాంగ్రెస్ నాయకుడిగా మంత్రిగా ముఖ్యమంత్రిగా అవకాశాలు కల్పించింది కాంగ్రెస్ పార్టీ అని ఆయన అన్నారు. పోతిరెడ్డిపాడుకు పొక్క పెట్టినరోజు నాయిని నర్సింహారెడ్డి కడప ఇంచార్జ్ మంత్రిగా వున్నాడు. పి.జె.ఆర్ మాత్రమే. కృష్ణా జలాల కోసం మాట్లాడిన నాయకుడు పిజెఆర్ తమ నేతనే అని చెప్పుకొచ్చారు.చీమలు పెట్టిన పుట్టలో జొర్రినట్లు కెటిఆర్ మేనేజ్‌మెంట్ కోటాలో వచ్చారని వ్యాఖ్యలు చేశారు.చంద్రబాబు పార్టీ సహకారంతో సిరిసిల్లలో గెలిచాడు. కేకే మహేందర్‌రెడ్డి అన్యాయం చేశారని రేవంత్ అన్నారు,. గత పాలన గురించి చర్చపెడుదాం గత పాలకులలో పాపం వుందంటే ఆనాటి పాలకుల్లో చాలామంది ఇప్పుడు బిఆర్ఎస్‌లో ఉన్నారు. 2014 జూన్ నుంచి పదేళ్ళలో జరిగిన అవినీతి దుర్వినియోగం అభివృద్ధిపేరిట జరిగిన జీవన విధ్వంసం అంతా ఎక్స్‌రేతీసి పెడుతాం అని ఆయన సభకు తెలిపారు. ప్రజలకు ఈనాటి మీ పాలనవైఫల్యాలు మా విజన్ ముందుపెడుతాం వారే విశ్లేషించుకుంటారు. పిల్లిశాపాలకు ఉట్లుతెగిపడవు అని రేవంత్‌రెడ్డి వివరించారు. ప్రతిపక్షాలను గౌరవించే సాంప్రదాయం కాంగ్రెస్‌కుందని రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.

బిఆర్ఎస్ కార్యనిర్వహాక అధ్యక్షుడు సిరిసిల్ల ఎమ్మెల్యే మాట్లాడుతూంటే ముఖ్యమంత్రితో సహా డిప్యూటి ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో పాటు ఐదుగురు మంత్రులు పదేపదే అడ్డుపడినారు. కెటిఆర్ ప్రసంగం మొదలుపెట్టడమే దాడిచేసినట్లు మాట్లాడటం సరికాదని అన్నారు. నిర్మాణాత్మక సూచనలుఇస్తే తీసుకుంటాం రాష్ట్రాన్ని అప్పుల కుప్పల తయారించింది బిఆర్ఎస్ అని డిప్యూటి ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఆర్‌డబ్ల్యుఎస్ ద్వారా కట్టిన వ్యవస్థలు సంస్థలు ధ్వంసం చేశారు. ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు ప్రతీ గల్లికి నీళ్ల కాంగ్రెస్ పాలనలోనే ఇచ్చింది మేము లెక్కలు చెప్పగలం. తెలంగాణను రూ.5లక్షల కోట్ల అప్పుల రాష్ట్రంగా మార్చారు అని భట్టి అన్నారు. ప్రజాస్వామ్యయుతంగా సభను నడుపాలనుకుంటున్నాం నిర్మాణాత్మక సూచనలు ఇస్తే స్వాగతిస్తాం అని అన్నారు.

**కాంగ్రెస్ కు బిక్ష పెట్టింది కెసిఆర్ : హరీష్‌రావు**

కాంగ్రెస్‌కు బిక్ష పెట్టిందే కెసిఆర్ అని మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. 14నెలలకే వైఎస్ సర్కార్ నుంచి వైదొలిగామన్నారు. 610జివో అమలు చేయనందుకు, నక్సలైట్లను చర్చకు పిలిచి ఎన్‌కౌంటర్లతో చంపుతున్నందుకు, పులిచింతలతో నల్లగొండను ముంచుతున్నందుకు, పోతిరెడ్డిపాడు నుంచి నీటిని తరలించేందుకు స్లూజ్ పరిమాణం పెంచడాన్ని నిరసిస్తూ ఆరోజు మేం రాజీనామా చేశాం. వైఎస్ హయాంలో కృష్ణాజలాల పరిరక్షణకు మాతో పోరాడినది పిజెఆర్ మాత్రమే. పదవుల కోసం పెదవులు మూసుకొన్నది ఈ కాంగ్రెస్ నాయకులు మాత్రమే. పేగులు తెగేవరకు పోరాడింది మేం అని హరీష్ అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్‌కు జీవం పోసిందే కాంగ్రెస్ అన్నారు. కెసిఆర్ తో పొత్తుపెట్టుకుంటేనే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. రేవంత్ ఎబివిపితో మొదలు పెట్టి టిఆర్ఎస్,టిడిపి కాంగ్రెస్ ఇలా పార్టీలు మారారు రేవంత్‌రేపు ఏ పార్టీలో ఉంటారో తెల్వదన్నారు. పార్టీలు మారని చరిత్ర తమదన్నారు.



న్యూఢిల్లీలో శనివారం ప్రధాని మోడీతో భేటీ అయిన ఒమన్ సుల్తాన్ హైతమ్ బిన్ తారిక్

# ప్రధాని మోడీతో ఒమన్ సుల్తాన్ భేటీ

**న్యూఢిల్లీ, డిసెంబరు 16:** ఒమన్ సుల్తాన్ హైతమ్ బిన్ తారిక్‌తో ప్రధానిమోడీ భేటీ అయ్యారు. ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాల బలోపేతం, వాణిజనయం, పెట్టుబడులు తదితరఅంశాలపై చర్చించారు. దేశాధినేత హోదాలో హైతమ్‌బిన్ తారిక్ భారత్‌కు రావడం ఇదే తొలిసారి. భారత్ ఒమన్ వ్యూహాత్మక భాగస్వామనయనికి మరింత బలం చేకూరిందని సుల్తాన్ అన్నారు. ఢిల్లీలోని హైదరాబాద్ హౌస్ వేదికలో భేటీ అనంతరం విదేశాంగ ప్రతినిధి అరిందమ్ బాగ్చి సమావేశం వివరాలను వెల్లడించారు. ద్వైపాక్షిక సంబంధాలను మెరుగుపరుచుకోవడం, భవిష్యత్‌ప్రయోజనాల దృష్ట్యా పరస్పర సహకారమార్గాలను అన్వేషించడం తదితర అంశాలపై నేతలిద్దరూ చర్చించినట్లు బాగ్చి తెలతిపారు. అంతకుముందు రాష్ట్రపతిభవన్ ప్రాంగణంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధానిమోడీ సహా పలువురు కీలక నేతలు సుల్తాన్ హైతమ్‌కు స్వాగతం పలికారు. అనంతరం త్రివిధ దళాలనుంచి హైతమ్ గౌరవ వందనం స్వీకరించారు. ఆయన భారత పర్యటన ఇరుదేశాలమధ్య దౌత్యసంబంధాల్లో ఒక మైలురాయిగా నిలుస్తుందని విదేశాంగప్రతినిధి తెలిపారు. ఇరువురు నేతలమధ్య చర్చలు ఉత్పాదకత దిశగా సాగాయని అన్నారు. భారత్ ఒమన్ చాలా కాలంగా వ్యూహాత్మక భాగస్వాములుగా కొనసాగుతున్నారు. వాణిజ్యం, పెట్టుబడుల్లో పరస్పరం సహకరించుకుంటున్నాయి.

# డ్రగ్స్‌పై ఉక్కుపాదం

ఇచ్చారన్నారు. వేల రూపాయలకు ముందులను అమ్ముకున్నారడని, బ్లాక్ చేసి అమ్ముకున్న వ్యాపారవేత్తకు రూ.450కోట్లకు రాజ్యసభ సీటు ఇచ్చారన్నారు. తమది ప్రజాప్రభుత్వం అని రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రగతి భవన్ గడీలు బద్దలు కొటిన్ట ప్రజలు తమ సమస్యలు విన్నవిచేందుకు రావడం బిఆర్ఎస్ నేతలు సహించలేకపోతున్నారన్నారు. గతంలో ఉప ముఖ్యమంత్రి మహముద్ అలీ ప్రగతిభవన్‌లోకి ప్రవేశం లేదని హోంగార్డు వెనక్కి పంపించారన్నారు. అప్పటి ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్ సిఎం కలిసేందుకు ప్రగతిభవన్‌కు వెళ్లే అనుమతి లేదని పోలీసులు వెనక్కి పంపించారన్నారు. సిఎంను కలిసేందుకు వెళ్లిన ప్రజాగాయకుడు గద్దను సైతం అవమనపరిచారన్నారు. గంటల కొద్ది ఆయన్ను ప్రగతిభవన్ గేటు వద్ద నిలబెట్టారన్నారు. ఈసంఘటలు ప్రజలు గమనించారన్నారు. బిఆర్ఎస్ హయాంలో ముఖ్యమంత్రిని కలవాలంటే మంత్రులు, గద్దరుకు అవకాశం లేదన్నారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని పునరుద్దరించి ప్రజలకు స్వేచ్ఛ కల్పించామన్నారు. ప్రజలు స్వేచ్ఛగా వచ్చి ఎవరైనా తమ సమస్యలు చెబితే వినేందుకు ప్రభుత్వం సిద్దంగా ఉందన్నారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సంపత్‌కుమార్‌లు నిరసన తెలిపినందుకు వారి శాసనసభ్యత్వాలను రద్దు చేసిన చరిత్ర ప్రజలు మరిచిపోలేదన్నారు. ప్రభుత్వం ఏర్పడిన మొదటి రోజే మంత్రి వర్గ సమావేశం నిర్వహించి ఆరు గ్యారెంటీలకు ఆమోదం తెలిపామని, ఆరు గ్యారెంటీలకు చట్టబద్దత కల్పించే కార్యాచరణ రూపొందిస్తున్నామన్నారు. అమరవీరుల కుటుంబాలను ఎప్పుడైనా ప్రగతిభవనకు పిలిచి గౌరవించారా అంటూ ప్రశ్నించారు. ఉద్యమంలో బిడ్డలను కోల్పోయిన కుటుంబాలను ఎప్పుడైనా ఆదుకున్నారా అంటూ ప్రశ్నించారు. పది సంవత్సరాల అధికారంలో ఉండి తెలంగాణ ఉద్యమకారుపలై కేసులు ఎత్తివేయలేదన్నారు. తెలంగాణ కోసం ఉద్యోగం వదులుకున్న డిఎస్‌పి నళినికి ఎందుకు న్యాయం జరగలేదన్నారు. కెసిఆర్ తన కుటుంబంలోని కుమారుడు, కుమార్తె, బంధులకు మాత్రం మంత్రి పదవులు ఇచ్చారన్నారు. ఉద్యమ పార్టీ అని చెప్పే బిఆర్ఎస్ ధర్నాచౌక్ ఎత్తేసిందని, కానీ తమ ప్రభుత్వ ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు మేం ధర్నాచౌక్‌ను పున రుద్దరణ చేసి తెలంగాణ ప్రజలకు హక్కులు కల్పిస్తే అభినందించాల్సి పోయి విమర్శిస్తున్నారన్నారు. కావలంటే కెటిఆర్, బిఆర్ఎస్ నేతలు ధర్నాచౌక్‌లో దర్నాలు చేసుకోవచ్చునన్నారు.

తమది రైతు ప్రభుత్వం, వారికి ఆదాయం పెంచామని బిఆర్ఎస్ చెప్పుకుందన్నారు. అయితే రైతుల ఆదాయంలో తెలంగాణ రూ.9403లతో 25వ స్థానంలో ఉందని, రూ.29348 ఆదాయంతో మేఘాలయ మొదటి స్థానంలో ఉందన్నారు. ఆత్మహత్యల విషయంలో తెలంగాణ మొదటి రెండు స్థానాలలో ఉందన్నారు. గత పది సంవత్సరాలలో తెలంగాణలో 8000 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని, ఇది ఎన్‌సిఆర్‌టి నివేదికలో వెల్లడైందన్నారు. ఇదేనా రైతు ప్రభుత్వం అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం తీసుకున్ని రైతుభీమా పథకంలో 1,21,965 దరఖాస్తు చేసుకుంటే 1,19,081 మందికి అందించారన్నారు. అంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థంచేసుకోవచ్చునన్నారు. ఈ విషయంలో ప్రభుత్వానికి సిగ్గుండాలంటూ సిఎం వ్యాఖ్యానించారు. వరి వేస్తే ఉరి అని చెప్పిన కెసిఆర్ తన ఫాంహౌజ్‌లో 150 ఎకరాలు పండించారని అన్నారు. కెసిఆర్ తన ఫాంహౌజ్‌లో వేసిన పంటకు కిన్వాలుకు రూ.4250లు అమ్ముకున్నారని, కానీ రైతులు వేసిన పంటకు రూ.1400 నుంచి 1500లు ఇచ్చి తాలు, తరుగు పేరుతో ఎంతో నష్టపరిచారన్నారు. అంతేకాకుండా కనీస మద్దతు రూ.1950లు కూడా ఇవ్వలేదన్నారు. కెసిఆర్ తన ఫాంహౌజ్‌లో పండించిన పంటకు అధిక ధరకు అమ్ముకున్నారని, ఈవిషయంలో విచారణకు సిద్ధమా అంటూ సిఎం ప్రశ్నించారు.

తలసరి విద్యుత్ విషయంలో కూడా గత ప్రభుత్వం అబద్దాలు చెప్పిందన్నారు. కేంద్ర నివేదిక ప్రకారం 10వస్థానంలో ఉన్నామన్నారు. కేంద్ర పాలిత ప్రాంతాలతో పోల్చినప్పటికీ వెనకంజలో ఉన్నామన్నారు. మొదటి స్థానంలో గోవా ఉందని, తెలంగాణ పదవి స్థానంలో ఉందన్నారు. కోటి ఎకరాలకు కాలువల ద్వారా నీరు ఇచ్చామని చెప్పింది కూడా అబద్దమే అన్నారు. కోటి ఎకరాలకు కాల్వల ద్వారా నీటిని అందిస్తే పంపు సెట్ల సంఖ్య ఎందుకు పెరిగిందన్నారు. 2014లో 19లక్షల పంపు సెట్లు ఉంటే, ప్రస్తుతం 29లక్షల పంపుసెట్లు ఎందుకు పెరిగాయన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 17-12-2023, ఆదివారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, మార్గశిర మాసం, దక్షిణాయనం
హేమంత ఋతువు, శుక్లపక్షం
పంచమి సా.5.33, శ్రవణం ఉ.10.19
వ.ఉ.8.19-9.49,
దు.సా.4.07-4.52
శుభసమయం ఉ.6.05-6.40, మూల కార్తె
రాహుకాలం సా.4.30-6.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** చిన్న విషయాలపైన కూడా శ్రద్ధను కనబరుస్తారు. టెండర్స్ అనుకూలిస్తాయి.

**వృషభం :** క్రయవిక్రయాలలో మధ్యవర్తులను ఆశ్రయిస్తారు. కొత్తదనాన్ని కోరుకుంటారు.

**మిథునం :** సన్నిహితుల సహాయ సహకారాలను సంపూర్ణంగా అందుకుంటారు. వాహన యోగం.

**కర్కాటకం :** ఎలక్ట్రానిక్ మీడియాపట్ల అమితంగా ఆకర్షితులవుతారు. ఆరంభశూరత్వం కలిగి ఉంటారు.

**సింహం :** విదేశీయాన ప్రయత్నాలు కలిసి వస్తాయి. భూముల కొనుగోలు చర్చలు సాగిస్తారు.

**కన్య :** భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రతి అడుగును జాగ్రత్తగా వేస్తారు. దైవదర్శనం.

**తుల :** ముఖ్యమైన వ్యవహారాలను సాఫీగా పూర్తి చేస్తారు. కుటుంబ సమస్యలు తీరి ఊరట చెందుతారు.

**వృశ్చికం :** ఊహించని అతిథుల రాక మీకు ఆనందాన్ని కలిగిస్తుంది. ఆత్మసాక్షికి విరుద్ధంగా ఏపనీ చేయరు.

**ధనుస్సు :** ఆరోగ్య పరంగా తగు జాగ్రత్తలు పాటించడం చెప్పదగినది. వాహన యోగం.

**మకరం :** ముఖ్యమైన వారు అందుబాటులో ఉండరు. ఖర్చులు అంచనాలకు మించి ఉంటాయి.

**కుంభం :** వృతిరేక వర్గం వారితోటి తాత్కాలిక చెలిమి ఏర్పడుతుంది. ఋణాలు కొంతవరకు వసూలవుతాయి.

**మీనం :** వృత్తి, ఉద్యోగ వ్యాపారాల పరంగా అనుకూలంగా ఉంటుంది. ఉద్యోగ ప్రయత్నాలు కలిసి వస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోం, హైదరాబాద్

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

శాఖ కార్యదర్శి సయ్యద్ ఉమర్ జలీల్ డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్కకు వివరించారు. పేద క్రైస్తవులకు పంపిణీ చేసే గిఫ్ట్ ప్యాక్ దుస్తుల నాణ్యతను ఆయన పరిశీలించారు. ఈ సమావేశంలో ఎంసీహెచ్ఆర్‌డీ అడిషనల్ డైరెక్టర్ బిఎం ఎక్కా, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఎండీ కాంతి వెస్లీ, జిహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్‌రోస్, హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి, సైబరాబాద్ సీపీ మహంతి, రాచకొండ సీపీ సుధీర్‌బాబు తదితర ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

## ఇసుకపై రగడ

కాలంలో రూ.5000కోట్ల ఆదాయం వచ్చిందన్నారు. ఇసుక ఆదాయం విషయంలో ఏ విచారణకు అయినా సిద్ధమన్నారు. అసెంబ్లీ ఇది గాంధీభవన్ కాదనే విషయాన్ని రేవంత్ గుర్తుంచుకోవాలని మాజీ మంత్రి కెటిఆర్ సూచించారు. సిఎం రేవంత్‌కు పంటల భీమా, రైతు భీమాకు తెలియదని ఆరోపించారు. రేవంత్ లాంటి వ్యక్తి ముఖ్యమంత్రి అయినందుకు సిగ్గుపడుతున్నానన్నారు.

## ముఖ్యమంత్రితో జైరాం భేటీ

సందర్భంగా సిఎం రేవంత్ ఇవ్వాల్సిన సమాధానంపై ఆయన పలు సూచనలు చేసినట్లు సమాచారం. మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్, మాజీ మంత్రి కెటిఆర్ లక్ష్యంగానే విమర్శలు చేయాలని, గత ప్రభుత్వ పాలనా లోపాలను ఎత్తిచూపాలని ఆయన సూచించినట్లు సమాచారం.

**శ్రీ విజయ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థానం**
యం.జి.రోడ్, కొత్తగూడెం పట్టణం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా
సీల్డ్ టెండరు-కం-బహిరంగ వేలం ప్రకటన

Rc.No.SSVSD/10/2023, తేది: 16.12.2023

ఈ దిగువ తెలిపిన వాటికి "సీల్డ్ టెండరు-కం-బహిరంగ వేలం" పాటలు ఈ క్రింద షెడ్యూల్ నందు పేర్కొనిన విధముగా నిర్వహించబడును. బహిరంగ వేలం పాటలలో పాల్గొనదలచినవారు ధరావత్తు సొమ్ము చెల్లించి వేలం పాటలలో పాల్గొనవలెను. దేవస్థాన షాపులను కిరాయికి ఇచ్చుటకు గాను మరియు మిగతా అంశాలకు గాను తేది: 19.12.2023 మంగళవారం రోజు ఉ.10.00 గంటల నుండి దేవస్థాన ఆవరణ యందు బహిరంగ వేలములు ఒక్కొక్కదానికి వేరువేరుగా నిర్వహించబడును. పూర్తి వివరములకు దేవస్థాన టికెట్ బుకింగ్ కౌంటర్ నందు గానీ, సెల్ నెం.9908008860, 9550429475, 8790512034లను గానీ సంప్రదించగలరు. **షెడ్యూలు వివరములు, డిపాజిట్ (రూ.), పాట కాలపరిమితి:** 1) షాప్ నెం.2, 6 (2 షాపులు), రూ.30,000/-లు (షాపు ఒక్కంటికి), తేది: 01.01.2024 నుండి 31.12.2026 వరకు (3 సం.లు), 2) కొబ్బరి కాయలు పూజా ద్రవ్యములు అమ్ముకొనే హక్కు, రూ.10,000/-లు, తేది: 01.01.2024 నుండి 31.12.2024 వరకు (1 సం.), 3) కొబ్బరి చిప్పలు ప్రోగుచేసుకొనే హక్కు, రూ.10,000/-లు, తేది: 01.01.2024 నుండి 31.12.2024 వరకు (1 సం.), 4) శ్రీ స్వామి & అమ్మవార్లకు సమర్పించే వస్త్రాలు ప్రోగుచేసుకొనే హక్కు, రూ.10,000/-లు, తేది: 01.01.2024 నుండి 31.12.2024 వరకు (1 సం.).

అర్చకులు & సిబ్బంది

సం/- కార్యనిర్వహణాధికారి, శ్రీ విజయ విఘ్నేశ్వర స్వామి దేవస్థానం, దేవాదాయ ధర్మాదాయ శాఖ, యం.జి.రోడ్, కొత్తగూడెం టౌన్ & మం. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

DIPR.No.8705-PP/CL/Advt/1/2023-24, తేది: 16.12.2023



## ట్రాన్స్‌కో, జెన్కో సిఎండిగా బాధ్యతలు చేపట్టిన రిజ్వి

**హైదరాబాద్, డిసెంబరు 16, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర విద్యుత్ సంస్థలు ట్రాన్స్‌కో, జెన్కోల సిఎండిగా ఎస్ఎఎమ్ రిజ్వి బాధ్యతలు చేపట్టారు. ఈ మేరకు హైదరాబాద్ సోమాజిగూడలోని విద్యుత్ సౌధలో శనివారం బాధ్యతలు స్వీకరించారు.

## అసెంబ్లీ ముట్టడికి గిరిజన సంఘాల యత్నం

**హైదరాబాద్, డిసెంబరు 16, ప్రభాతవార్త:** లంబాడీ గిరిజన హక్కుల పోరాట సమితి సభ్యులు శనివారం అసెంబ్లీ ముట్టడికి యత్నించారు. అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న సమయంలో ఒక్కసారిగా పరిగెత్తుకుంటూ వచ్చి అసెంబ్లీ ఆవరణలోకి వెళ్లే ప్రయత్నంచేసి నిరసన తెలిపారు. కొత్తగా ఏర్పడిన ప్రభుత్వంలోని మంత్రి వర్గంలో గిరిజనులకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. ముట్టడికి వచ్చిన నేతలను బందోబస్తులో ఉన్న పోలీసులు అరెస్ట్‌చేసి స్థానిక పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లారు.

# టి.నాబ్‌కు ఇక మహర్దశ.. అదనపు సిబ్బంది కేటాయింపు

### నిధుల మంజూరుకు సర్కారు ఓకే..

### అన్ని జిల్లాలు, పొరుగు రాష్ట్రాలతో సమన్వయానికి ప్రత్యేక చర్యలు

**హైదరాబాద్, డిసెంబరు 16, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మాదకద్రవ్యాలను సమూలంగా రూపుమాపేందుకు యేడాది క్రితం ఏర్పాటైన తెలంగాణ యాంటి నార్కోటిక్ బ్యూ రో (టి.నాబ్)కు మహర్దశ పట్టనుంది. టి.నాబ్‌లో డైరక్టర్‌తో పాటు కొందరు అధికారులున్నా క్షేత్రస్థాయిలో పనిచేసేందుకు తగినంత మంది సిబ్బంది లేక పోవడం, ఇదే సమయంలో ఈ విభాగం బలోపేతం కోసం నిధులు కొరవడడంతో పూర్తిస్థాయిలో పనిచేయలేక పోయింది. రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటైన సర్కారు టి.నాబ్‌ను బలోపేతం చేసేందుకు తగినంత మంది సిబ్బందిని సమకూర్చడంతో పాటు మరిన్ని నిధులు ఇచ్చేందుకు అంగీకరించడంతో ఈ విభాగం రాబోయే రోజుల్లో మరింత బలోపేతం కా నుంది. టి.నాబ్‌ను పూర్తిస్థాయిలో బలోపేతం చేయాలని నిర్ణయించిన సర్కారు ఇదే సమయంలో డ్రగ్స్ కట్టడికి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలతో పాటు పొరుగు రాష్ట్రా లతోనూ సమన్వయం కలిగి వుండేందుకు చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను ఆదేశించింది.

తెలంగాణలో కొంతకాలంగా మాదకద్రవ్యాల వినియోగం పెరిగిపోవడంతో దీనిని కట్టడి చేసేందుకు ఏడాది క్రితం కొత్తగా టి.నాబ్ ఏర్పాటవడం తెలిసిందే. మొదట అ బ్కారీ, పోలీసు విభాగాలతో కలిసి ప్రత్యేక పోలీసు స్టేషన్లు ఏర్పాటు చేయాలని భావించినా ఇది కార్యరూపం దాల్చలేదు. దీని స్థానంలో కేవలం పోలీసు అధికారులు, సిబ్బందితో కూడిన టి.నాబ్ ఏర్పాటయ్యింది. ఈ విభాగానికి ఏకంగా సీనియర్ ఐపిఎస్ అధికారి సి.వి ఆనంద్ బాస్‌గా నియమితులయ్యారు. ఈ విభాగంలో సేవలంది ంచేందుకు 350 మంది అదనపు సిబ్బంది సమకూర్చాల్సి వున్నా ఇప్పటి వరకు వీరిని కేటాయించలేదు. ఇదే సమయంలో టి.నాబ్ మరింత బలోపేతం అయ్యేందుకు 30 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయాల్సి వున్నా ఇది కూడా మంజూరు కాలేదు. దీంతో టి. నాబ్ అరకొర సిబ్బందితో పనిచేస్తోంది. టినాబ్‌పై సిఎం రేవంత్ రెడ్డి డిజిపి సహా ఇతర ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించి కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ విభాగం బలోపేతం అయ్యేందుకు అదనపు సిబ్బందితో పాటు అడిగిన ంత నిధులు ఇచ్చేందుకు సర్కారు అంగీకరించింది. దీనికి సంబంధించిన ప్రక్రియ వారం పది రోజుల్లో పూర్తయ్యే వీలుంది. టి.నాబ్‌లో పనిచేసేందుకు ఇష్టంతో వున్న సి బ్బంది గురించి ఈ విభాగం ఉన్నతాధికారులు వాకబు చేయసాగారు. ఈ విషయమై గతంలో ఏమైనా దరఖాస్తులు వచ్చి వుంటే వాటిని పరిశీలించసాగారు. వీటిలో అ ర్హులైన వారిని ఎంపిక చేయాలని ఉన్నతాధికారులు నిర్ణయించినట్లు తెలిసింది. ఇప్పటి వరకు పోలీసులే ఈ విభాగంలో పనిచేస్తుండగా రాబోయో రోజుల్లో అబ్కారీ వి భాగం సిబ్బంది సైతం పనిచేసే అవకాశాలున్నాయి. మాదకద్రవ్యాల కట్టడిలో అనుభవం వున్న అబ్కారీ సిబ్బంది వివరాలను టి.నాబ్ అధికారులు సేకరించసాగారు. టి .నాబ్‌లో కొత్త సిబ్బంది చేరితే ఈ విభాగం కచ్చితంగా బలోపేతం అయ్యే వీలుందనడంలో ఎలాంటి సందేహం లేదు. టి.నాబ్‌లో తగినంత మంది సిబ్బంది చేరడం వ ల్ల డ్రగ్స్ కట్టడి మరింత మెరుగయ్యే వీలుంది. టి.నాబ్ పరిపుష్టి విషయంలో సర్కారు తీసుకున్న మరో నిర్ణయం ఈ విభాగానికి 30 కోట్ల రూపాయల నిధులు మంజూ రు చేసేందుకు అంగీకరించడం.

అవసరం అయితే మరిన్ని నిధులు కూడా ఇస్తామని చెప్పడం. టి.నాబ్ అధికారులు కోరుతున్న దాని ప్రకారం 350 మంది అదనపు సి బ్బందితో పాటు మౌలిక వసతుల పెంపుదలకు 30 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయాలని కోరడం. ఈ రెండింటికి సర్కారు ఒకే అనడంతో టి.నాబ్ రాబో యే రోజుల్లో డ్రగ్స్ కట్టడికి సంబంధించి దేశంలోనే అత్యుత్తమ విభాగంగా రూపొందే వీలుంది.

ప్రస్తుత విషయానికి వస్తే టి.నాబ్‌కు డైరక్టర్‌గా సందీప్ శాండిల్యా పూర్తిస్థాయి డైరక్టర్‌గా వుండడం. ఆయన అదనపు డిజి స్థాయి అధికారి. ఇదే సమయంలో ఒక ఎస్ పితో పాటు మరికొందరు అధికారులు, సిబ్బంది వున్నారు. వీరంతా కలిపి వంద మందిలోపే వుంటారు. ఈ విభాగంలో ఎస్పిగా పనిచేసిన గుమ్మి చక్రవర్తిని సర్కారు ఇటీవలే సిఎం రేవంత్ రెడ్డి చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్‌గా నియమితులయ్యారు. ఈ విభాగంలో చాలా ఖాళీలున్నాయి.

టి.నాబ్ ప్రస్తుతం జంట నగరాలు, శివార్లతో పాటు ఇతర జిల్లాల నుంచి వస్తున్న గంజాయిపై నిఘా వుంచి శివార్లలోనే పట్టుకుంటోంది. అయినప్పటికీ రాష్ట్రంలో గంజాయి అమ్మకాలు ఆగడం లేదు. దీంతో పాటు కొకైన్, హెరాయిన్ వంటి డ్రగ్స్, మెథపెటమైన్ వంటి రసాయన డ్రగ్స్ అమ్మకాలు, వాడకం కూడా తగ్గలేదు. వీటిని పూర్తిస్థాయిలో కట్టడి చేయాలంటే టి,నాబ్‌కు మ రింత సిబ్బంది అవసరం వుంది. ఇదే సమయంలో వీరు ప్రయాణించేందుకు తగినన్ని వాహనాలు కావాల్సి వుంది. సర్కారు తాజాగా తీసుకున్న నిర్ణయం ప్రకారం టి.నాబ్‌కు మరిన్ని వాహనాలు సమకూరనున్నాయి.

దీంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా డ్రగ్స్ కట్టడికి అన్ని జిల్లాలతో పాటు పొరుగు రాష్ట్రాలతో సమన్వయం చేసుకునేందు కు టి.నాబ్ తగిన చర్యలు తీసుకుంటోంది. గతంలో టి.నాబ్ లేని సమయంలో నల్లగొండ జిల్లా పోలీసులు ఎపి పోలీసులతో డ్రగ్స్ స్మగ్లర్ల అరెస్టు విషయంలో ఎపిలో నే తగవు పడడం సంచలనం రేపింది. ఇటువంటివి పునరావృత్తం కాకుండా టి.నాబ్ చర్యలు తీసుకుంటోంది. సర్కారు కూడా ఇదే విషయమై ఆదేశాలు జారీ చేయడం గమనార్హం.

# సెన్సార్ బోర్డులో నలుగురు టిఎస్ బిజెపి నేతలకు చోటు

**హైదరాబాద్, డిసెంబరు 16, ప్రభాతవార్త:** కేంద్ర సెన్సార్ బోర్డులో తెలంగాణ బిజెపికి చెందిన నలుగురు నేతలకు చోటు దక్కింది. ఇందులో కరీంనగర్ జిల్లాకు ప్రాధాన్యత ఇవ్వడం విశేషం. కరీంనగర్ జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు భాస్కరాచారి, జిల్లా అధికార ప్రతినిధి బొంతల కల్యాణ్‌చంద్రతో పాటు, బిజెవైఎం రాష్ర అధికార ప్రతినిధి బండారి గాయత్రి, సీనియర్ నాయకుడు లడ్డు ముందడాలను బోర్డు సభ్యులుగా కేంద్రం నియమించింది.

# మనీలాండరింగ్ కేసులో ప్రకాశ్‌రాజ్‌కు ఊరట

**హైదరాబాద్, డిసెంబరు 16, ప్రభాత వార్త:** ఎన్‌ఫోర్స్ మెంట్ డైరక్టరేట్ (ఈడీ)కు చెందిన మనీలాండరింగ్ కేసులో విలక్షణ నటుడు ప్రకాశ్‌రాజ్‌కు ఊరట లభించింది. ఇటీవల తమిళ నాడులోని తిరుచిరాపల్లికి చెందిన జ్యువెలరీ గ్రూప్‌పై 100 కోట్ల రూపా యలకు సంబంధించి పోంజీ, అక్రమ కేసులో స్టార్ నటుడు ప్రకాశ్‌రాజ్ చిక్కుకున్నారు. తిరుచిరాపల్లికి చెందిన భాగస్వామ్య సంస్థ ప్రనవ్ జ్యువెలర్స్‌పై ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు నవంబరు 20వ తేదీన దాడులు నిర్వహించారు. ఇందులో భాగంగా 23.70 లక్షల రూపాయల నగదు, కొన్ని బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. దీనిపై ఇడి ప్రకాశ్‌రాజ్‌ను విచారిం చారు. చివరకు ఈ మనీలాండరింగ్ కేసులో ఇతని ప్రమేయం లేదని తేల్చారు. ఈ మేరకు ఈడీ వెల్లడించిన వివరాల ప్రకారం ఆ సంస్థకు బ్రాండ్ అంబాసిడర్‌గా మాత్రమే ఉంటున్నారని తెలిపారు. దీంతో ప్రకాశ్‌రాజ్‌కు పెద్ద ఊరట కలిగింది. సత్యమేవ జయతే అని ప్రకాశ్‌రాజ్ సోషల్ మీడియా ద్వారా పేర్కొన్నారు.

# ఆవు దూడను తిన్న పులి

### భయాందోళనలో గ్రామ ప్రజలు

**నూతనకల్, డిసెంబరు 16, ప్రభాతవార్త:** తల్లి ఆవు చనుపాల పొడుగు దగ్గర ఉండి పాలు తాగాల్సిన ఆవు దూడ తెల్లవారేసరికి చనిపోయి అవయవాలను గుర్తు తెలియని జంతువు తిని పడి ఉండడంతో పులి వచ్చి ఆవు దూడను తీనేసిందని ఆనుమానంతో ప్రజలు భయాందోళనలకు గురైన సంఘటన మండల పరిధిలోని పెదనెమిల ఆవాస గ్రామం నూతన గ్రామపంచాయితీగా ఏర్పడిన కొత్త తండాలో శనివారం చోటుచేసుకుంది. గ్రామస్తులు పారెస్ట్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన వాంకుడోత్ బీల్యా తన వ్యవసాయ బావి వద్ద పశువుల పాకలో తనకు గల ఆవులను, గేదెలను ప్రతినిత్యం అక్కడే కట్టేసి ఉంచేవాడని, ఇటీవలే ఆవు దూడలను జన్మనిచ్చిందని రోజువారిగా పాలు పితకడానికి శనివారం ఉదయాన వెళ్లి చూడగానే ఆవు దూడ మృతి చెంది ఉండడంతో లబోదిబోమని ఏదో జంతువు తిని ఉండవచ్చు అని బావించి ఆవు దూడ దేహాన్ని పూడ్చి వేసినట్లు తెలిపారు.



కాగా వీళ్ల పక్కనే వ్యవసాయ బూమిలో పెసర పంట వేసి నీల్లు పెట్టి ఉండడంతో ఆవు దూడను తినడానికి వచ్చిన జంతువు కాళ్ల వేలిముద్రలు ఉండడంతో అది పులియేనని బావించిన ప్రజలు భయబ్రాంతులకు లోనై వెంటనే పోలీస్ అదికారులను సమాచారం అందించినట్లు వారు తతెలిపారు. వెంటనే పోలీస్‌లు అక్కడికి చేరుకొని పరిశీలించిన అనంతరం పారెస్ట్ ఆఫీసర్లకు సమాచారాన్ని అందించగా పారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ ఎస్ వెంకటేశ్వర్లు బీట్ ఆఫీసర్ బి. మురళి లు సంఘటన స్థలానికి చేరుకొని ఫ్లగ్ మార్క్స్, వేలిముద్రలను పరిశీలించి అవిహైనా అనే తోడేలు జాతికి చెందిన జంతువుగా గుర్తించినట్లు వారు తెలిపారు. ఆ జంతువు ద్వారా మనుషులను ఎలాంటి హాని కలగదని, అవి రాత్రి పూట మాత్రమే చిన్న చిన్న దూడలపై జంతువులపై దాడి చేస్తూ ఉంటాయని ప్రజలు ఎవరూ భయాందోళన చెందాల్సి న అవసరం లేదని అధికారులు తెలిపారు. దాంతో ప్రజలు ఒక్కసారిగా ఊపిరి పీల్చుకున్నట్లు తెలిపారు.

# సిపిఎస్‌పై కేంద్రం వైఖరి మార్చుకోవాలి

### ఎఐఎఫ్‌టిఒ జాతీయ ఉపాధ్యక్షుడు శ్రీపాల్‌రెడ్డి

**హైదరాబాద్, డిసెంబరు 16, ప్రభాతవార్త:** భారతదేశ వ్యాప్తంగా పనిచేసున్తన్న ఉద్యోగ, ఉపాధ్యాయులకు కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దుపరచి పాత పెన్షన్ పునరుద్దరించాలని, అదేవిధంగా సీపీఎస్ రద్దు నిర్ణయం తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వాలపై కేంద్రం తన విధానాన్ని మార్చుకోవాలని అఃల భారత ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య ఉపాధ్యక్షులు పింగిలి శ్రీపాల్‌రెడ్డి అన్నారు. కేరళ రాష్ట్రంలోని తిరువనంతపురం నందు జరుగుతున్న ఏఐఎఫ్‌టీవో జాతీయ సమావేశాల్లో శ్రీపాల్ రెడ్డి ప్రసంగించారు. ఈ సమావేశాల్లో పీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బేరెల్లి కమలాకార్‌రావు, కార్యవర్గ సభ్యులు బి గీత, త్రివేణిదేవి, రామేశ్వర్ గౌడ్, ఆనంద్ రెడ్డి పాల్గొన్నారు.

సమావేశంలో శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో కొన్ని రాష్ట్రాలు సీపీఎస్ రద్దు చేసినప్పటికీ ఉద్యోగులు దాచుకున్న సొమ్మును తిరిగి ఇవ్వబోమంటూ అనుసరిస్తున్న కేంద్ర వైఖరి సరికాదని, ఆయా రాష్ట్రాల వాటా, ఉద్యోగుల




వాటా సొమ్మును తిరిగి వారి ఖాతాలలోన జమ చేయాలని కోరారు. ఈ అంశాలపై జాతీయస్థాయిలో ఉద్యమ కార్యాచరణ రూపొందించనున్నట్టు ఆయన తెలిపారు.

## దుర్గామాతగా బంగ్లాదేశ్ విముక్తికి ఇందిర కృషి

### మహేశ్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్, డిసెంబరు 16, ప్రభాతవార్త:** ఇందిరమ్మ దుర్గామాతగా ప్రపంచం అబ్బుర పరిచేలా బంగ్లాదేశ్‌ను నిరంకుశ పాకిస్తాన్ పాలన నుంచి విముక్తి చేసిందని కాంగ్రెస్ వర్కింగ్ ప్రసిడెంట్ మహేశ్‌కుమార్ అన్నారు. శనివారం గాంధీభవన్‌లో బంగ్లాదేశ్ వార్ 1971 విజయోత్స వాలపై సమావేశం జరిగింది. టిపిసిసి ఉపాధ్యక్షుడు నిరంజన్, కమలాకర్, చామలకిరణ్‌కుమార్‌రెడ్డి, నీలిమ,జితెందర్, చల్లా నర్సింహారెడ్డిలు ప్రీతమ్ హాజరైనారు. ఈ సందర్భంలో ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 3న భారత సైన్యం యుద్దంలో పాకిస్తాన్ నుంచి బంగ్లాదేశ్‌ను విడగొట్టింది. ప్రపంచంలో అతితక్కువ కాలం జరిగిన యుద్ధం ఇదిఅని ఆయన అన్నారు. భారతశక్తిని భారతసైన్యం ప్రపంచానికి తెలిపిన రోజు అని అన్నారు. వాజ్‌పాయి ఇందిరను దుర్గాదేవతగా కొనియాడారని గుర్తుచేసుకున్నారు.

## ఇథనాల్ ఉత్పత్తిలో చెరకు రసం

### కేంద్రం కీలక నిర్ణయం

**హైదరాబాద్, డిసెంబరు 16 , ప్రభాతవార్త :** ఇథనాల్ ఉత్పత్తికి చెరకు రసాన్ని వాడటంపై ఇటీవల విధించిన నిషేధాన్ని రద్దు చేస్తూ ఆహార మంత్రిత్వ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. దీనికి సంబంధించి తాజాగా ఉత్తర్వులు జారీ చేశారు. తద్వారా ఇకపై కంపెనీలు ఇథనాల్ తయారీలో చెరకు రసం, బీ–హెవీ మొలాసిస్ రెండింటినీ ఉపయోగించుకోవచ్చు.

ఈ నేపథ్యంలో ప్రస్తుత 2023–24 ఆర్థిక సంవత్స రంలో 17 లక్షల టన్నుల వరకూ చెరకు రసం, మొలాసిస్ రెడింటినీ ఉపయోగించుకునే వెసులు బాటు ఇచ్చింది. ఇంతకుముందు దేశీయ మార్కెట్‌లో తగినంత చక్కెర సరఫరాను అందించడానికి, ధరలు అదుపులో ఉంచడానికి ఇథనాల్ ఉత్పత్తికి చెరకు రసం, బీ–హెవీ మొలాసిస్‌ను వినియోగించకుండా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అయితే దీన్ని వెనక్కి తీసుకోవాలని కంపెనీలు ప్రభుత్వాన్ని అభ్యర్థించడంతో తాజాగా ఆహార మంత్రిత్వ శాఖ ఈ నిషేధాన్ని ఎత్తివేసింది.

## మా కొడుకు అమాయకుడు.. అవసరమైతే కోర్టుకెళ్తాం

### మాస్టర్‌మైండ్ లలిత్‌ఝా తల్లిదండ్రులు



**న్యూఢిల్లీ, డిసెంబరు 16:** పార్లమెంటులో భద్రతా వైఫల్యం ఘటనపై ఢిల్లీలోపోలీసుల విచారణ కొనసాగుతోంది. మాస్టర్‌మైండ్ లలిత్‌ఝా ఈ పథకానికి సూత్రధాని అని పోలీసులు తేల్చారు. అయితే ఝా కుటుంబం మాత్రం ఆతడిప్రమేయం లేదని అవసరమైతే కోర్టును ఆశ్రయించేందుకు సిద్ధమని తేల్చి చెప్పింది. తమ కుమారుడు నిర్దోషి అని నా కొడుకు బాధ్యతాయుతమైన పౌరుడని లలిత్ తండ్రి దేవానంద్ ఝా అన్నారు. ఈ సంఘటన గురించి ఇప్పుడే తెలిసిందని, ఇందులో నాకొడుకు ప్రమేయం లేదని, డిగ్రీపూర్తిచేసి కళాశాలలోప్రశంసలు అందుకున్నాడన్నారు. బాధ్యతాయుతమైన పౌరుడు అని అన్నారు. ప్రాథమిక విచారణ తర్వాత పోలీసులుప్రకటనపై మాట్లాడుతూ లలిత్‌కు ఎల్లప్పుడూ మా శ్రేయస్సు గురించే ఆందోళన. నా కొడుకు నేరస్థుడు కాదు. మేం కోర్టుకువెళతాం. మీరు నాకొడుకు గురించి గ్రామస్థులను అడిగితే ఎలాంటి వాడో చెపుతారని అన్నాడు. లలిత్‌ఝా తల్లి తన కుమారుడిని చాఆలా మంచివాడని, అమాయకుడని పేర్కొన్నారు. మరోవైపు ఈ ఘటనలో నిందితులు తొలుత తమకు తాము నిప్పంటించుకోవడం, కరపత్రాలను విసిరేయడం వంటి ప్రణాళికలురూపొందించినట్లుపోలీసులు తెలిపారు. చివరకు ఆప్రయత్నాలను విరమించి లోక్‌సభలో ఎంట్రీ ప్లాన్‌తో ముందుకువెళ్లారని పోలీసులు తెలిపారు. నిందితులకు విజిటర్‌పాస్‌లు జారీచేసిన బిజెపి ఎంపి ప్రతాప్‌సింహా వాంగ్మూలం కూడా నమోదుచేసేందుకు పోలీసులు సిద్ధం అవుతున్నారు.

## సిపిఎస్ రద్దు చేస్తామని ప్రకటించడం హార్షణీయం

### సిఎం రేవంత్‌రెడ్డికి ఉద్యోగులమంతా రుణపడి ఉంటాం

### తెలంగాణ సిపిఎస్ ఎంప్లాయీస్ అసోసియేషన్

**హైదరాబాద్, డిసెంబరు 16, ప్రభాతవార్త:** అసెంబ్లీ సాక్షిగా కాంగ్రెస్ ప్రభుత్వం సిసిఎస్‌ను రద్దుచేసి పాతపెన్షన్ విధానాన్ని అమలు చేస్తామని ప్రకటించడం హార్షణీయమని సిపిఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పుప్పాల కృష్ణకుమార్, ప్రధాన కార్యదర్శి హన్మండ్ల భాస్కర్ ఒప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.

కాంగ్రెస్‌పార్టీ మెనిఫెస్టోలో సిపిఎస్ రద్దు అంశాన్నిచేర్చి రద్దుచేస్తామని చెప్పినప్పుడు రాష్ట్రంలోఉన్న 1లక్షా 70వేలమంది సిసిఎస్ ఉద్యోగులకు ఆనందం వ్యక్తం చేశారన్నారన్నారు. కాంగ్రెస్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రస్తుత మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అనేక సార్లు సిపిఎస్ అంశాన్ని ప్రస్తావించినా బిఆర్‌ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు.

2004 తర్వాత నియామకమైన ఉద్యోగులకు సిపిఎస్ విధానం అమలవుతుందని కొంతమంది ఉద్యోగులు పదవీవిరమణ పొందారని వారిని పెన్షన్ సౌకర్యం లేక కుటుంబాలు రోడ్డును పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తమడిమాండ్‌ను అమలు చేస్తే ఉద్యోగులంతా ప్రభుత్వానికి అండగా ఉంటారని..సిపిఎస్ రద్దుకు కృషి చేస్తున్న సిఎం రేవంత్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# పార్లమెంట్ ఎన్నికలు ఎప్పుడైనా రావొచ్చు

### దేశమంతా మోడీ గాలి వీస్తోంది.. తెలంగాణలో కాంగ్రెస్, బీజేపీ మధ్యే పోటీ

### బిఆర్‌ఎస్ అడ్రస్ గల్లంతే : బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపి బండి సంజయ్ కుమార్



**కరీంనగర్ ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ గత ప్రభుత్వమైనా బీఆర్‌ఎస్ పార్టీ హయాంలో జరిగిన అవినీతి, అక్రమాలను బయట పెట్టి వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ డిమాండ్ చేశారు. అవినీతి, అరాచకాలతో చెలరేగిపోయి ప్రజల సొమ్మును దోచుకుతిన్న కేసీఆర్ కుటుంబ సభ్యులతో సహా మంత్రులు, ఎమ్మెల్యేలుగా పనిచేసిన బీఆర్‌ఎస్ నేతల పాస్ పోర్టులను సీజ్ చేయాలని ఆయన సంచలన వ్యాఖ్యలను చేశారు. లేకపోతే వారంతా విదేశాలకు పారిపోయే ప్రమాదం ఉందని, వారిపై చర్యలు తీసుకునే అవకాశం ఉండదని చెప్పారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో పదవీ విరమణ చేసినప్పటికీ సీఎంఓలో పనిచేస్తూ అడ్డగోలుగా దోచుకుంటూ, కేసీఆర్ కుటుంబానికి దోచిపెట్టిన అధికారుల పాస్ పోర్టులను సైతం సీజ్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న కేసీఆర్‌ను ఈ విషయంలో మినహాయించాలని కోరారు. శనివారం కరీంనగర్‌లోని ఈఎన్ గార్డెన్‌లో బీజేపీ పార్టీ పార్లమెంటరీ నియోజకవర్గ పదాధికారుల సమావేశం నిర్వహించారు. కరీంనగర్, వేములవాడ జిల్లాల అధ్యక్షులతోపాటు రాష్ట్ర అధికార ప్రతినిధి రాణిరుద్రమదేవి సహా మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు ఆ పైస్థాయి నాయకులంతా సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా బండి సంజయ్ రాబోయే పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో పార్టీ పరంగా చేపట్టాల్సి న కార్యక్రమాలను, వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ఉద్దేశాలను వివరించారు. కేసీఆర్ మినహా ఓడిపోయిన ఆయన కుటుంబ సభ్యులు, బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు, మంత్రులంతా అవినీతి, అరాచకాలకు పాల్పడ్డారని ఆరోపించారు. ప్రజల సొమ్మును దోచుకుతిన్నారని, వెంటనే వాళ్ల అవినీతిని బయటపెట్టి వాళ్లపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. అరాచకాలకు కారకులైన కేసీఆర్ సీఎంగా ఉండగా, సీఎంఓలో పదవీ విరమణ చేసిన అధికారులు అడ్డగోలుగా సంపాదించి ప్రజల ఆస్తులను దోచుకుని తెలంగాణను సర్వనాశనం చేశారన్నారు. కేసీఆర్ అనారోగ్యంతో ఉన్నందున ఆరోగ్యం కుదటపడే వరకు ఈ విషయంలో ఆయనను మినహాయించాలి అని డిమాండ్ చేశారు. బంగారు పళ్లెంలో పెట్టి కాంగ్రెస్ చేతిలో తెలంగాణను పెట్టామంటూ మాజీ ఎంపీ వినోద్ కుమార్ సహా బీఆర్‌ఎస్ నేతలు చెబుతుండటాన్ని తీవ్రంగా తప్పుపట్టారు. తెలంగాణ బంగారు పళ్లెమే అయితే ఫస్ట్ నాడే జీతాలెందుకివ్వలేకపోయారని, రూ.6 లక్షల కోట్ల అప్పు చేసి తెలంగాణను సర్వనాశనం ఎందుకు చేశారని, ప్రభుత్వ భూములను ఎందుకు అమ్ముకున్నారని ఆయన ప్రశ్నించారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం నిరుద్యోగులకు ఉద్యోగాలెందుకు ఇయ్యలేదు, నిరుద్యోగ భృతి ఎందుకివ్వలేదని ప్రశ్నించారు. పార్లమెంట్ ఎన్నికలు ఎప్పుడైనా రావొచ్చని, దేశమంతా మోడీ ఆధ్వర్యంలో బీజేపీ గాలి వీస్తోందన్నారు. 350 ఎంపీ స్థానాలతో మూడోసారి మోడీ ప్రభుత్వము కేంద్రంలో అధికారంలోకి వస్తుందని సర్వే సంస్థలు చెబుతున్నాయన్నారు. తెలంగాణలోనూ మోడీగాలి వీస్తోందని, బీజేపీకి పోటీ రాష్ట్రంలో కాంగ్రెస్ మాత్రమేనన్నారు. బీఆర్‌ఎస్ ఈ ఎన్నికల్లో ప్రభావం చూపించదాన్నారు. బీజేపీ చేయాల్సి ందల్లా కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలన్నింటిని ఇంటికి తీసుకెళ్లడమేమని స్పష్టం చేశారు. ఇకపై ప్రతి ఒక్కరూ బీజేపీ గెలుపే లక్ష్యంగా కష్టపడి పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## పత్తి ధరలు పాతాళానికి ..

### గత యేడాది కంటే సగానికి తగ్గిన రేటు

**హైదరాబాద్, డిసెంబరు 16 , ప్రభాతవార్త :** పత్తి ధరలు పాతాళానికి పడిపోయాయి. గత సీజనులో పలికిన రేటు చూసి ఈ సారి గట్టెక్కుదామనుకుని పత్తి సాగు చేసిన రైతులకు ప్రస్తుతం కష్ట, నష్టాలు తప్పడం లేదు. ఇప్పటికే వర్షాభావం, తెగుళ్లు, తుపాను వంటి సమస్యలతో గణనీయంగా దిగుబడులు తగ్గిపోయింది. సాధారణంగా వాతావరణం అనుకూలిస్తే ఎర్ర నేలల్లో 10 నుండి 12 క్వింటాళ్లు, నల్లరేగడి భూముల్లో 15 నుండి 20 క్వింటాళ్ల వరకూ పత్తి దిగుబడి వచ్చేది. అయితే ప్రకృతి వైపరీతాల్యలు, వాతావరణ పరిస్థితులు అనుకూలించకపోవడంతో ఎర్రనేలల్లో 5 క్వింటాళ్లు, నల్లరేగడి భూముల్లో 7 క్వింటాళ్లకు మించి పత్తి దిగుబడి రావడం లేదు.

## రుణాల మంజూరు సులభతరం

### రైతాంగానికి అందుబాటులో వెబ్ పోర్టల్

**హైదరాబాద్, డిసెంబరు 16 , ప్రభాతవార్త :** బ్యాంకులు, ఇతర ఆర్థిక సంస్థలు, వడ్డీ వ్యాపారుల చుట్టూ తిరిగే శ్రమ లేకుండా రైతులకు పంట రుణాల మంజూరును సులభతరం చేస్తూ కేంద్రం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా వెబ్ పోర్టల్‌ను రైతులకు అందుబాటులోకి తెచ్చింది. ఇప్పటి వరకూ అన్నదాతలకు రుణాలు మంజూరు చేసేందుకు ఎలాంటి డిజిటల్ ప్లాట్‌ఫామ్ అందుబాటులో లేదు. తాజాగా తీసుకొచ్చిన ఈ కొత్త వెబ్ పోర్టల్ ద్వారా రైతులు వ్యవసాయ రుణాలు తీసుకునే వెసులు బాటును కల్పించింది. అన్నదాతలకు తక్కువ వడ్డీకి రుణాలు అందించేందుకు పీఎం కిసాన్ రిన్ పోర్టల్ అనే ఒక వెబ్ సైట్‌ను తాజాగా కేంద్ర ఆర్థిక, వ్యవసాయ మంత్రిత్వ శాఖలు దీన్ని ప్రారంభించాయి. రైతులకు కేంద్రం అందిస్తున్న అన్ని రకాల పథకాలతో పాటు, రుణాలు, వాటి వడ్డీ రేట్లతో సహా పూర్తి వివరాలను కిసాన్ రిన్ పోర్టల్ ద్వారా అందించడం జరుగుతుంది. ఈ పోర్టల్‌లో రైతుల పూర్తి డేటా, రుణాల మజూరు, వడ్డీ రాయితీ, వాటిని క్లెయిమ్ చేసుకోవడం వంటి సౌకర్యాలు అందుబాటులో ఉంటాయి.

తెలంగాణలో టెన్త్‌కు సంబంధించి 6 పరీక్షలను నిర్వహిస్తుండగా.. ఏపీలో మాత్రం 11 పరీక్షలను నిర్వహిస్తారు.గత ఏడాది నుంచే తెలంగాణలో ఎస్ఎస్‌సీ పరీక్షలను ఆరు పేర్లకు నిర్వహించాలని నిర్ణయించారు. దాంతో ఈ ఏడాది కూడా 6 పరీక్షలనే నిర్వహించనున్నారు.కానీ ఏపీలో మాత్రం ఎస్ఎస్‌సీలో ఇప్పటికీ 11 పరీక్షలను నిర్వహించనున్నారు. ఇంటర్మీడియట్‌లో తెలంగాణలో ఈ ఏడాది ఇంగ్లీష్ సబ్జెక్టుకు సంబంధించి 20మార్కులు ప్రాక్టికల్స్‌కి.. 80మార్కులు రాత పరీక్షకు కొనసాగించాలని ఇప్పటికే ఇంటర్ బోర్డు ప్రకటించింది. అయితే అది ఈ ఏడాది నుంచే కొనసాగిస్తారా? లేకపోతే వచ్చే ఏడాది నుంచి కొనసాగిస్తారా? అనేది సందిగ్ధంలో ఉంది. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఉండగా..అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించడంతో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రభుత్వం ఏర్పడిన నేపథ్యంలో కొత్తప్రభుత్వం అదే విధానాన్ని కొనసాగిస్తుందా? లేదా? అని చూడాలి. ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు సంబంధించి గురువారం తేదీలను ప్రకటించింది. మార్చి 1 నుంచి ప్రారంభిస్తున్నట్టు ప్రకటించింది. రెండు రాష్ట్రాల్లోనూ ఇంటర్మీడియట్‌కు ఒకటే సిలబస్ ఉన్నందున వేరు వేరు తేదీల్లో ఇంటర్ పరీక్షలను నిర్వహిస్తే పేపర్ లీకేజీలంటూ ప్రచారం కావడంతోపాటు.. వేరే రాష్ట్రం విద్యార్థులకు అది లబ్ధిజరిగే అవకాశం ఉంటుందని అభిప్రాయం ఉన్న నేపథ్యంలో రెండు రాష్ట్రాల్లోనూ ఒకేసారి పరీక్షలను నిర్వహిస్తున్నారు.ఈ నేపథ్యంలో ఇంటర్ బోర్డు ప్రభుత్వానికి పంపిన మార్చి 1నుంచి 15వరకు తేదీలనే ఫైనల్ చేసే అవకాశం ఉంటుందని అధికారులు భావిస్తున్నారు.ఇంటర్‌లో సుమారు 9.60లక్షల మంది పరీక్షలకు హాజరయ్యే అవకాశం ఉంటుంది. వార్షిక పరీక్షలు అనగానే విద్యార్థులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతారు. ప్రభుత్వాలు ఎటువంటి చర్యలు తీసుకుంటున్నప్పటికీ ఆత్మహత్యలను నివారించలేకపోతున్నాయి. ఒత్తిడి నుంచి తట్టుకోవడానికి ప్రభుత్వాలు కౌన్సిలింగ్‌ను నిర్వహిస్తున్నాయి.

# దగ్గర పడుతున్న పరీక్షలు, సిద్ధమవుతున్న విద్యార్థులు!

**నాగమణీంద్ర పల్లాపు**

జనవరి వచ్చిందంటే చాలు విద్యార్థులకు పరీక్షల ఫీవర్ ప్రారంభం అవుతుంది. 10వ తరగతి విద్యార్థులతో పాటు.. ఇంటర్మీడియట్ విద్యార్థులకు మార్చిలో వార్షిక పరీక్షలు ఉంటాయి. పరీక్షలు ఇటు తెలంగాణతోపాటు అటు ఆంధ్రప్రదేశ్‌లోనూ పరీక్షలను నిర్వహించనున్నారు. టెన్త్, ఇంటర్ వార్షిక పరీక్షల కంటే ముందు.. ఎస్ఎస్‌సీ వారికి ఫిబ్రవరిలో ప్రీ ఫైనల్ పరీక్షలను నిర్వహించనుండగా.. ఇంటర్మీడియట్ విద్యార్థులకు ప్రాక్టికల్ పరీక్షలు ఉంటాయి. అవి ముగియగానే మార్చిలో వార్షిక పరీక్షలు బోర్డు ఎగ్జామ్స్ ఉంటాయి. అయితే ప్రతి ఏడాది లాగా ఈ ఏడాది కూడా పరీక్షలనగా విద్యార్థులు తీవ్ర ఒత్తిడికి గురవుతారు. టెన్షన్ పడుతూ పరీక్షలకు సిద్ధమవుతూ ఉంటారు. పరీక్షలను నిర్వహించడం ప్రభుత్వానికి సవాలుగా మారుతుంది. అయితే ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 10వ తరగతితోపాటు ఇంటర్మీడియట్ పరీక్షల తేదీలను ప్రకటించింది. మార్చి 1 నుంచి 15 వరకు ఇంటర్మీడియట్ పరీక్షలను నిర్వహిస్తుండగా.. మార్చి 18 నుంచి ఎస్ఎస్‌సీ పరీక్షలను నిర్వహించనున్నట్టు ప్రకటించింది. రాష్ట్రంలో టెన్త్ పరీక్షలకు 6.23 లక్షల మంది విద్యార్థులు హాజరు కానుండగా.. ఇంటర్మీడియట్‌కు సంబంధించి మొదటి సంవత్సరం విద్యార్థులు 5,29,457 మంది.. ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 4,76,198 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్టు ప్రకటించింది. ఇక తెలంగాణ రాష్ట్రంలో కూడా ఇంటర్మీడియట్ పరీక్షలను మార్చి 1 నుంచే ప్రారంభించే అవకాశం ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ పరీక్షలకు గత ఏడాది సుమారు 9.70 లక్షల మంది హాజరయ్యారు. ఈ ఏడాది కూడా దాదాపు 9.60 లక్షల మంది విద్యార్థులు హాజరయ్యే అవకాశం ఉంటుంది. అలాగే టెన్త్ విద్యార్థులకు పరీక్షలు ఇంటర్మీడియట్ విద్యార్థుల పరీక్షలు ముగిసిన తరువాత టెన్త్ విద్యార్థులకు పరీక్షలను నిర్వహించనున్నారు. టెన్త్‌లో సుమారు 5.60 లక్షల మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యే అవకాశం ఉంటుంది. టెన్త్‌తోపాటు, ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ ప్రభుత్వాలకు టెన్షన్‌తో కూడుకున్న పని. పరీక్షలను నిర్వహించాలంటే వివిధ శాఖలను సమన్వయం చేసుకోవాల్సిన అవసరం ఉంటుంది. వివిధ శాఖలను సమన్వయం చేసుకోవడానికి జిల్లా కలెక్టర్లను సమన్వయం చేసుకోవడంతోపాటు పరీక్షల నిర్వహణలో ఇన్విజిలేటర్లను నియమించడం..పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం తదతర వాటిని పరిశీలించుకోవాల్సి ఉంటుంది.



పరీక్ష కేంద్రాల ఎంపిక నుంచి వాటిలో ఏర్పాట్ల వరకు అధికారులు సమన్వయంతో పనిచేసుకోవాల్సి ఉంటుంది. తెలంగాణలో టెన్త్‌కు సంబంధించి 6 పరీక్షలను నిర్వహిస్తుండగా.. ఏపీలో మాత్రం 11 పరీక్షలను నిర్వహిస్తారు. గత ఏడాది నుంచే తెలంగాణలో ఎస్ఎస్‌సీ పరీక్షలను ఆరు పేర్లకు నిర్వహించాలని నిర్ణయించారు. దాంతో ఈఏడాది కూడా 6 పరీక్షలనే నిర్వహించనున్నారు. కానీ ఏపీలో మాత్రం ఎస్ఎస్‌సీలో ఇప్పటికీ 11 పరీక్షలను నిర్వహించనున్నారు. ఇంటర్మీడియట్‌లో తెలంగాణలో ఈ ఏడాది ఇంగ్లీష్ సబ్జెక్టుకు సంబంధించి 20 మార్కులు ప్రాక్టికల్స్‌కి.. 80 మార్కులు రాత పరీక్షకు కొనసాగించాలని ఇప్పటికే ఇంటర్ బోర్డు ప్రకటించింది. అయితే అది ఈ ఏడాది నుంచే కొనసాగిస్తారా? లేకపోతే వచ్చే ఏడాది నుంచి కొనసాగిస్తారా? అనేది సందిగ్ధంలో ఉంది. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఉండగా.. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించడంతో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రభుత్వం ఏర్పడిన నేపథ్యంలో కొత్త ప్రభుత్వం అదే విధానాన్ని కొనసాగిస్తుందా? లేదా? అని చూడాలి. ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు సంబంధించి గురువారం తేదీలను ప్రకటించింది. మార్చి 1 నుంచి ప్రారంభిస్తున్నట్టు ప్రకటించింది. రెండు రాష్ట్రాల్లోనూ ఇంటర్మీడియట్‌కు ఒకటే సిలబస్ ఉన్నందున వేరు వేరు తేదీల్లో ఇంటర్ పరీక్షలను నిర్వహిస్తే పేపర్ లీకేజీలంటూ ప్రచారం కావడంతోపాటు.. వేరే రాష్ట్రం విద్యార్థులకు అది లబ్ధి జరిగే అవకాశం ఉంటుందని అభిప్రాయం ఉన్న నేపథ్యంలో రెండు రాష్ట్రాల్లోనూ ఒకేసారి పరీక్షలను నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇంటర్ బోర్డు ప్రభుత్వానికి పంపిన మార్చి 1నుంచి 15వరకు తేదీలనే ఫైనల్ చేసే అవకాశం ఉంటుందని అధికారులు భావిస్తున్నారు. ఇంటర్‌లో సుమారు 9.60లక్షల మంది పరీక్షలకు హాజరయ్యే అవకాశం ఉంటుంది. వార్షిక పరీక్షలు అనగానే విద్యార్థులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతారు. విద్యార్థులు ఒత్తిడికి గురికావడమే కాకుండా.. విద్యార్థులు తల్లిదండ్రులు సైతం ఒత్తిడికి గురై టెన్షన్ పడుతుంటారు. విద్యార్థులు పరీక్షల్లో ఫెయిలేతే ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితులను ప్రతి ఏడాది చూస్తూనే ఉన్నాము. ప్రభుత్వాలు ఎటువంటి చర్యలు తీసుకుంటున్నప్పటికీ ఆత్మహత్యలను నివారించలేకపోతున్నాయి. ఒత్తిడి నుంచి తట్టుకోవడానికి ప్రభుత్వాలు కౌన్సిలింగ్‌ను నిర్వహిస్తున్నాయి. కౌన్సెలింగ్‌లో విద్యార్థులు వారు ఎందుకు ఒత్తిడికి గురవుతున్నారో తెలుసుకొని వారికి కౌన్సిలింగ్‌ను ఇస్తున్నారు. అయినప్పటికీ ఆత్మహత్యలు ఆగడం లేదు. ఈ ఏడాది వార్షిక పరీక్షలకు ఎన్నికలు గండంగా మారే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. వాస్తవంగా లోక్‌సభకు జరిగే సార్వత్రిక ఎన్నికలు ఏప్రిల్, మే నెలలో జరగాల్సి ఉన్నాయి. అయితే సార్వత్రిక ఎన్నికలను రెండు నెలల ముందుగానే నిర్వహించే అవకాశం ఉంటుందనే రాజకీయ పార్టీలు అభిప్రాయ పడుతున్నాయి. అంటే ఏప్రిల్, మే నెలలో జరగాల్సిన ఎన్నికలను కాస్త ఫిబ్రవరిలోనే నోటిపికేషన్ ఇచ్చి మార్చిలో నిర్వహించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. ఏపీలో లోక్‌సభ ఎన్నికలతోపాటు అసెంబ్లీ ఎన్నికలు కూడా జరగనుండగా.. తెలంగాణలో మాత్రం కేవలం లోక్‌సభ ఎన్నికలు జరగనున్నాయి. ఎన్నికలు గనుక రెండు నెలలు ముందుగానేవస్తే పరీక్షల తేదీల్లో మార్పులు ఉండేఅవకాశంఉంటుంది. అపుడు మారిన తేదీల ప్రకారం ఏప్రిల్, మే నెలల్లో టెన్త్, ఇంటర్మీడియట్ పరీక్షలు ఉండేఅవకాశం కనపడుతోంది. ఎన్నికల తరువాత గనుక పరీక్షలు జరిగితే అపుడు ముందుగానే ఎస్ఎస్‌సీ పరీక్షలను నిర్వహించి ఆ తరువాత ఇంటర్మీడియట్ పరీక్షలను నిర్వహించే అవకాశం ఉంటుంది. అయితే జేఈఈ మెయిన్ రెండో విడత పరీక్షలను ఏప్రిల్ 1 నుంచి 15 వరకు నిర్వహించాలని ఇప్పటికే ఎన్‌టీఏ తేదీలను సైతం ప్రకటించింది. అయితే సార్వత్రిక ఎన్నికలు అంతకంటే ముందే జరిగితే మాత్రం వాటిల్లో తేడాఉండదు.కానీసార్వత్రిక ఎన్నికలుఏప్రిల్, మే నెలల్లో జరిగితే మాత్రం జేఈఈ మెయిన్ రెండో విడత పరీక్షల తేదీల్లోనూ మార్పులుఉండే అవకాశం ఉంటుంది. ●

# ‘రాజ’యోగం!

రాజస్థాన్

**ఎ.వి.వి ప్రసాద్**

రాజయోగం పట్టడమంటే సాధారణ విషయంకాదు. అది కొందరికి తేలికగా పట్టవచ్చు. కొందరికి అసలే లేకపోవచ్చు.తాజాగా జరిగిన ఐదు రాష్ట్రాల ఎన్నికల నుంచి చూస్తే అటువంటి ‘రాజయోగం’ రాజస్థాన్ ముఖ్యమంత్రిగా నియమితులైన భజన్‌లాల్ శర్మకు చాలా తేలికగా లభించిందనే చెప్పాలి. ఆయన కూడా ఊహించి ఉండకపోవచ్చు తనకు ఇంతతేలికగా రాజ యోగం పడుతుందని. అసలు సిఎం రేసులోనే పేరు వినిపించని వ్యక్తిని బిజెపి కొత్త సిఎంగా ఎంపిక చేసిందంటే దాని వెనుక బలమైన వ్యూహమే ఉందనుకోవాలి. భజన్‌లాల్ శర్మ అనేకసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికై ఢక్కామొక్కీలు తిన్ననేత ఏమీకాదు. ఈ ఎన్నికలలోనే మొదటిసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఆయన అప్పటికి అదే పదివేలని అనుకొని ఉండ వచ్చు. గతంలో రెండుసార్లు ముఖ్యమంత్రిగా ఉన్న బిజెపి సీనియర్ నేత వసుంధరా రాజె, రాజస్థాన్ యోగిగా పేరు పొందిన బాబా బాలక్‌నాథ్, ఇంకా కేంద్ర మంత్రులు గజేంద్రసింగ్ షెకావత్, అర్జున్ మేఘ్వాల్ పేర్లు కూడా సిఎం రేసులో ఎక్కువగా వినిపించాయి. డిసెంబరు 3వ తేదీన ఫలితాలు రాగా, తర్వాత రెండు వారాలపాటు సిఎం ఎవరనే సస్పెన్స్ కొనసాగింది. సీనియర్ నేతలను కాదని ఎవరో జూనియర్ ఎమ్మెల్యేకు ముఖ్యమంత్రి అవకాశం ఎందుకిస్తారనే అభిప్రాయమే అందరిలోను వినిపించింది. పైగా రాజస్థాన్ హిందీ బెల్ట్‌లోని చాలా కీలక మైన రాష్ట్రాలలో ఒకటి. అక్కడ అధికారంలో ఉన్న పార్టీ కేంద్రంలో కూడా అధికారంలోకి వస్తుందనే నమ్మకం వినిపిస్తూంటుంది. అందుకే కాంగ్రెస్, బిజెపి హోరాహోరీగా పోటీపడ్డాయి. గెహ్లాట్ నాయకత్వంలో అధికారంలో ఉన్నకాంగ్రెస్ ప్రభుత్వం ఎలాగైనా ఆ అధికారం నిలుపుకోవాలని శాయశక్తులా ప్రయత్నించింది. కానీ వరుసగా రెండోసారి ఏ పార్టీకి రాజస్థాన్ లో అధికారం రాదనే ఆనవాయితీయే మరోసారి నిజమైంది. గతంలోని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పక్కన పెడుతూ బిజెపి అధికారం చేజిక్కించుకొంది. ఫలితాలు వచ్చిన తర్వాత పదిరోజుల దాకా వసుంధరా రాజె పేరే గట్టిగా వినిపించింది. కేంద్రం నుంచి అమిత్‌షా, నడ్డా, మరి కొందరు అధిష్ఠాన నేతలు జైపూర్ వచ్చి స్థానిక నేతలతో పలుమార్లు చర్చలు జరిపారు కూడా. బాలక్‌నాథ్‌ను బుజ్జగించడంలో కృతకృత్యులయ్యారు కానీ, వసుంధార రాజెను మాత్రం రేసు నుంచి తప్పించలేకపోయారు. ఆమెను గట్టిగా విభేదిస్తే పార్టీకి ఎంత నష్టమో అధిష్టానానికి బాగా తెలుసు. కానీ మూడోసారి ఆమెకు సిఎం పదవి ఇవ్వడానికి పార్టీలో చాలా మంది వ్యతిరేకించడంతో అధిష్టానం నాలుగైదు దఫాలుగా ఆమెతో చర్చలు జరిపింది గాని రెండువారాలకు కూడా ఎటువంటి ఫలితం లేక పోయింది. ఆ దశలో అమిత్‌షా ప్రతిపాదించిన ఒక రాజీ సూత్రంతో,



భజన్‌లాల్ శర్మ

ఆమె తనకు నచ్చిన వారిని ఎంపిక చేయవచ్చు నని చెప్పడం భజన్‌లాల్ శర్మకు అనూహ్యంగా రాజయోగాన్ని పట్టించింది. ఎల్‌పి సమావేశంలో ఆమె హఠాత్తుగా భజన్‌లాల్ పేరు చెప్పేసరికి మొదట అంతా ఆశ్చర్యపోయారు. అధిష్ఠానం కూడా ఆయన పేరు పైకి వస్తుందని ఊహించలేకపోయింది. కానీ ఇచ్చిన మాట ప్రకారం ఆమె ప్రతిపాదించిన పేరును ఆమోదించడంతో భజన్‌లాల్ మొన్న శుక్రవారం (15, డిసెంబరు) సింహాసనం అధిష్ఠించారు. ఉప ముఖ్యమంత్రులుగా ఇద్దరు నేతలను కూడా బిజెపి ప్రకటించింది. సిఎం రేసులో ప్రముఖంగా పేరు వినిపించిన దియా కుమారితోపాటు ప్రేమ్‌చంద్ బైర్వాలకు డిప్యూటీ సిఎం అవకాశం కల్పించింది. గత నెల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 199 స్థానాలకు గాను బిజెపి 115 సీట్లలో విజయం సాధించగా, అధికార కాంగ్రెస్ పార్టీ 69 సీట్లకు పరిమితమైంది. కాంగ్రెస్ ఇంత అధికంగా దెబ్బతినడం కూడా అనూహ్యమే. అశోక్ గెహ్లాట్ ఏడు గ్యారంటీలతో దాదాపు తిరిగి అధికారంలోకి తెస్తా నంటే పార్టీ అధిష్ఠానానికి హామీ ఇచ్చారు. రాహుల్ గాంధీ కూడా రాజస్థాన్‌పై ప్రత్యేకంగా దృష్టి నిలిపి పార్టీ విజయానికి ఎనలేని కృషి చేశారు. అయితే ఫలితం తంమాత్రం తారుమారైంది. 2018 ఎన్నికల్లో కాంగ్రెస్ 99 సీట్లతో అధికారంలోకి రాగా, ఈసారి బిజెపి 115 సీట్లతో అధికారం చేపట్టడంతో సమీకరణాలు కూడా చాలా వేగంగా మారిపోయాయి. కాంగ్రెస్ అగ్రనేతలైన గెహ్లాట్, సచిన్ పైలట్ మధ్య గల విభేదాలు కూడా కొంతవరకు బిజెపికి అనుకూల ఫలితాలిచ్చాయనిపిస్తుంది. పైలట్ ప్రాతినిధ్యం వహించే గుజ్జర్ల ప్రాబల్యం ఉన్నతూర్పు రాజస్థాన్ నియోజకవర్గాలుపూర్తిగా బిజెపికే జైకొట్టాయి. వసుంధరా రాజె అనుచరులు దాదాపు 40సీట్లలో పోటీచేసి అన్నిచోట్లా గెలుపొందడంతో సిఎం ఎంపికలో ఆమె కీలకపాత్ర వహించవచ్చునీ,లేదా ఆమె సిఎం కావచ్చునీ అంతా భావించారు. కానీ ‘సంఘ్’ నేతలు ఆమెకు మూడోసారి అవకాశాన్ని తిరస్కరించడంతో చివరికి ఆమె కూడా ఒప్పుకోవలసి వచ్చిందనీ, ఆకారణంగానే తన అనుయాయి అయిన భజన్‌లాల్‌ను తెరపైకి తెచ్చారనీ తెలుస్తోంది. 2018 ఎన్నికల్లో 73 స్థానాలకే పరిమితమైన బిజెపి ఈసారి 115 సీట్లు సాధించిందంటే ఆ విజయంలో వసుంధర రాజె పెద్దవాటయే ఉందనీ, ఆమె అనుచరుడే సిఎం అయ్యారు గనుక ప్రభుత్వం సాఫీగానే సాగిపోతుందనీ చెప్పవచ్చు. నాలుగేళ్లలో 18 సార్లు పరీక్షపత్రాలు లీక్ కావడం వంటి ఘటనలు కాంగ్రెస్‌ను చాలావరకు దెబ్బతీశాయి. అటువంటివి పునరావృతం కాకుండా బిజెపి ప్రభుత్వం ముందుకు పయనించవలసి ఉంది. 2018లో వసుంధరా రాజె పట్లగల వ్యతిరేకత ఈ ఎన్నికల్లో తగ్గింది గనుక రాజ్‌పుత్‌లు, గుజ్జర్ల సమస్యలు కూడా ఉపశమించి బిజెపి ప్రభుత్వం మందుకు వెళ్లగలదనే భావించాలి. ●

# దౌత్యబంధంపై ‘ఖలిస్తానీ’ క్రీనీడలు!

అమెరికా

**గన్ని మోహన్**

ఖలిస్తానీ ఉద్యమకారుల హత్యా సంఘటనలు ఇప్పుడు విదేశాల్లో మారుమోగుతున్నాయి. ఇటీవలే కెనడాలో హర్‌దీప్‌సింగ్ నిజ్జర్ హత్యోదంతం తీవ్రప్రకంపనలు సృష్టించింది. ఆ తర్వాత రేడియోజాకీగా ఉంటూ ఖలిస్తానీ కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొంటున్న సిక్‌ఫర్ జస్టిస్ విభాగంలో సలహాదారుగా ఉన్న గురుపర్వంత్‌సింగ్ పన్నుపై హత్యాయత్నం మరో సంచలనం కలిగించింది. న్యూయార్క్ కేంద్రంగా ఉన్న సిక్‌ఫర్‌జస్టిస్‌కు సలహాదారుగా వ్యవహరిస్తున్న పన్ను భారత్‌కు వ్యతిరేక కార్యకలాపాలు సాగిస్తున్నట్లు అభియోగాలున్నాయి.హార్‌పదీప్‌సింగ్ నిజ్జర్, మల్కిత్ సింగ్ ఫౌజీ ఇతర విదేశీ పంజాబ్ కేంద్రంగా ఉన్న ఖలిస్థానీ ఉగ్రవాదులతో లింకులున్నాయన్న అభియోగాలున్నాయి. ఖలిస్తాన్ స్వతంత్ర రాజ్యస్థాపనకు కలిసిరావాలని పంజాబ్‌కేంద్రంగా ఉన్న గ్యాంగ్‌స్టర్లకు సైతం పిలుపునిచ్చి మరింత వివాదాస్పదం అయ్యాడు. స్పెయిన్‌లోనికాటలోనియా రాష్ట్రం తరహాలో ప్రత్యేక ఖలిస్తానీ దేశం కావాలని డిమాండ్ల విస్తృత ప్రచారంచేసాడు.అంతేకాకుండా ఇతర పాశ్చాత్యదేశాల్లో పన్ను ఖలిస్తానీ వాదాన్ని విస్తృత ప్రచారంచేసాడు. అందువల్లనే భారతప్రభుత్వం పన్నున్‌ను చట్టవ్యతిరేక కార్యకలాపాల నిరోధకచట్టం కింద ఉగ్రవాదిగా ప్రకటించింది. విదేశాల్లో రిఫరెండంకూడా నిర్వహించి ఖలిస్థానీ వాదానికి కీలకనేతగా మారడంతో భారత్‌కు సైతం తలనొప్పిగా ఉంది. వాస్తవానికి ఈ ఖలిస్తానీ వాదులు ఎక్కువగా కెనడానుంచే తమ కార్యకలాపాలను సాగిస్తున్నారన్నది భారతప్రభుత్వ వాదన. అంతేకాకుండా నిజ్జర్ హత్యకు సంబంధించి కెనడా ప్రధాని జస్టిన్ ట్రుడావు చేసిన వ్యాఖ్యలుకూడా మరింత సమస్యాత్మకంగా మారాయి.నిజ్జర్ హత్యలో భారతదర్యాప్తు ఏజెన్సీల హస్తం ఉండవచ్చన్న అనుమానాలు వ్యక్తం చేసారు. భారత్ తీవ్రంగా వ్యతిరేకించినా ట్రుడావు మాత్రం అదే బాటలో నడిచారు. ఇపుడు అమెరికాలో గురుపర్వంత్‌సింగ్ పన్నున్ హత్యాయత్నంపైనా ఇదే దుమారం రేగింది.ఇప్పుడు అమెరికా చట్టసభల్లో సైతం ఇదే అంశం కీలకంగా నడుస్తోంది. భారతీయ అమెరికన్‌ప్రజాప్రతినిధులు పన్నున్ హత్యకు ఒక భారతీయుడి హస్తం ఉందన్న అభియోగాలతో గుప్త అనే వ్యక్తిని ప్రాగ్వే ఎయిర్‌పోర్టులో అదుపులోకి తీసుకున్నారు. అమెరికా విజ్ఞప్తిపై చెక్ ప్రభుత్వం అదుపులోకి తీసుకోగా అమెరికా ప్రభుత్వం అతడిని తమకు అప్పగించాలన్న విజ్ఞప్తిచేసింది. అంతేకాకుండారేడియోజాకీగా ఉన్న హర్నెక్‌సింగ్‌పైనా ఖలిస్తానీ వేర్పాటువాదులు హత్యకు కుట్రలుచేసారు. అయితే పన్నున్‌పై హత్యాయత్నాన్ని మాత్రం అమెరికా తీవ్రంగా పరిగణించింది. ఈ సంఘటన భారత్ అమెరికా సంబంధాలపై ప్రభావంచూపించే ప్రమాదం లేకపోలేదని కూడా అక్కడి భారతీయ అమెరికన్‌ప్రజాప్రతినిధులు హెచ్చరించారు. దీనికితోడు అమెరికా ఎఫ్‌బిఐ డైరెక్టర్ క్రిస్‌రే ఈనెలలోనే భారత్‌లో పర్యటించి భారత సిబిఐ,



పన్నున్

ఎన్ఐఎ అధికారులతో కూడా చర్చలుజరిపి వెళ్లారు. ఈ హత్యాయత్నంకేసులో భారత ప్రభుత్వం లేదా భారత దర్యాప్తుసంస్థల హస్తం ఉండి ఉంటుందన్న అనుమానాలను కెనడాతరహాలోనే అమెరికా దర్యాప్తుసంస్థలు కూడా భావించాయి. అందువల్లనే ఈ కేసును అత్యంత తీవ్రంగాపరిగణించి ఇరుదేశాలమధ్య ఉన్న పరస్పరఒప్పందాలను మరోసారి సమీక్షించుకుంటున్నాయి.ఇటీవలికాలంలో ఖలిస్తానీ వేర్పాటు వాదుల హత్యలు లేదా వారిపై హత్యకు కుట్రలు వంటివి విదేశాలనుంచే ఎక్కువ వినిపిస్తున్నాయి. కెనడా, అమెరికాల్లోనే గణనీయంగా ఉన్న సిక్కుజనాభాలో ఖలిస్థానీ వేర్పాటువాదులు కూడా ఎక్కువమంది ఉన్నారన్నది భారత్ అనుమానాలు. అందువల్లనే కెనడాలోని ఖలిస్థానీ వాదాన్ని భారత్ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ఇప్పుడు అగ్రరాజ్యం అమెరికాలో ఉంటున్న పన్నున్‌పై జరిగినహత్యాయత్నం మరోసారి భారత్‌కు దౌత్యపరంగా సమస్యలు తెచ్చిపెడుతోంది. ఈకేసులో ఇప్పుడు నిఖిల్‌గుప్తా అనే ప్రవాసభారతీయుడు భారతప్రభుత్వ ఉద్యోగితో కలిసి పన్నున్ హత్యకు కుట్రలుచేసాడని అమెరికా ప్రాసిక్యూటర్లు అభియోగాలునమోదుచేసారు. ఇందుకు సంబంధించి భారత సుప్రీంకోర్టులో గుప్తా పిటిషన్‌కూడా దాఖలుచేస్తూ తనప్రాథమిక హక్కులను హరిస్తున్నారని, తనకు తన కుటుంబానికి ప్రాణహాని బెదిరింపులు వస్తున్నాయని కోర్టుకునివేదించారు. పిటిషన్ విచారించిన సుప్రీం ఒకదశలో గుప్తానుచెక్‌కోర్టుకు వెళ్లాలనికూడా సూచిస్తూ కేసును వచ్చేనెల 4వ తేదీకి వాయిదా వేసింది. తనను అమెరికా ఏజెంట్లు ప్రాగ్ ఎయిర్‌పోర్టుకు వెళ్లగానే ఒక నల్ల ఎస్‌యువిలో తీసుకునివెళ్లారని,మూడు గంటలపాటు తననుఇంటరాగేషన్ చేసారని,విదేశీ నగరం చుట్టూ చక్కర్లు కొడుతూవ్యాన్‌లోనే తనను విచారించారని, వేధించారని, ఒత్తిళ్లకు గురిచేసారని, అంతేకాకుండా తనచేత బలవంతంగా గొడ్డు,పందిమాంసాలను తినాలను బలవంతంచేసారని,ఇన్నిరోజులు తాను జైలులో నరకం చూస్తున్నానని వాపోయాడు. ఆయన అభియోగాలు ఎలాఉన్నా విదేశీ హబ్‌లనుంచే భారత్‌పట్ల వేర్పాటువాదం ప్రబలిపోతున్నదన దానికి ఇటీవలికాలంలో చోటుచేసుకుంటున్న సంఘటనలే ఉదాహరణ అనిచెప్పాలి. భారత సార్వభౌమత్వానికి భంగం కలిగించే ఎలాంటి చర్యలనైనా కట్టడిచేసే రాజ్యాంగపరమైన హక్కు భారత్‌కు ఉంటుంది. దౌత్యపరంగాను, ఇరుదేశాలమధ్య జరిగిన పరస్పర ఒప్పందాల కారణంగానో ఇలాంటి వాటిని కట్టడిచేసుకునే అవకాశం ఉంది. అంతేకానీ కెనడా, అమెరికా దేశాలు ఆరోపిస్తున్నట్లుగా భారత దర్యాప్తు సంస్థల ఏజెంట్లు ఆదేశాలకు వెళ్లి ఈ వేర్పాటు వాదులను అంతమొందించే కుట్రలు చేస్తున్నారని ఆదేశ అత్యున్నతస్థాయిలో ఉన్న వ్యక్తులు, రాజ్యాంగ పదవుల్లో ఉన్న వ్యక్తుల ఆరోపణలు చేయడం ప్రపంచ వ్యాప్తంగా భారత్‌కు పెరుగుతున్న ప్రతిష్టపై బురద చల్లడమేనని నిష్కర్షగా చెప్పవచ్చు. ●

# అధికారం ఇచ్చేది, అధఃపాతాళానికి తొక్కేది ఓటరే!

**మేకిరి దామోదర్**

తెలంగాణ రాష్ట్రంలో మొన్న జరిగిన శాసనసభ ఎన్నికల్లో ప్రజాతీర్పు పాలక బిఆర్.ఎస్‌ను ప్రతిపక్షానికే పరిమితం చేసింది.అధికార పీఠాన్నికాంగ్రెస్ పార్టీకి కట్టబెట్టడం జరిగింది. ఈ ప్రజాతీర్పు పరిణామాలను విశ్లేషిద్దాం.. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావంలో కీలక భూమిక పోషించి రాష్ట్రాన్ని తెచ్చిన పార్టీగా టిఆర్ఎస్‌కు రెండు పర్యాయాలు తెలంగాణ ప్రజలు అధికారం కట్టబెట్టారు. అలా పార్టీ రాష్ట్రసమితి పేరుతో ఉద్యమపార్టీగా ఆవిర్భవించిన రాష్ట్రసాధనలో ప్రముఖపాత్ర పోషించింది.ఆ తర్వాత ఉద్యమ పార్టీని, రాజకీయ పార్టీగా మార్చడం జరిగింది. పాలన చేపట్టిన తొలినాళ్లలోనే ప్రభుత్వ యంత్రాంగాన్ని రాష్ట్రస్థాయిలో పురమాయించి ఒకేరోజు సమగ్ర కుటుంబ సర్వే చేపట్టింది. ఆ సర్వేలో తెలంగాణలోని వివిధ సామాజిక వర్గాల వారీగా జనాభా వారీగా ఆర్థిక, సామాజిక స్థితిగతులు తదితర వివరాలను సేకరించింది.ఆ తర్వాత అనేకరకాల సంక్షేమపథకాలను ప్రవేశపెట్టి అభివృద్ధి, సంక్షేమం సమంగా కొనసాగిస్తూ ముందుకు సాగింది. ఆ తర్వాత వివిధ రాజకీయ పార్టీల నాయకులను అభివృద్ధి పేరుతో తమ పార్టీలో చేర్చుకోవడం జరిగింది. అలా ప్రధాన పార్టీ నాయకులను చేర్చుకొని రాజకీయ శూన్యతకు, ప్రత్యర్థి పార్టీలను బలహీనపరచడానికి పూనుకున్నాడు. రాష్ట్రంలోని అన్నిపార్టీలు అనైతిక విధానాలకు బలైనవే! ఆ తర్వాత అక్కడక్కడ అప్రజాస్వామిక చర్యలను విభేదించే, ప్రశ్నించే పత్రికలకు,ప్రజాసంఘాలకు నిర్బంధం విధించి ప్రశ్నించే స్వేచ్ఛకు విఘాతం కలిగించారు. పాలకవర్గం చర్యలను భరించలేని నాయకులు, కళాలు, గళాలు ఒక్కొక్కరుగా వెనక్కి తగ్గడం జరిగింది. రాష్ట్రంలో ధర్నాలు, నిరసనలు కనిపించకుండా, వినిపించరాదనే భావంతో ఇందిరాపార్క్ వద్ద చౌక్‌ను ఎత్తివేశారు. అలా కార్పొరేట్ ఎలక్ట్రానిక్ అండ్ ప్రింట్ మీడియాను నియంత్రిస్తూ అధికార దర్పంతో ప్రభుత్వ వ్యతిరేకత ఎక్కడికక్కడ కానరాకుండా నయానో, భయానో మేనేజ్ చేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉద్యమానికి పురికొల్పిన అంశాలను పరిశీలిద్దాం.నీరు,నిధులు, నియామకాలు ఈ మూడింటిలో తాగునీరు, సాగునీరు విషయంలో పురోగతి సాధించినప్పటికీ, ఎక్కువ నిధులు కాళేశ్వరం ప్రాజెక్టుకు ఖర్చుచేయడం జరిగింది. తీరా ఎన్నికల ముందు ఈప్రాజెక్టు కాళేశ్వరం ప్రాజెక్టు నుండి నిధులు అన్యాక్రాంతమైనట్లు ప్రజలు భావిస్తుండంతోనే ఈ వ్యతిరేకతకు దారితీసినట్లు విశ్లేషకుల అభిప్రాయం. నిధులు అనేక సంక్షేమ పథకాల పేరుతో ఓటు బ్యాంకుగా మార్చుకున్నారన్న అపవాదు నేడు నిజమని ప్రజలు భావించడం కనిపిస్తుంది. రైతుబంధు,బీసి బంధు, దళితబంధు, పెన్షన్లు, డబుల్ బెడ్ రూములు, మన ఊరు మనబడి ఇలా అనేక పథకాలు ఆరంభించి నిధుల కొరతతో కొద్ది మందికి అందివ్వడం అది కూడా వారి పార్టీ క్యాడర్‌కు ఇవ్వడంతో ప్రజల్లో వ్యతిరేకత పైకి కనిపించకుండా ఒక్కసారిగా ఓటు ద్వారా వ్యక్తమైంది. నాయకులు నియోజక వర్గంలో భూదందా చేయడం ధరణితో రైతుబంధు పొందుటకు ఒకరి భూమిని ఇంకొకరికి మార్చడంవల్ల లబ్ధిని పొందడం జరిగింది. రైతుబంధుకు నిర్దిష్టత లేకపోవడంతో ఈ పథకం ద్వారా పేదలకన్నా ధనవంతులే ఎక్కువ లబ్ధి పొందడం లాంటి వాస్తవాలను ప్రజలు ఆలస్యంగా గుర్తించారు. దీంతో ప్రభుత్వ వ్యతిరేకత ప్రజల్లో పెరిగిపోయింది. మద్యం విధానం మీద ఉన్న శ్రద్ధ విద్య, వైద్యం, వ్యవసాయం, నిరుద్యోగం, తదితర రంగాలపై లేకపోవడం గ్రహించారు. పరిశ్రమల పేరుతో ఎన్నోప్రభుత్వ భూములను ఉచితంగా ఇవ్వడం,ఆర్థికలోటును పూడ్చుకోవడానికి ప్రభుత్వ భూములు అమ్మడం లాంటి చర్యలు ప్రజలను పునరాలోచించేలా చేశాయి. ప్రచారానికి అక్కడికక్కడ కొన్ని వైద్య,విద్యా కళాశాలలను చూపి ప్రచారం పొందినప్పటికి,రాష్ట్రంలో చాలా చోట్ల విద్యా,వైద్య మౌలిక వసతులు లేక సిబ్బంది కొరత కనీసం పారిశుద్ధ్య కార్మికులు లేక దుర్భరస్థితిలో కొనసాగుతుందని తన మనుమడే స్పందించిన తీరుతో అర్థమవుతుంది. నియామకాలు తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే లక్షలాది ఉద్యోగాలు మన నిరుద్యోగులకు దక్కుతాయనే ఆశలు కల్పించడంతో ఉద్యమ కాలంలో నిరుద్యోగ యువత ఆకర్షితులై కాలేజీలను,యూనివర్సిటీలను వదిలి తెలంగాణ ఉద్యమంలో ప్రాణాన్ని పణంగా పెట్టి పాల్గొని ఉద్యమానికి స్ఫూర్తి నింపారు. ఆ క్రమంలో ఎన్నికల్లో ఇచ్చిన నిరుద్యోగ భృతిహామీని అమలు చేయకపోవడం చూసిన నిరు




ద్యోగుల్లో వ్యతిరేకత రోజురోజుకూ పెరిగిపోయింది. ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ రాకపోవడం, వచ్చినవి పరీక్షలు వాయిదా వేయడం లాంటి లేదా రద్దు చేయడం జరిగింది. ఇలా నిరుద్యోగ యువత విలువైన జీవితాలతో చెలగాట మాడడం ఆత్మగౌరవ పాలనలో జరిగింది. టీఎస్పీఎస్సీ పరీక్షలలో అవకతవకలు జరగడం చూసిన నిరుద్యోగుల్లో ప్రభుత్వ వ్యతిరేకత అకాశాన్నింటింది. తెలంగాణ రాష్ట్రం వస్తే మన నిధులు మనకే, మన నియామకాలు మనవే అన్న ఆశలు ఆవిరైపోవడంతో అమరుల త్యాగాలు రాజకీయ నాయకుల లబ్ధి కోసమో, ముఖ్యమంత్రి పదవుల కోసమే! అని ఆలోచనలో పడ్డారు యువత. రాజకీయ ఖాళీలను భర్తీ చేసినంత టైం బాండ్‌తో నిరుద్యోగుల నియామకాలు చేయకపోవడం చూసినారు.నిరుద్యోగుల ఆత్మహత్యలతో కూడా ఆత్మగౌరవపాలకుల్లో కదలికలేకపోవడంతో వ్యతిరేకత అంతకంతకు పెరిగిపోయింది. ఉద్యోగులు ఉద్యమ కాలంలో ఉద్యమ పార్టీ బలపడడానికి చేతనైన సహాయం చేశారు.సహాయ నిరాకరణ,సకల జనుల సమ్మె లాంటి అనేక ఉద్యమాలకు ఊపిరి పోశారు. మా ప్రభుత్వం వస్తే దేశంలోనే ఎక్కువగా వేతనాలు పెంచుతామని నమ్మబలికినారు. అధికారంలోకిరాగానే ప్రభుత్వ ఉద్యోగుల హక్కులను హరిస్తూ క్రమేపీ వారి సమస్యలు గుట్టలుగా పెరిగినాయి తప్ప ఏ ఒక్కటి ఈ ప్రభుత్వం పరిష్కరించిన పాపాన పోలేదు. పైగా ఫ్రెండ్లీ గవర్నమెంట్ పేరుతో కొద్దిమంది సంఘ నాయకులను చేరదీసుకొని వారికి పదవుల ఆశలు కలిపించి ఉద్యోగులను మోసంచేశారు. కనీసం కరవు భత్యంకూడా ఇవ్వలేని స్థితి. అధికార వికేంద్రీకరణ పేరుతో జిల్లాలు, మండలాలు పెంచి నియామకాలు లేకపోవడంతో ఒత్తిడిలో ఉద్యోగులు విధులు నిర్వహించాల్సి వస్తుంది వాస్తవం కాదా! అంతేకకుండా గత ప్రభుత్వాల కాలంలో మొదటి తారీఖు వేతనాలు, ప్రతి ఆరు నెలలకోసారి డీఏ, ఐదేళ్లకోసారి పీఆర్‌సీ ఇచ్చే సంస్కృతికి విఘాతం కలిగించారు. ఆర్థికంగా ఉద్యోగులు నష్టపరచడం జరిగింది. ఒకటో తారీఖు కాదు కదా 15వతారీఖు కూడా వేతనాలు పడని దుర్భర స్థితికి నెట్టివేయబడింది మన ఆర్థికవ్యవస్థ. ప్రభుత్వ ఉద్యోగుల బ్యాంకు రుణాలు కట్టలేక వారి పరపతి దెబ్బతిని కుటుంబంలో సమాజంలో కక్కలేకమింగలేక జీవితాలను గడుపుతున్నారు. అలా వారిబాధను చెప్పడానికి ప్రగతి భవన్‌లో అవకాశం కల్పించకుండా తన ఏకాసామ్య పద్ధతిలో ప్రజా సమస్యలను కూడా పరిష్కరించకపోవడంతో ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ప్రయాణికులు, కార్మికులను ఎన్నో అవస్థలపాలు చేశారు. సమస్యలు పరిష్కరించకుండా ఎగతాళి చేసినారు. వారి అవసరం కోసం ప్రభుత్వంలో కలిపారు.అందుకు కూడా వాటి ఆస్తులపై కన్ను పడిందని ప్రతిపక్షాల వాదన కూడా ఉంది. తెలంగాణ రాష్ట్రాన్ని పాలిస్తూనే ఉద్యమ పార్టీ టిఆర్ఎస్‌ను ఆ తర్వాత జాతీయ స్థాయిలో బీఆర్ఎస్‌గా మర్చడం జాతీయ రాజకీయాలంటూ రాష్ట్ర పాలన గాలికి వదిలేసి దేశం చుట్టిరావడంచూశాం. గతంలో కొండగట్టు ప్రమాదంలో మరణించిన వారికి కనీసం మాన వీయ కోణంలో అయినా పరామర్శించకపోవడం, రాష్ట్ర ప్రజలను కలవకపోవడం,రైతు రుణమాఫీ చేయకపోవడంతో రైతు ఆత్మహత్యలు జరిగినా చలించలేదు. మిగులు రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చడం, టిఆర్ఎస్‌పార్టీ విస్తరణకు ప్రభుత్వ నిధులు ఖర్చుచేయడం ఇదంతా ప్రజలు గమనించడం జరిగింది.ప్రధాని అధికారిక పర్యటకు రాష్ట్రానికి వచ్చినప్పుడు ప్రోటోకాల్ మేరకు వారికి స్వాగతం పలకకపోవడం,దళిత ముఖ్యమంత్రిని చేస్తానన్న ఉద్యమకాలం నాటి మాట నిలుపుకోకపోవడం, లిక్కర్ స్కామ్‌లో కవితను అరెస్టు చేస్తారననే రాజకీయ పరిణామాలకు తలొగ్గిమళ్లీ ప్రధానిని ప్రాధేయపడడం, ఇలాం ఒక్కమాట మీద నిలబకుండా దంద్వ విధానాలు పాటించడాన్ని ప్రజలు లేటుగా గుర్తించడం జరిగింది. ఉద్యమ పార్టీలో కుటుంబ పౌరసత్వంపెరిగిపోయింది. వ్యక్తి ఆరాధన పెరిగిపోయింది. ఎంతటి వ్యక్తినైనా విమర్శించడం. అవసరంకోసం వెంటనే ప్రాధేయపడడం గమనార్హం. ప్రధానంగా ఉద్యమ కాలంలో పనిచేసిన నాయకులకు పొగబెట్టి బయటకు వెళ్లగొట్టడం,ఉద్యమాన్ని అణచివేసిన నాయకులను మంత్రులుగా చేయడం, ఇలా అనేక తప్పుల మీద తప్పులు చేస్తూ అధికారం ఎల్లకాలం ఉండదనే వాస్తవాన్ని విస్మరించి వారి ఒక్కరి సొంతం అన్నట్లుగా వ్యవహరించారు. వారి చుట్టూ ఒక భజన సంఘం (కోటరి)ఆహా ఓహో అంటూ వ్యతిరేకత కనిపించకుండా చేశారు.ప్రజలు అన్ని పార్టీల సభలకు అధిక సంఖ్యలో హాజరైనట్టే. రాష్ట్రాన్ని తెచ్చిన మన్నపార్టీకి ఓటుతో పదేళ్లు అధికారం ఇచ్చాం. ఇక చాలు మీ వ్యవహారం బాగాలేదు. మార్పుకోసం ఇచ్చామంటున్న పార్టీ నాయకులకు ఒక్క అవకాశం ఇవ్వండని అభ్యర్థించిన కాంగ్రెస్‌కు మరోఅవకాశం ఇచ్చారు.అధికారం ఇచ్చేది. అహంకారం తలకెక్కితే అధఃపాతాళానికి నొక్కేది ప్రజలే. ●

# అధ్యక్ష ఎన్నికల బరిలో స్వతంత్ర అభ్యర్థిగా పుతిన్



**మాస్కో, డిసెంబరు 16:** రెండుదశాబ్దాలుగా రష్యాపై ఏకఛత్రాధిపత్యం వహిస్తున్న అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్ ఐదోసారి అధ్యక్ష ఎన్నికలకు సై అంటున్నారు. వచ్చే ఏడాదిజరిగే ఎన్నికల్లో ఆయన పోటీచేస్తానని ప్రకటించారు. గతంలోవలే ఈసారి ఆయన స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఈమేరకు క్రెమ్లిన్ సీనియర్ చట్టసభ్యులను ఉటంకిస్తూ రష్యా అధికార మీడియాలో కథనాలు వచ్చాయి. అటు అదికార యునైటెడ్ రష్యా పార్టీప్రతినిధులు కూడా ఇదే అంశాన్ని ప్రకటించారు. ఐదోసారి అధ్యక్ష ఎన్నికల్లో పుతిన్ పోటీచేసేందుకు పార్టీ ఆయనకు పూర్తిమద్దతుప్రకటించింది. అయినా కూడా ఆయన స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేయాలనినిర్ణయించు కున్నట్లు పార్టీ సీనియర్ అధికారి ఆండ్రీ టర్చక్ చెప్పినట్లు రష్యా కథనాలు పేర్కొన్నాయి. అయితే ఇందుకు గలకారణం మాత్రం తెలియరాలేదు. స్వతంత్ర అభ్యర్థిగా పుతిన్‌కు మద్దతు కూడ గట్టేందుకు త్వరలోనే దేశవ్యాప్తంగా సంతకాల సేక రణ చేపట్టనున్నట్లు తెలుస్తోంది. 71 ఏళ్ల పుతిన్‌కు ఈ ఎన్నికలు నామమాత్రమే. కొత్తచట్టాలకారణంగా పుతిన్‌ను వ్యతిరేకించే విమర్శకులు, ప్రత్యర్థులు జైలుపాలు కావడం లేదా దేశం వీడి పారిపోవడం వంటివిజరిగాయి. మరోవైపుఉక్రెయిన్‌పై యుద్ధంతో ప్రజలనుంచి ఆయనకు మద్దతు లభించింది. సరైన ప్రత్యర్థిలేకపోవడం అధికారిక మీడియా మద్దతుతో వచ్చే ఎన్నికల్లో పుతిన్ ఎన్నిక లాంఛనప్రాయమే నని తెలుస్తోంది. 2024 మార్చి 17నరష్యాలో అధ్యక్ష ఎన్నికలు జరగనున్నాయి. ప్రధాని అధ్యక్షుడు పదవి ఏదైన రెండుదశాబ్దాలుగా పుతిన్ అధికారంలోకొనసాగుతున్నారు. సోవియట్ పాల కుడు జోసెఫ్ స్టాలిన్‌కంటే ఎక్కువకాలం పదవిలో కొనసాగారు. ఆయన ప్రస్తుతం ఆరేళ్లపదవీకాలం 2024లో ముగుస్తుంది. గతంలో అధ్యక్షుడు వరుసగా రెండుసార్లు మాత్రమే పోటీచేయాలన్న నిబంధన ఉండేది. అయితేరాజ్యాంగ సవరణ ద్వారా మరో రెండుసార్లు అధ్యక్షపదవికి పోటీచేసేందుకు వీలు కల్పించే ఒక చట్టాన్ని 2020లో తీసుకు వచ్చారు. ఇందుకుప్రజలు కూడా అనుకూలంగా ఓట్లువేసారు. దీనితో 2036 వరకూ పుతిన్ ఆపదవిలో కొనసాగేందుకు వీలు కలుగుతోంది.



## చొరబాటుకు సరిహద్దుల్లో 250-300 మంది ఉగ్రవాదులు

**శ్రీనగర్,డిసెంబరు16:** జమ్ముకశ్మీర్ సరిహద్దులో 300 వందల మంది ఉగ్రవాదులు నక్కి ఉన్నారని, వారంతా భారత్‌లోకి చొరబడేందుకు వేచి చూస్తున్నారని బీఎస్ఎఫ్ ఐజీ వెల్లడించారు. ఈ మేరకు నిఘా వర్గాలనుంచి సమాచారం వచ్చినట్లు తెలిపారు. జమ్మూకశ్మీర్‌లో అంతర్జాతీయ సరిహద్దు దాటుకుని దేశంలోకి చొరబడేందుకు ఉగ్రమూకలు చేసే ప్రయత్నాలను భారతసైన్యం ఎప్పటి కప్పుడు తిప్పి కొడుతూనే ఉంది. అయినప్పటికీ దాదాపు 300 మంది ఉగ్రవాదులు భారత్‌లోకి చొరబడేం దుకు సరిహద్దు వెంబడి వేచిచూస్తున్నారని సరి హద్దు దళ భద్రతా దళం ఉన్నతాధికారి ఒకరు వెల్లడించారు. ముష్కరులను అడ్డుకునేందుకు భద్రతా బలగాలు అప్రమత్తంగా ఉన్నాయని తెలిపారు. దక్షిణ కశ్మీర్‌లోని పుల్వామా జిల్లాలో బీఎస్ఎఫ్ ఐజీ అశోక్ యాదవ్ శనివారం మీడియాతో మాట్లాడారు. 'భారత్‌లోకి అక్రమంగా చొరబడేందుకు 250-300 మంది ఉగ్రవాదుల చొరబడగాని ప్రయత్నిస్తున్నారని నిఘా వర్గాల నుంచి సమాచారం అందింది. అయితే, బిఎస్ఎఫ్, సైన్యం అలర్ట్‌గా ఉందని దాన్ని భగ్నం చేస్తామని వెల్లడించారు. గత కొన్నేళ్లుగా కశ్మీరీ ప్రజలు, భద్రతా దళాల మధ్య అనుబంధం పెరిందని ఐజీ తెలిపారు. ప్రజల సహకారంతో ఈ ప్రాంతాల్లో అభివృద్ధి పనుల వేగంగా పూర్తిచేయగలుగు తామని అన్నారు.

జమ్మూ కశ్మీర్‌లో ఇటీవల కొన్నేళ్లలో ఉగ్రవాదుల చొరబాటు ఘటనలు తగ్గుముఖం పట్టి నప్పటికీ అడపాదడపా పర్వత ప్రాంతాలు, అడవుల గుండా ముష్కరులు సరిహద్దును దాటేందుకు యత్నిస్తునే ఉన్నారు. వారికి బీఎస్ఎఫ్ దళాలు ఎప్పటి కప్పుడు అడ్డుకుంటూనే ఉన్నారు. మరోవైపు జమ్మూ కశ్మీర్‌లో ఉగ్రవాద ఘటనలు కూడా తగ్గినట్లు ఇటీవల కేంద్రమంత్రి అమిత్ షా పార్లమెంట్‌కు వెల్లడించారు. పదేళ్ల క్రితంతో పోలిస్తే కశ్మీర్‌లో ఉగ్రదాడు ఘటనలు 70 శాతం, పౌర మరణాలు 72శాతం, భద్రతా దళాల మరణాలు 59శాతం తగ్గుముఖం పట్టాయని ఆయన తెలిపారు.

## భద్రతా వైఫల్యం కేసులో ఆరోనిందితుడు అరెస్టు

**న్యూఢిల్లీ, డిసెంబరు 16:** పార్లమెంటుభద్రతా వైఫల్యం కేసుకు సంబంధించి ఆరో నిందితుడు మహేష్‌కుమావత్‌ను అరెస్టుచేసిన ప్రత్యేక పోలీసులు నిందితుడిని పాటియాలా హౌస్ కోర్టుకు హాజరుపరచగా ఏడురోజుల పోలీస్ కస్టడీకి అనుమతించారు. ఈ ఘటనలో మాస్టర్‌మైండ్ లలిత్‌ఝా ఢిల్లీనుంచి తప్పించుకునేందుకు సహక రించాడని మహేష్‌పై అభియోగాలున్నాయి. లలిత్‌ఝాతోపాటే మహేష్‌కూడా స్వయంగా పోలీస్ స్టేషన్‌కు వచ్చాడు. వీరిద్దరినీ స్పెషల్‌సెల్‌కు అక్కడిపోలీసులు అప్పగించారు. ఆ తర్వాత ఇంటరాగేషన్‌చేసారు. నిందితులు రూపొందించిన భగత్‌సింగ్ ఫాన్‌క్లబ్ పేజిలో సభ్యుడుగా చేరాడు. కుమావత్‌పై సాక్ష్యాలను తారుమారుచేసి విధ్వంసంచేసేందుకు కృషిచేసాడని, నేరపూరిత కుట్రకు పాల్పడ్డాడని పోలీసులు చెప్పారు. 15 రోజులు కస్టడీ కోరిన పోలీసులకు న్యాయమూర్తి ఏడురోజుల కస్టడీకి అనుమతించారు. అలాగే పోలీ సులు పార్లమెంటులో జరిగిన సంఘటన సీన్‌ను రీక్రియేట్‌చేసేందుకు అనుమతికోరినట్లు తెలిసింది. పశ్చిమబెంగాల్‌నుంచి వచ్చిన లలిత్‌ఝా ఈ మొత్తం వ్యవహారానికి కీలక సూత్రధారి అని ఆతడే మాస్టర్‌మైండ్ అని పోలీసులు చెపుతున్నారు.

# ఆఫీసు, ఇంట్లో ఉంటా..దమ్ముంటే దాడిచేయండి

## ఉల్ఫా ఉగ్రవాదులకు అసోం డిజిపి ఛాలెంజ్



**గువాహతి, డిసెంబరు16:** ఉల్ఫా ఉగ్రవాదులు దమ్ముంటే తనను టార్గెట్‌చేయాలని, తాను కహిలి పారాలోని తన కార్యాలయంలోను, ఉలుబరిలోని తన నివాసంలోను ఉంటానని, ఎప్పుడైనా సరే తనను టార్గెట్‌చేసుకోవచ్చని అసోం డిజిపి జిపి సింగ్ సవాల్‌చేసారు. సామాన్య మానవులపై వారి ప్రతాపం దేనికని ఆయన ఆగ్రహం వ్యక్తంచేసారు. ఉల్ఫా ఉగ్రవాదులు నిరంతరం తనపైనే ఆరోపణలుచేస్తారని, తనపేరునే స్మరిస్తారని, తనను ఎప్పుడైనా సరే టార్గెట్‌చేసుకోవచ్చని ఉల్ఫా ఉగ్రవాదులకు డిజిపి సవాల్ విసిరారు. గడచిన కొన్ని నెలలుగా పోలీసులు కొన్ని ముఖ్యమైన కేసులు విచారణ చేస్తున్నారని, అసోం పబ్లిక్ సర్వీస్ కమిషన్ క్యాష్ ఫర్‌జాబ్స్ కుంభకోణం, కాల్‌సెంటర్‌కేసు వంటివి దర్యాప్తు వేగం అయ్యాయని, ఈలోపు కొన్ని మందుపాతరలు పేలాయని అందువల్ల పోలీసులు అటుగా వెళ్లాల్సి వచ్చిందన్నారు.

ఇలాంటి దుశ్చర్యల వల్ల సామాన్య మానవులు ఇబ్బందులు పడుతు న్నారన్నారు. జోర్హట్‌లో జరిగిన పేలుడు తమదేనని ఉల్ఫా ఉగ్రవాదులు ప్రకటించిన సంగతి తెలిసిందే. జోర్హట్‌లోని లిచుబరి ప్రాంతంలోని ఒక డస్ట్‌బిన్ సమీపంలో పేలుడు సపంభవించింది.

అయితే ఎలాంటి నష్టం లేదు. అయితే ఇందుకు సంబం ధించి పరిసర ప్రాంతాల్లో నిందితులను పట్టుకునేందుకు భారీ ఎత్తున గాలింపు జరుపు తున్నారు. అదేవిధంగా నవంబరులో కూడా టిన్ సుకియా ప్రాంతంలోని దిరక్‌లో గ్రేనేడ్ పేలింది. ఇందుకు సంబంధించి ఒక వ్యక్తిని అరెస్టుచేసారు. ఈనెల 9వ తేదీ సిఆర్‌పిఎఫ్ శిబిరం వద్ద పేలుడు సంభవించింది. అసోంలో మిగిలి ఉన్న ఉగ్రవా దులను ఏరివేసేందుకు తామంతా కట్టుబడి ఉన్నా మని రాష్ట్ర అభివృద్ధికి ప్రతిబంధకంగా మారిన వారిని ఉపేక్షించేదిలేదన్నారు.

ప్రాణత్యాగా నికి సైతం వెనుకంజవేసేది లేదని డిజిపి చెప్పారు. రాష్ట్ర అభివృద్ధి,ప్రగతికోసం కృషిచేసేవారికి వెన్నంటి నడుస్తుందని డిజిపి సింగ్ స్పష్టంచేసారు. ఈకేసులో ఎన్‌ఐఎతో కలిసి దరానయప్తు జరుపు తున్నట్లు తెలిపారు.

ఇటీవలి రెండుచోట్ల జరిగిన పేలుళ్లపైఎ న్ఐఎ, కేంద్ర ఇంటెలిజెన్స్ ఏజెన్సీలతో తరచూ సంప్ర దింపులు జరుపుతున్నామని, తదుపరి చర్యలుంటా యన్నారు. ఉల్ఫా వేర్పాటువాదులను ఉగ్రవాద చర్యలకు పాల్పడితే సహించేదిలేదన్నారు.

## నిరుద్యోగం నిస్పృహాలతోనే పార్లమెంటులోకి చొరబాట్లు: రాహుల్

**న్యూఢిల్లీ,డిసెంబరు16:** లోక్‌సభ కార్యకలాపాలు కొనసాగుతోన్న వేళ.. విజిటర్స్ గ్యాలరీ నుంచి ఇద్దరు వ్యక్తులు సభలో దూకి అలజడి సృష్టించిన సంగతి తెలిసిందే. దీనిపై తాజాగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందించారు. కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. నిరుద్యోగం వల్లే ఈ ఘటన జరిగిందని మీడియాతో వ్యాఖ్యానించారు. 'పార్లమెంట్‌లో భద్రతా వైఫల్యం నిజంగానే జరిగింది. కానీ అది ఎందుకు జరిగిందనేది ముఖ్యం అందుకు కారణం నిరుద్యోగం. మోడీ విధానాల వల్ల దేశ ప్రజలకు ఉపాధి దొరకడంలేదు. ప్రస్తుతం దేశపౌరులు ఎదుర్కొంటున్న అతి పెద్ద సమస్య నిరుద్యోగం' అని రాహుల్ కేంద్ర ప్రభుత్వ విధానాలను ఎండగట్టారు. ద్రవ్యోల్బణంతోనూ ప్రజలు సతమతమవుతున్నారని వెల్లడించారు. లోక్‌సభ కార్యకలాపాలు కొనసాగుతున్న వేళ .. విజిటర్స్ గ్యాలరీ నుంచి ఇద్దరు వ్యక్తులు సభలోకి దూకి అలజడి సృష్టించన సంగతి తెలిసిందే. ఈ ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఆ సమయంలో సభలో రాహుల్ కూడా ఉన్నారు. ఈ ఘటనకు సంబంధించి కీలక విషయాలు బయటకు వస్తున్నాయి. దేశంలో అరాచం సృష్టించేందుకు



నిందితులు కుట్రలు పన్నారని తద్వారా తమ డిమాండ్లు నెరవేర్చేలా ప్రభుత్వాన్ని ఒత్తిడి చేయాలనుకున్నారని పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనలో కీలక నిందితుడైన లలిత్ ఝాకు కోర్టు ఏడు రోజుల పోలీసు కస్టడీ విధించింది. అతడ్ని విచారించేందుకు వీలుగా 15రోజుల పాటు కస్టడీకి అప్పగించాలని పోలీసులు కోరగా 7రోజులకే అనుమతి లభించింది. ఈ కేసులో నిందితులు సాగర్, మనోరంజన్ నీలం, శిందేలకు కూడా కోర్టు 7రోజుల పోలీసు కస్టడి విధించింది.

## కేరళలో మళ్లీ పెరుగుతున్న మహమ్మారి కరోనా

### ఒక్క రోజులోనే 19 వరకూ కొత్తకేసులు, ఇద్దరు మృతి

**తిరువనంతపురం, డిసెంబరు 16:** కేరళలో మరోసారి మహమ్మారి ఉధృతం అవుతోంది. కనుమరుగయిందనిభావిస్తున్న తరుణంలో కరోనా వైరస్‌కేసులు రాష్ట్రంలో పెరుగుతున్నాయి. కేరళలో ఒక్కసారిగా కరోనా కేసులు తాజాగా 19వరకూ నమోదయ్యాయి. కొవిడ్‌కారణంగా ఇద్దరు మృతి చెందినట్లు అధికారికంగానే ప్రకటించారు. ప్రభుత్వ లెక్కలప్రకారం రాష్ట్రంలో నవంబరునెలలో 470 కేసులు నమోదుకాగా డిసెంబరు మొదటి పదిరోజుల్లోనే 825 కొతనతకేసులు నమోదు కావడం గమనార్హం. శ్వాస సంబంధిత లక్షణాలతో ఆసుపత్రిలో చేరిన రోగుల్లో కొవిడ్‌కేసులు గుర్తించినట్లు వైద్యులు వెల్లడించారు. ఒమిక్రాన్ జెఎన్1 సబ్‌వేరియంట్‌ను కేరళ గుర్తించినట్లు నివేదికలు ఉన్నప్పటికీ వైరస్‌పై నిరంతర పర్యవేక్షణ అవసరమని అధికారులు స్పష్టంచేసారు. కరోనా కేసులు పెరుగుతున్న నేపథ్యంలో ప్రభావితప్రాంతాల్లో కేరళ ప్రభుత్వం ఆంక్షలు, నివారణ చర్యలుచేపట్టేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం.


# నిధుల సేకరణకోసం కాంగ్రెస్ క్రౌడ్ ఫండింగ్!



**న్యూఢిల్లీ, డిసెంబరు 16:** దేశంలో అతిపురాతన రాజకీయ పార్టీగా పేరున్న కాంగ్రెస్ పార్టీ ఇపుడు నిధుల కొరతతో అల్లాడుతోంది. ముఖ్యంగా పదేళ్లపాటు అధికారంలో లేకపోవడం వచ్చే ఎన్నికల్లోను కచ్చితంగా అధికారంలోకి వస్తుందన్న గ్యారంటీ లేకపోవడంతో నిధుల రాక బాగా తగ్గింది. దీనితో వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో పోటీకి నిధులలేమితో ఇబ్బందులు పడుతోంది. ఈనేపథ్యంలో పార్టీ 18వ తేదీ 138వ వ్యవస్థాపక దినోత్సవాన్ని నిర్వహిస్తోంది. అదే సమయంలో నిధుల సేకరణను కూడా చేపట్టనున్నట్లు పార్టీనేతలు చెపుతున్నారు. డొనేట్‌ఫర్‌దేశ్ పేరుతో ఆన్‌లౌఇన్‌లో ఓక్రౌడ్‌ఫండింగ్ అంటే బహిరంగ నిధులసేకరణ చేపట్టేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధం అవుతోంది. పార్టీ వార్షికోత్సవం రోజునుంచే రూ.138ల వంతున విరాళాలను సేకరించాలని నిర్ణయించినట్లు సమాచారం. 138 గణాంకాలను మల్టిపుల్స్‌లో విరాళాలు అందించాలనికోరుతోంది. ఈమేరకు ఎఐసిసి కోశాధికారి అజయ్ మాకెన్ ఒక ప్రకటన కూడాచేసారు. 1920-21లో మహాత్మాగాంధీ జాతీయోద్యమానికి ఇలాగే నిధుల సేకరణకోసం చరిత్రాత్మకమైన తిలక్‌స్వరాజ్‌ఫండ్ కార్యక్రమం చేపట్టారు. దాని స్ఫూర్తితోనే ఇపుడు కాంగ్రెస్ పార్టీ ఆన్‌లైన్ నిధుల సేకరణ జాతాను చేపడుతున్నట్లు పార్టీ నేతలు చెపుతున్నారు సమాన వనరుల పంపిణీ, అవకాశాలతో సమృద్ధిగా ఉన్న భారత దేశాన్ని సృష్టించడంలో తమ పార్టీని బలోపేతం చేయడం లక్ష్యంగాపెట్టుకుందని పార్టీప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ తెలిపారు. పార్టీఆవిర్భవించి 138 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా పార్టీ బలోపేతానికి కాంగ్రెస్ ఖాతాలో 1389, 1380, 13800 చొప్పున విరాళాలు అందించాలని దేశ ప్రజలకు విజ్ఞప్తిచేస్తున్నట్లు అజయ్‌మాకెన్ తెలిపారు. ఈ నిధుల సేకరణద్వారా మెరుగైన భారత్‌కోసం కాంగ్రెస్ పార్టీకి తోడ్పాటు అందించాలని ఆయన సూచించారు.

# నడిసముద్రంలో విదేశీ నౌక హైజాక్

## రంగంలోకి భారత్ నేవీ




**వాలెట్టా(మాల్టా),డిసెంబరు16:** ఐరోపా ద్వీపం దేశం మాల్టాకు చెందిన ఓ వాణిజ్యనౌక అరేబియా సముద్రంలో హైజాక్‌కు గురైంది. సోమాలియా వెళ్తున్న ఎంవీ రుయెన్ నౌకలోకి కొందరు సముద్రపు దొంగలు చోరబడ్డారు. ఈ నౌక నుంచిమేడే కాల్ రావడంతో భారత్ నౌకాదళం అప్రమత్తమైంది. దాన్ని కాపాడేందుకు ఎయిర్‌క్రాఫ్ట్, యుద్ధ నౌకను రంగంలోకి దించింది. ఈ మేరకు భారత నేవీ శనివారం అధికారిక ప్రకటనలో వెల్లడించింది.'డిసెంబర్ 14 రాత్రి సమయంలో ఎంపీ రుయెన్ నౌక యూకే మెరైన్ ట్రేడ్ ఆపరేషన్స్ పోర్టల్‌లో మేడే సందేశం పంపింది. నౌకలోకి ఆరుగురు గుర్తుతెలియని వ్యక్తులు ప్రవేశించారని ఆ మెసేజ్ సారాంశం. దీంతో భారత నేవీ వేగంగా స్పందించింది. అరేబియా సముద్రంపై గస్తీ కాస్తున్న నావల్ మారిటైం పెట్రోల్ ఎయిర్‌క్రాఫ్ట్, గల్ఫ్ ఆఫ్ ఎడెన్‌లో విధుల్లో ఉన్న యాంటీ పైరసీ పెట్రోల్ యుద్ధ నౌకను అప్రమత్తం చేసింది అనినేవీ తెలిపింది. హైజాక్ గురైన ఆ నౌకలో 18 మంది సిబ్బంది ఉన్నారు.

నౌకపై వారు నియంత్రణ కోల్పోయినట్లు యూకే మెరైన్ ట్రేడ్ ఆపరేషన్స్ వెల్లడించింది. రుయెన్‌నౌకకు సాయం చేసేందుకు భారత నేవీ విమానం, యుద్ధ నౌక అక్కడకు చేరుకున్నాయి. ప్రస్తుతం అది సోమాలియాతీరం దిశగా ప్రయా ణిస్తోంది. దీనిపైనుంచే నేవీ ఎయిర్‌క్రాఫ్ట్ ప్రయాణిస్తోంది. మరోవైపు శనివారం తెల్లవారు జామున భారత యుద్ధనౌక విజయవంతంగా రుయెన్ నౌకను అడ్డగించినట్లునేవీ తెలిపింది. పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నట్లు పేర్కొంది. 2017 తర్వాత సోమాలియా పైరెట్లు నౌకలపై జరిపిన తొలి అతిపెద్ద దాడి ఇదే, ఈ నేపథ్యంలో అరేబియా సముద్రంలో ప్రయాణిస్తున్న నౌకలకు యూకే నౌకాదళం హెచ్చరికలు పంపింది. సోమాలియా తీరం సమీపంలో అప్రమత్తంగా ఉండాలని సూచించింది. పరిస్థితులు అనుమానస్పదంగా ఉంటే తక్షణమే రిపోర్ట్ చేయాలని తెలిపింది.

## జనాభా గణన తర్వాతే మహిళా రిజర్వేషన్

### నిర్మాలా సీతారామన్ వెల్లడి



**న్యూఢిల్లీ,డిసెంబరు16:** మహిళా రిజర్వేషన్ బిల్లు ఎప్పటి నుంచి అమల్లోకి వస్తుందో కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించారు. 2024 జనాభా లెక్కల తర్వాత మహిళ రిజర్వేషన్ బిల్లు అమలుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పారు. మహిళా రిజర్వేషన్ బిల్లు కోసం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చేసిన కృషి ప్రశంసనీయమని అన్నారు. దక్షిణ కన్నడ జిల్లాలో రాణి అబ్బక్క స్మారక తపాలబిళ్లను కేంద్రమంతి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మహిళా రిజర్వేషన్ బిల్లులకోసం ప్రధాని మోడీ చేసిన కృసి ప్రశంసనీయమని, జాతి నిర్మాణంలో మహిళల పాత్ర గణనీయమైనదని ప్రధాని భావిస్తుంటారని మహిళా రిజర్వేషన్ బిల్లు ద్వారా దానికి వాస్తవ రూపం కల్పించారని అన్నారు.

మహిళా రిజర్వేషన్ బిల్లు ద్వారా లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీలలో మహిళలకు 33శాతం రిజర్వేషన్‌ను కల్పించను న్నారు. గత సెప్టెంబర్‌లో ఈ బిల్లును పార్లమెంటు ఉభయ సభలు ఆమోదించగా సెప్టెంబర్ 29 దీనికి రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము ఆమోదముద్ర వేశారు. పోర్చుగీసువారికి ఎదురొడ్డిన వీరవతని రాణి అబ్బక్క అని, 16శతాబ్దానికి చెందిన ధీరవనిత అని నిర్మలా సీతారామన్ ప్రశించించారు. సామ్రాజ్యవాద శక్తులలో పోరాడిన ఎందరో వెలుగులోని రాని వీరుల చరిత్రను డాక్యు మెంటేషన్ చేసేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని అన్నారు. మహిళా స్వాతంత్ర్య సమరయోధుల చరిత్రపై మూడు పుస్తకాలను తెచ్చేందుకు 'అమర్ చిత్ర కథ్‌తో కేంద్ర సాంస్కృతిక సంస్థ ఒప్పందం చేసు కుందని తెలిపారు. కోస్టర్ కర్ణాటకలో రాణి అబ్బక్కపేరుతో సైనిక స్కూల్ ఏర్పాటు జరుగుతుందన్న ఆశాభా వాన్ని నిర్మలా సీతారామన్ వ్యక్తం చేశారు.

## కువైట్ పాలకుడు షేక్ నవాఫ్ కన్నుమూత



**కువైట్ సిటీ,డిసెంబరు16:** కువైట్ పాలకుడు షేక్ నవాఫ్ అల్ అహ్మద్ అల్ సబా శనివారం కన్ను మూశారని రాజభవన్ వర్గాలు వెల్లడించాయి. 2020 నుంచి కేవలం మూడేళ్ల పాటు కువైట్‌ను పాలించారు.'కువైట్ పాలకుడి మృతిపట్ల తీవ్రమైన బాధతో సంతాపం తెలియజేస్తున్నాం అని ప్రభుత్వ మీడియా సంస్థ వెల్లడించింది. ఆయన వయసు 86 సంవత్సరాలు. మునుపటి పాలకుడు షేక్ సభ అల్ అహ్మద్' అలా సబా..షేక్ నవాఫ్‌ను 2006లో యువరాజుగా ప్రకటించారు. 2020లో 91 ఏళ్ల వయసులో షేక్ సబా కన్నుమూ యడంతో.. కువైట్ పాలకుడిగా నవాబ్ బాధ్యతలు స్వీకరించారు. కరోనా సమయంలో 2020లో చమురు ధరల పతనంతో సంక్షోభంలో చిక్కుకు పోయిన దేశ ఆర్థిక వ్యవస్థను గట్టెక్కించే దిశగా పలు చర్యలు తీసుకున్నారు. కాగా, అత్యవసర ఆరోగ్య సంబంధింత సమస్యలతో ఈ నవంబర్‌లో షేక్ నవాబ్ ఆసుపత్రిలో చేరారు. ఆయన ఆరోగ్య సమస్య మాత్రం వెల్లడి కాలేదు. ఈ క్రమంలోనే ఆయన శనివారం తుదిశ్వాస విడిచారు. 1937లో జన్మించిన ఆయన 2020 సెప్టెంబర్‌లో పాలన పగ్గాలు చేపట్టి మూడేళ్ల అధికారంలో ఉన్నారు. ప్రస్తుత యువరాజు, నవాప్ సవితి సోదరుడు షేక్ మిషల్ అల్ అహ్మద్ అల్ సబా వయసు 83 అయితే వారసత్వ ప్రకారం ఆయనే అధికారం చేపడతారా..?లేక యువరక్తానికి అవకాశం ఇస్తారా అనేది తెలియాల్సి ఉంది.

# అయోధ్య రామ మందిర ప్రారంభోత్సవానికి 1000 రైళ్లు



**అయోధ్య,డిసెంబరు16:** రామ మందిర ప్రారంభాన్ని పురస్కరించుకుని అయోధ్యకు వెయ్యికిపైగా రైళ్లను నడపాలని రైల్వే శాఖ నిర్ణయించినట్లు సమాచారం. దేశవ్యాప్తంగా పలు నగరాల నుంచి ఈ రైళ్లను నడపనున్నట్లు తెలుస్తోంది. ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్యలో నిర్మిస్తోన్న రామమందిర ప్రారంభోత్సవానికి శరవేగంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. వచ్చే ఏడాది జనవరి 22న పవిత్ర ప్రాణప్రతిష్ట కార్యక్రమం పూర్తయిన తర్వాత జనవరి 23 నుంచి సాధారణ ప్రజలకు శ్రీరాముడి దర్శనం కల్పించనున్నారు. దీంతో దేశ విదేశాల నుంచి భక్తులు అయోధ్యకు పోటేత్తే అవకాశాలు ఉండడంతో రైల్వేశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. రద్దీ దృష్టిలో ఉంచుకుని ఆలయ ప్రారంభం నాటి నుంచి తొలి వందరోజుల పాటు అయోధ్యకు 1000కి పైగా రైళ్లను నడిపేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు రైల్వేశాఖ వర్గాలు ప్రకటించాయి. మందిర ప్రారంభోత్సవానికి కొన్ని రోజుల ముందే అంటే జనవరి 19 నుంచి ఈ రైళ్లను నడపాలని రైల్వేశాఖ భావిస్తోంది.

వందరోజుల పాటు ఢిల్లీ, ముంబయి, చెన్నై,బెంగళూరు, పుణె, కోల్‌కతా, నాగ్‌పూర్, లక్నో, జమ్మూ సహా దేశవ్యాప్తంగా పలు నగరాల నుంచి అయోధ్యకు రైళ్లు నడపనున్నట్లు ఈ వర్గాలు పేర్కొన్నాయి. డిమాండ్‌కు అనుగుణంగా ఈ సంఖ్య మరింత పెరగొచ్చని తెలుస్తోంది. దీంతోపాటు, కొన్ని రైళ్లను ప్రత్యేకంగా భక్తుల కోసం రిజర్వ్ చేసి చార్టెర్డ్‌సర్వీసులు అందించనున్నట్లు సదరు వర్గాల సమాచారం. ఇక ఈ రైళ్లలో ప్రయాణించే భక్తులకు ఆహారం అందించేందుకు ఐఆర్‌సీటీసీ ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలుస్తోంది. మరోవైపు, భక్తుల రద్దీ దృష్టా అయోధ్య స్టేషన్‌లో ఆధునీకరణ పనులు చేపడుతున్నారు. రోజుకు 50 వేల మంది ప్రయాణికులు రాకపోకలు సాగించేలా సదుపాయాలను అందుబాటులోకి తెస్తున్నారు. వచ్చే ఏడాది జనవరి 15 నాటికి అయోధ్య స్టేషన్ పనులు పూర్తికానున్నాయి.

అయోధ్య రామమందిరం ప్రారంభోత్సవానికి ముహుర్తం సమీపిస్తోంది. 2024 జనవరి 22న గర్భగుడిలో శ్రీరాముడి విగ్రహాన్ని ప్రతిష్ఠంచనున్నారు. వచ్చే ఏడాది జనవరి 14 మకర సంక్రాంతి తర్వాత రామ్‌లల్లా ప్రతిష్ఠాపన ప్రక్రియను ప్రారంభించి, 10రోజుల పాటు 'ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని నిర్వహంచాలని ఆలయ ట్రస్టు నిర్ణయించింది. ఈ ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమానికి ప్రధాని మోడీతోపాటు నాలుగువేలమంది సాధువులు, 2500 మంది ప్రముఖులు హాజరు కానున్నారు.

## పట్టుబడిన సొమ్ముపై తొలిసారి పెదవి విప్పిన ధీరజ్ సాహు

**భువనేశ్వర్,డిసెంబరు16:** పది రోజులుగా తన మద్యం డిస్టిలరీ, దానికి అనుబంధ సంస్థలపై కొనసాగిన తనిఖీల్లో లెక్కల్లో చూపని 351కోట్ల నగదు కనుగొన్నట్టు ఆదాయం పన్ను అధికారులు ప్రకటించడంపై ఒడిశా కాంగ్రెస్ రాజ్యసభ సభ్యుడు ధీరజ్ ప్రసాద్ శనివారం నాడు తొలిసారిగా పెదవి విప్పారు. పట్టుబడిన సొమ్ము తనది కాదని, వందేళ్లకు పైగా తమ కుటుంబ సభ్యులు వ్యాపా రంలో ఉన్నారని, అదంతా మద్యం అమ్మకాల ద్వారా వచ్చిందనేనని చెప్పారు. ఈ డబ్బుతో కాంగ్రెస్ పార్టీకి కానీ, మరే పార్టీకి కాదని సంబంధం లేదని స్పష్టం చేశారు. తన కుటుంబ వ్యాపారాలను మరింత విస్తరిస్తూ, వందేళ్లకు పైగా తన కుటుంబం మద్యం వ్యాపారంలో ఉందని, పాఠశాలలు, కాలేజీలు ఏర్పాటు చేయడం వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందని చెప్పారు. లిక్కర్ వ్యాపారం అంతా నగదులోనే జరుగుతుందనే విషయం అందిరికి తెలిసిందేని, ఆ డబ్బాంతా తనది కాదని, తన కుటుంబానికి, ఇతర కంపెనీలకు చెందినదని వివరించారు. పట్టుబడిన



సొమ్ము నల్లధనమూ, చట్టబద్ధమైన ధనమా అనేది ఐటీశాఖ చెబుతుందన్నారు.

ఈ వ్యాపారంలో తన ప్రత్యక్ష ప్రమేయం ఏదీ లేదని చెప్పారు. దీనికి సంబంధించిన ఏ ప్రశ్నకైనా తన కుటుంబ సభ్యులు సమాధానం చెబుతారని అన్నారు. సాహుకు చెందిన బౌద్ధ్ డిస్టిలరీ ప్రైవేటు లిమిటెడ్, దాని అనుబంధ సంస్థల్లో ఈ నెల 6న ప్రారంభమైన ఐడీ దాడులు శనివారం ముగిశాయి. ఒడిశా, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్‌లోని పలు ప్రాంతాల్లో జరిపిన ఈ దాడుల్లో రూ. 351కోట్ల నగదు, మూడు కిలోల బంగారం పట్టుబడింది.

# ఇనుప కంచెల తొలగింపుతో పదేళ్ల నిర్బంధాలకు తెర



### గాడితప్పిన ఆర్థిక వ్యవస్థపై శ్వేతపత్రం విడుదల చేస్తాం
### కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపిస్తాం
### గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు ప్రతిపాదించిన పరిగి ఎమ్మెల్యే రాంమోహన్‌రెడ్డి

**హైదరాబాద్, డిసెంబరు 16, ప్రభాతవార్త:** ఇనుప కంచెల తొలగింపుతో పదేళ్ల నిర్బంధాలకు తెరపడింది ఇపుడు తెలంగాణలో ప్రజాస్వామిక పాలన కొనసాగుతోందని గవర్నర్ తమిళసై తన ప్రభుత్వ పాలనరీతిని చక్కాగా వివరించారని పరిగి ఎమ్మెల్యే రాంమోహన్‌రెడ్డి అన్నారు. శనివారం అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగంపై ధన్యవాదాల తీర్మానంను పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి ప్రతిపాదించారు. చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ బలపరిచారు. ఈ సందర్భంగా పరిగి ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ఏర్పాటు చేసిన సోనియాగాంధీకి, ఆనాటి ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్‌కు ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటులో పదేళ్ల నిర్బంధాలకు తెరపడిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కాంగ్రెస్ పాలన రాష్ట్రంలో తెచ్చినందుకు ధన్యవాదాలు అని అన్నారు. తెలంగాణలో గత పదేళ్ళలలో ధర్నాచౌక్‌ను ఎత్తివేశారు, ప్రజల ఇబ్బందుల పరిష్కారం కోసం నిరసనల కోసం పిలుపు ఇస్తే ఇంటి ముందు పోలీసులు ఉండేవారని ఇపుడు ధర్నాచౌక్ పునరుద్దరనకు కాంగ్రెస్ కట్టుబడి వుందని తెలిపారు. రేవంత్ రెడ్డి సిఎం అయిన 24 గంటల్లోనే ప్రగతిభవన్ కంచెలు తొలగించారు అని తెలిపారు. గాడితప్పిన ఆర్థిక పరిస్థితిపై శ్వేతప్రతం విడుదల చేస్తామని, కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులోని అక్రమాలపై సిట్టింగ్ జడ్జీతో విచారణ జరిపిస్తామని గవర్నర్ ప్రకటించడం హర్షణీయమని అన్నారు. ధరణిని రద్దుచేసి లాండ్ కమిషన్ వేసి భూముల సమగ్ర సమాచారంతో రిజిస్ట్రేషన్‌లను భూమాత ఏర్పాటుతో సరళీకరి స్తామని తెలిపారు. ప్రాణహిత చేవెళ్లను రీడిజైన్ చేసి స్వలాభం కోసం కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ నిర్మించారని దీని వల్ల చేవెళ్ళ, పరిగి ప్రాంతాలకు అన్యాయం జరిగిదని రామ్మోహన్‌రెడ్డి ఆవేదన చెందారు. బిఆర్‌ఎస్ ప్రభుత్వం అప్పులు దుబారాచేసి తెలంగాణ ప్రాంతంకు తీవ్ర అన్యాయం చేసిందని ఆరోపించారు. ఫార్మాసిటిని రద్దుచేయాలనే ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్ణయం తీసుకున్నారని ఆయన తెలిపారు. బాసర ట్రిపుల్ ఐటి టైప్ మరో నాలుగు ఏర్పాటు చేస్తాం. బిసి కుల గణన చేస్తాం, ప్రతి జిల్లాకు జయశంకర్ బిసి భవన్ ఏర్పాటు చేస్తాం అని తెలిపారు. గత ప్రభుత్వంలో ఇంటికి ఒక్కరికే పెన్షన్ ఇచ్చేవారని మాహాలక్ష్మీ పథకం కింద కోడలుకు కూడా నెలకు 2500 రూపాయలు ఆర్థిక ప్రయోజనం కల్పించే బాధ్యత కూడా ప్రభుత్వం తీసుకొంది. వందరోజుల్లో ఆరుగ్యారెంటీలు అమలు తప్పకుండా చేస్తాం. మేనిఫెస్టోలో చెప్పిన ప్రతి హామి అమలుకు ప్రభుత్వం కట్టుబడి వుంది ఆయన వాటిని వివరించారు. సోనియాగాంధీఇచ్చిన ఆరు గ్యారెంటీలను తొందర్లోనే అమలు చేస్తామని ప్రకటించారు. ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో రెండింటిని ఇప్పటికే నా ప్రభుత్వం అమలు చేసిందని గుర్తుచేశారు. వైద్యఖర్చులు పెరగడంతో ఆరోగ్యశ్రీని రూ. 10లక్షలకు పెంచాం. మిగిలిన వాటిని 100 రోజుల్లో అమలులోకి తీసుకువస్తామని చెప్పారు. మహాలక్ష్మి స్కీమ్‌లో మిగిలిన హామిల అమలుకు కసరత్తు ప్రారంభించామన్నారు. ప్రతి ఆడబిడ్డను మహాలక్ష్మిగా చేయాలనేదే మా ప్రభుత్వ ఆలోచనఅని రామోహన్‌రెడ్డి చెప్పారు.

గత ప్రభుత్వనిర్వాకంతో విద్యుత్‌సంస్థలు 81,516కోట్ల అప్పుల్లో ఉందని గవర్నర్ సభకు తెలిపారు. విద్యుత్ సంస్థ 50,275కోట్ల నష్టంలో ఉందని వివరించారు. వ్యవసాయానికి 24 గంటలు విద్యుత్ ఉచితంగా ఇవ్వడానికి మా ప్రభుత్వం కట్టుబడి వుంది అని రామ్మోహన్‌రెడ్డి ప్రకటించారు. ప్రతి పంటకు మద్దతు ధర చెల్లిస్తాం. రూ.2లక్షల రుణమాఫి కూడా అమలు చేసి చూపుతామని రెడ్డి ధీమాను వ్యక్తం చేశారు. అసైన్డ్ పోడు భూములలుకు త్వరలోనే పట్టాల పంపిణీ చేస్తామని తెలిపారు. గడచిన తొమ్మిదిన్నర ఏళ్ళలో చాలా వ్యవస్థలు సంస్థలు విధ్వంసానికి గురయ్యాయన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిపై తమ ప్రభుత్వం విచారణ జరుపుతుందని తెలిపారు. మేడిగడ్డ, అన్నారం బ్యారేజిల్లో నెలకొన్న సాంకేతిక, నాణ్యతా లోపాలను విచారణ చేసి ప్రజలకు వివరిస్తాం. తొమ్మిదేళ్లలో తెలంగాణ ఆర్థిక పరిస్థితి చిన్నాభిన్నంచేశారు. ఆర్థిక పరిస్థితిపై వాస్తవ పరిస్థితులను ప్రజల ముందు ఉంచుతాం. దివాళ తీసిన ఆర్థిక పరిస్థితి మెరుగుపరచడమే మా ప్రభుత్వ లక్ష్యం. ప్రభుత్వం వ్యవస్థలు వ్యక్తుల కోసం పనిచేశాయని ఆవేదన చెందారు. కార్యనిర్వాహక వ్యవస్థలో విలువలు పునరుద్దరణ చేస్తామని చెప్పారు. ఏ పార్టీ ఎమ్మెల్యే అయినా తమ ప్రభుత్వంసమాన దృష్టితో చూస్తుందన్నారు. అణిచివేతకు, వివక్షకు గురైన ప్రతి వర్గానికి తమ ప్రభుత్వంలో స్థానం వుంటుందన్నారు. గ్రామీణ అభివృద్దిలో గత ప్రభుత్వం ప్రచారానికి పరిమిత మైందన్నారు. ప్రతి గ్రామం అభివృద్దికి కట్టుబడి ఉంటాం అని గవర్నర్ స్పష్టం చేశారు. ధరణి పోర్టల్ స్థానంలో భూమాత పేరుతో పోర్టల్ తెస్తామని హామిఇచ్చారు. భూమాత కార్యచరణ రూపొందిస్తున్నామని తెలిపారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును త్వరలో పూర్తిచేస్తాం అని రామ్మోహన్‌రెడ్డి తెలిపారు. మా ప్రభుత్వం మా టల కంటే చేతలను ఎక్కువగా నమ్ముకుంది భవిష్యత్‌లో ఆ మార్పు చూస్తారు అని రెడ్డి అన్నారు.

# శాసనమండలిలో అధికారపక్ష సభ్యుడు ఒక్కడే

### గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాల తీర్మానం ప్రవేశపెట్టిన జీవన్‌రెడ్డి
### సమర్థించిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

**హైదరాబాద్, డిసెంబరు 16, ప్రభాతవార్త:** రాష్ట్ర శాసనమండలిలో శనివారం గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ జరిగింది. ఉదయం 10 గంటలకు సభ ప్రారంభం కాగానే గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చించినట్టు ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి ప్రకటించారు. దీంతో సభలో కాంగ్రెస్ సభ్యుడిగా ఉన్న జీవన్‌రెడ్డి గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానాన్ని ప్రవేశ పెట్టారు. దీనిని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి మద్దతు ప్రకటించారు. దీంతో జీవన్ రెడ్డి సభమలో మాట్లాడారు. సుమారు గంటన్నర పాటు జీవన్‌రెడ్డి మాట్లాడారు. ఆయన మాట్లాడేది అధికారపక్షం తరపున అయినప్పటికీ.. గత ప్రభుత్వం చేసిన తప్పులనే ఎత్తి చూపారు. టీఎస్‌పీఎస్సీ అవకతవకలపై, కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై మాట్లాడారు. విద్యను గత ప్రభుత్వం పట్టించు కోలేదన్నారు. తరువాత ఎమ్మెల్సీ నర్సిరెడ్డి మాట్లాడారు. గతంలో ఉన్న ప్రభుత్వం ప్రజాప్రతినిధులతోపాటు.. ప్రజలకు సరైన గౌరవం ఇవ్వలేదన్నారు. ఎమ్మెల్యేలను సైతం ముఖ్యమంత్రి కలవలేని పరిస్థితి ఉందన్నారు. అలాగే సచివాలయానికి వెళ్లడానికి సైతం తమలాంటి ప్రజా ప్రతినిధులను రానివ్వలేదన్నారు. విద్య శాఖను గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందన్నారు. ఉపాధ్యాయులకు పదోన్నతులు ఇవ్వలేకపోయారని విమర్శించారు. ఇక బీఆర్‌ఎస్ తరపున మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ మధుసూదనాచారి, దేశపతి శ్రీనివాస్, తాతా మధు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కూర రఘోత్తమ్‌రెడ్డి, బీజేపీ ఎమ్మెల్సీ ఎవిఎన్ రెడ్డి, ఎంఐఎం నుంచి సభ్యులు మాట్లాడారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తీర్మానంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమాధానం ఇచ్చారు.

# పరీక్షల వైఫల్యంపై బిఆర్‌ఎస్ క్షమాపణ చెప్పాల్సిందే: సిఎం

**హైదరాబాద్, డిసెంబరు 16, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పరీక్షలు నిర్వహించడంలో విఫలం అయ్యారని, ఈవిషయంలో ప్రజలకు బిఆర్‌ఎస్ క్షమాపణ చెప్పాలన్నారు. పదోవ తరగతి పరీక్షలు సరిగా నిర్వహించని, వారు, ఇంటర్ పరీఓల జవాబు పత్రాల మూల్యాకనం చేసిన తరువాత సాంకేతిక సమస్యతో 25 మంది విద్యార్థులు ఆత్మహత్యలకు కారణమైన వారు, టిఎస్‌పిఎస్‌సి ద్వారా ఉద్యోగ నియామకాలు చేపట్టలేక ప్రశ్నాపత్రాలు అమ్ముకున్న వారు సిగ్గుతో తలదించుకోవాలన్నారు. మేనేజ్‌మెంట్ కోటాలో పదవి పొందాలను కుంటే కెసిఆర్ కెటిఆర్‌కు నిరాశ ఎదురైందన్నారు. పదవి దక్కలేదనే నిరాశతో కెటిఆర్ అక్కసు వెళ్లగక్కుతున్నారన్నారు.

# శాసనమండలిలో మారిన సభ్యుల సీట్లు!

**హైదరాబాద్, డిసెంబరు 16, ప్రభాతవార్త:** రాష్ట్ర అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీ ఓడిపోయి.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. దీంతో శనివారం జరిగిన శాసనమండలి సమావేశాల్లో సభ్యుల సీట్ల మార్పు జరిగింది. గత సమావేశాల వరకు అధికార పక్షంలో కూర్చున బీఆర్‌ఎస్ సభ్యులు కాస్త ప్రతిపక్షంలో కూర్చోగా.. కాంగ్రెస్‌కు చెందిన జీవన్ రెడ్డి ఒక్కరే అధికారపక్షం వైపు కూర్చువాల్సి వచ్చింది. అయితే శాసనమండలి సమావేశాల్లో ఇప్పటి వరకు మండలి ఛైర్మన్‌గా ఉన్న గుత్తా సుఖేందర్‌రెడ్డి ఛైర్మన్‌గా కొనసాగుతూ సభను నిర్వహించారు. సీపీఎం, సీపీఐ కాంగ్రెస్‌కు మద్ధతు ప్రకటించిన నేపథ్యంలో యూటీఎఫ్ సహకారంతో ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా గెలిచిన అలుగుబెల్లి నర్సిరెడ్డి అధికారపక్షం వైపు కూర్చున్నారు. ఇక ఎంఐఎం సభ్యులు కూడా ప్రతిపక్షం వైపు కూర్చున్నారు. బీజేపీ ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి ప్రతిపక్షంవైపు ఉన్నారు. దీంతో శాసనమండలిలో అధికార పక్షంవైపు కేవలం ఒక్క సభ్యుడే ఉన్నారు.

సభ ప్రారంభం అయిన తరువాత కొందరు మంత్రులు వచ్చి శాసన మండలికి హాజరయ్యారు. ఇరిగేషన్, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ పాల్గొన్నారు.

# రేవంత్ అదృష్టవంతుడు.. ఒక స్థానంలో ఓడినా సిఎం అయ్యాడు!

- గవర్నర్ ప్రసంగంలో సుష్మాస్వరాజ్ ప్రస్తావన లేకపోవడం బాధాకరం: శాసనసభలో మహేశ్వర్‌రెడ్డి

**హైదరాబాద్, డిసెంబరు 16, ప్రభాతవార్త:** సిఎం రేవంత్‌రెడ్డి అదృష్టవం తుడని, ఒక నియోజక వర్గంలో ఓడిపోయినప్పటికీ ముఖ్యమంత్రి అయ్యారని బిజెపి సభ్యుడు మహేశ్వరరెడ్డి వ్యాఖ్యానించారు. గవర్నర్ తమిళిసై ప్రసంగంలో తమ పార్టీ నాయకురాలు సుష్మాస్వరాజ్ పేరు ప్రస్తావించక పోవడం బాధాకరమన్నారు. బిజెపి సహకారంతోనే తెలంగాణ రాష్ట్రం సాకారమైందన్నారు. శనివారం శాసనసభలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మాణంపై జరిగిన చర్చలో మహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. అధికారంలోని వచ్చిన కాంగ్రెస్ పార్టీ 412 హామీలను ఎన్నికల ప్రణాళికలో చేర్చిందని, కానీ, ప్రస్తుతం 6 గ్యారంటీల విషయమే మాట్లాడు తోందని విమర్శించారు. మాటమారిస్తే సహించమని, గ్యారం టీలతో పాటు మిగతా 406 హామీలు కూడా అమలు చేయాల్సిందేనని తెలిపారు.

కొత్తగా ఏర్పడిన ప్రభుత్వమని కొంతకాలం గడువిస్తున్నామని, ఆ తర్వాత తమ సత్తా చాటుతామని చెప్పారు. పాలమూరు-రంగా రెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా విషయంలో కేంద్రం నుంచి నిధులను రాబట్టేందుకు కాంగ్రెస్‌కు పూర్తి మద్దతు ఇస్తామని బిఆర్‌ఎస్ సభ్యులు చెబుతున్నారని, దీన్నిబట్టే కాంగ్రెస్, బిఆర్‌ఎస్ రెండు ఒక్కటేనని తేలిపోయిందని ఆరోపించారు. కేసిఆర్ సర్కార్ మాదిరిగానే హామీలను విస్మరించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని మండిపడ్డారు. రైతు రుణమాఫీ రూ. 2 లక్షలు, నిరుద్యోగ భృతి ఇతర హామీలను అమలు చేయాల్సిందేనని హెచ్చరించారు. శాసనసభలలో నిర్మాణాత్మక ప్రతిపక్షంగా వ్యవహరిస్తామని వెల్లడించారు. భారత్ మాతాకీ జై అంటూ మహేశ్వరరెడ్డి చర్చను ముగించారు.

# సిఎం రేవంత్‌రెడ్డితో ఒఆర్‌జి రవిశేఖర్‌రెడ్డి భేటీ



సిఎం రేవంత్‌రెడ్డిని కలిసిన ఒఆర్‌జి రవిశేఖర్‌రెడ్డి

**కొడంగల్, డిసెంబరు 16, ప్రభాతవార్త:** సిఎం రేవంత్‌రెడ్డిని కన్స్యూమర్ రైట్ ప్రొటెక్షన్ ఫోరం నేషనల్ సెక్రటరీ రవిశేఖర్‌రెడ్డి హైద్రాబాద్‌లోని సీఎం రేవంత్‌రెడ్డిని కలిశారు. శనివారం సీఎం స్వగృహంలో రేవంత్‌రెడ్డిని కలిశారు. ఇటీవలే జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో రేవంత్‌రెడ్డి తరపున కొడంగల్‌లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్బంగా కొడంగల్ రాజకీయ పరిస్దితులను సీఎం రేవంత్‌రెడ్డికి వివరించినట్లు రవిశేఖర్‌రెడ్డి తెలిపారు.

# ఎఇఇ వరుణ్‌కుమార్‌పై దాడికి ఇంజినీర్స్ సంఘాల ఖండన

### సర్కిల్ కార్యాలయాల వద్ద నిరసన కార్యక్రమాలు

**హైదరాబాద్, డిసెంబరు 16, ప్రభాతవార్త:** గత రెండురోజుల జోగులాంబ గద్వాల జిల్లా మానపాడు శివారులోని ఆర్డీఎస్ మెయిన్ కాలువ వద్ద నీటిపారుదలశాఖ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వరుణ్‌కుమార్‌పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఏఈఈ అసోసియేషన్ ప్రెసిడెంట్ బండి శ్రీనివాస్, హైదరాబాద్ ఇంజినీర్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ కె.చక్రధర్, ఇరిగేషన్ గ్రాడ్యుయేట్ ఇంజనీర్స్ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నూనె శ్రీధర్‌లు ఓప్రకటనలో డిమాండ్ చేశారు. ఇరిగేషన్ ఇంజనీర్‌పై దాడిని ఖండిస్తూ శనివారం రాష్ట్రవ్యాప్తంగా భోజన విరామ సమయంలో నిరసన కార్యక్ర మాలు చేపట్టినట్లు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్టీఎస్ మెయిన్ కాలువపై మానపాడుకు చెందిన ఒక వ్యక్తి అక్రమంగా మోటారు వాడుతూ సర్వీస్ రోడ్డున తవ్వి రాళ్లు అడ్డంపెట్టి రాకపోకలకు అంతరాయం కలిగించగా సదరు వ్యక్తిని ఇంజనీర్ వరుణ్‌కుమార్ విధినిర్వహణలో భాగంగా ప్రశ్నిస్తే ఆయనపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచారన్నారు.

తాను అధికారినని చెప్పినా వినకుండా దాడికి పాల్పడటం హేయమైన చర్య అన్నారు. స్థానిక నాయకుల సహకారంతో దాడికి పాల్పడినట్లు తమకు తెలిసిందన్నారు. కావున ప్రభుత్వ ఉద్యోగిపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని దోషులను అరెస్ట్ చేసేంతవరకు దశలవారిగా ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామన్నారు. ఈ ఘటనపై సిఎం రేవంత్‌రెడ్డి, ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పందించి చర్యలు తీసుకునేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# నరసింహావతారంలో భక్తులను దీవించిన భద్రాద్రి రామయ్య

- నేడు వామనవతారంలో దర్శనమివ్వనున్న రాముడు



**భద్రాచలం కల్చరల్, ప్రభాతవార్త :** భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవ స్థానంలో ఈ నెల 13న ప్రారంభమైన శ్రీవైకుంఠ ఏకాదశి అధ్యయనోత్స వాలు అంగరంగవైభవంగా జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో శ్రీసీతారామ చంద్రమూర్తి శనివారం దశవతారాలలోని నాలుగవ అవతారమైన నరసింహావతారంలో భక్తులకు దర్శనమిచ్చి దీవించారు. రామయ్యను మొదటగా అర్చకస్వాములు నరసింహావతారంలో అలంకరించి ప్రత్యేక పల్లకీలో బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. ప్రత్యేక పూజల అనంతరం శ్రీస్వామి వారిని ఊరేగింపుగా దేవస్థాన దక్షిణ ద్వారం గుండా మెట్ల నుండి బయటకు తీసుకుని వచ్చి దేవస్థాన పురవీధులలో మేళతాళాలు మంగళవాయిద్యాలు వేదమంత్రాలు నడుమ ఊరేగించారు. ఊరేగింపుగా బయలుదేరిన శ్రీస్వామి వారి పల్లకీ ముందు దేవస్థాన అధికారులు కొబ్బరికాయపై హారతి కర్పూరం పెట్టి హారతి ఇచ్చి కొబ్బరి కాయ కొట్టి ఊరేగింపును ప్రారంభించారు. అదేవిధంగా భక్తజనం శ్రీస్వామి వారికి హారతులు పట్టి, పుష్పఫలాలు నివేదించి కొబ్బరి కాయలు కొట్టి నీరాజనం పలికారు. స్వామి వారి ముందు భద్రాచలంకు చెందిన కృష్ణప్రేమ కోలాట భజన మండలి కోలాటం ఆకట్టుకుంది. ఊరేగింపు అనంతరం శ్రీస్వామి వారిని మిథిలాస్టేడియంలో భక్తుల సందర్శనార్ధం ఆశీనులను చేశారు. అర్చకస్వాములు పొడిచేటి రామభద్రాచార్యులు శ్రీస్వామి వారి నరసింహావతార విశిష్టతను భక్తులకు వివరించారు. కాగా శ్రీస్వామి వారు ఆదివారం వామనవతారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు.

### వామనావతారం విశిష్టత

దేవతల సర్వ సంపదలను తన స్వాధీనం చేసుకున్న రాక్షస రాజైన బలిచక్రవర్తి దగ్గరికి శ్రీహరి వామన రూపంలో వెళ్ళి మూడు అడుగులు దానంగా స్వీకరించి, ఒక అడుగుతో భూమిని, రెండవ అడుగుతో ఆకాశాన్ని, మూడువ అడుగుతో త్రివిక్రముడై బలి తలపై మోపాడు. ఈ అవతారాన్ని దర్శించడం వలన గురుగ్రహ బాధలు తొలగుతాయని వేదపండితుల ఉవాచ.

### దుమ్ముగూడెంలో..

ప్రముఖ పుణ్యక్షేత్రమైన దుమ్ముగూడెం మండలంలోని పర్ణశాల శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో ఈ నెల 13వ తేదీ నుండి వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో శ్రీసీతారామచంద్రస్వామి వారు శనివారం నరసింహావతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ముందుగా శ్రీస్వామి వారికి అంతరాలయంలో ప్రత్యేక పూజలు అనంతరం ఉత్సవమూర్తిని ప్రత్యేకంగా అలంకరించిన పల్లకీల్లో ఊరేగింపుగా తీసుకుని వచ్చి మండపంలో ఆశీనులను చేశారు. ఈ సందర్బంగా అర్చకస్వాములు నరసింహావ తారం విశిష్టతను వివరించారు.

# మా గొంతు నొక్కుతున్నారు: మాజీ మంత్రి హరీశ్‌రావు

### కాంగ్రెస్‌పై మండిపాటు
### 15 నిమిషాలు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలంటూ పట్టుబట్టిన హరీశ్

**హైదరాబాద్, డిసెంబరు 16, ప్రభాతవార్త:** అసెంబ్లీ సమావేశాల్లో వాడీవేడిగా జరిగాయి. అసెంబ్లీ సమావేశాల్లో గవర్నర్ ప్రసంగానికి దన్యవాదాలు తెలిపే క్రమంలో సిఎం రేవంత్ ప్రసంగం పూర్తయిన తరువాత బిఆర్‌ఎస్‌కు అవకాశం వచ్చింది. ఈ క్రమంలో హరీష్‌రావు మాట్లాడారు. ఈక్రమంలో హరీష్‌రావు మాట్లాడుతూ అధికార కాంగ్రెస్ పార్టీపై విరుచుకుపడ్డారు. మాటలు కోటలు దాటుతున్నాయన్నారు. ఇప్పుడే గొంతు నొక్కుతున్నారని ఆరోపించారు. పాయింట్ ఆఫ్ ఆర్డర్ అడిగితే మైక్ ఇవ్వలేదన్నారు. సిఎం స్లీపింగ్ రిమార్కు ఇవ్వలేదన్నారు. సిఎం మాదిరిగా స్లీపింగ్ రిమార్డు చేయనునన్నారు. ఇంకా రేవంత్ సిఎం అయినట్లు భావించడం లేదని, ఇంకా పిసిసి చీఫ్ అనుకుంటున్నారా అంటూ ఎద్దేవా చేశారు. కుటుంబ పాలన గురించి మాట్లాడుతున్న నేతు గొంగట్లో అన్నం తింటూ వెంట్రుకలు వెతికినట్లు ఉందన్నారు. రాజీవ్ చనిపోతే ఇటలీ నుంచి సోనియాగాంధీని తెచ్చుకున్నారన్నారు. అదేవిధంగా పివి నర్సింహారావు విషయాన్ని సైతం ప్రస్తావించారు. ఈక్రమంలో డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క జోక్యం చేసుకుని మాట్లాడారు. ఎన్నిరోజులు ఈ అంశంపై మాట్లాడాతారన్నారు. మీరు క్లారిఫికేషన్‌లు మాత్రమే అడగాలన్నారు. మా గొంతు ఎందుకు నొక్కు తున్నారన్నారు. గుమ్మడికాయ దొంగలు అంటే భుజాలు తడుముకుంటున్నారు ఎందుకని ప్రశ్నించారు. పివి చనిపోతే చూడటానికి వెళ్లని పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. వెంటనే హరీష్‌రావు మైక్ కట్ చేశారు. మళ్లీ డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ క్లారిఫికేషన్ అడగమని చెప్తే, ఇలాంటి ఆరోపణలుచేస్తారన్నారు. మైక్ ఇస్తే ఇలా వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. మరోసారి హరీష్‌రావు మాట్లాడుతూ 15నిమిషాలు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలన్నారు. అలా అయితే తాను మాట్లాడతానని, లేకపోతే సభ నుంచి వాకౌట్ చేయనున్నట్లు తెలిపారు. ఈక్రమంలో మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ 2019లో సభలో మాకు ఒక్కరికి మాత్రమే అవకాశం ఇచ్చారన్నారు. ప్రతిపక్ష పార్టీలకు ఒక్కరికే సమయం ఇచ్చారన్నారు. సీనియర్ నేత ఇలా తప్పుదోవ పట్టించవద్దన్నారు.

# సిఎం రేవంత్‌రెడ్డితో ఎంపి ఆర్.కృష్ణయ్య భేటీ

### మేనిఫెస్టోలోని బిసి డిమాండ్లను నెరవేర్చాలని వినతి



శనివారం అసెంబ్లీలోని సిఎం కార్యాలయంలో రేవంత్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన ఎంపి ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, డిసెంబరు 16, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షుడు ఎంపి. ఆర్.కృష్ణయ్య భేటీ అయ్యారు. శనివారం అసెంబ్లీలోని సిఎం కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పలు డిమాండ్లపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బిసిలకు మేనిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని సిఎంను కోరామన్నారు. ముఖ్యంగా పంచాయతీరాజ్ రిజర్వే షన్లను 20నుంచి 42శాతంకు పెంచాలని, విద్యా, ఉద్యోగాల రిజర్వేషన్లను 25శాతం నుంచి 50శాతంకు పెంచడం, జనగణనలో కుల గణన, ప్రతి కులానికి ఒక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరామని మొత్తం 17 డిమాండ్లతో కూడిన వినతిపత్రం సిఎంకు అందజేసినట్లు కృష్ణయ్య పేర్కొన్నారు. ఈ ప్రతినిధి బృందంలో జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, రాజేందర్, నీల వెంకటేష్, అనంతయ్య, భూపేష్ సాగర్, సుధాకర్, వేముల రామకృష్ణ, పృథ్వీగౌడ్, తదితరులు ఉన్నారు.

# బిఆర్‌ఎస్ పాలనలోని అవకతవకలపై విచారణ జరపాలి

- అసెంబ్లీలో ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి

**హైదరాబాద్, డిసెంబరు 16, ప్రభాతవార్త:** బిఆర్‌ఎస్ పాలనలో జరిగిన విధ్వంసంపై అక్రమాలపై విచారణ జరపాలని కాంగ్రెస్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి అన్నారు. తెలంగాణ అసెంబ్లీలో ఆయన తొలిసారి గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానం బలపరుస్తూ మాట్లాడుతూ ఉద్యమ సమయంలో ఇచ్చిన హామి మేరకు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సోనియాగాంధీ ఇచ్చారని ఆయన తెలిపారు. సకలజనులు తెలంగాణ కోసం పోరాటం చేశారని చెప్పారు. తాము ఎంపిలుగా ఉన్న సమయంలో నినా దాలు, ధర్నాలు చేశామన్నారు. కాంగ్రెస్ ఎంపి లుగా ఉన్న సమయంలో పార్లమెంట్‌లో నినాదాలు, ధర్నా చేశామన్నారు.

కాంగ్రెస్ ఎంపిలుగా తాము నిరసనలు చేపడుతున్న సమయంలో కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఉన్న సోనియాగాంధీ ఏనాడు తమను విమర్శించలేదని వద్దని చెప్పలేదని అన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఎందుకు ఇవ్వాలో ఆనాడు ఉమ్మడి ఎపి రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జీగా ఉన్న గులాం నబి ఆజాద్‌కు చాలాసార్లు ప్రజెంటేషన్ ఇచ్చామన్నారు. తెలంగాణ వస్తే నీళ్లు, నిధులు, నియమాకాలు వస్తాయని ప్రజలం దరు ఎంతో ఆశతో ఎదరు చూశారని అయితే ప్రత్యేక రాష్ట్రం వచ్చిన తరువాత ఏర్పడిన బిఆర్‌ఎస్ పాలనలో చాలా లోపాలు జరిగాయని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం వల్ల బ్యాక్ వాటర్‌తో పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గంలో సుమారు లక్ష ఎకరాలు మునిగిపోతున్నాయని గుర్తు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంపై సిఎం రేవంత్‌రెడ్డి విచారణ కమిటి ఏర్పాటు చేయడం మంచి నిర్ణయం అని అభిప్రాయపడ్డారు.

బిఆర్‌ఎస్ హయాంలో నిర్మించిన ప్రాజెక్టులపై విచారణ జరగాలని డిమాండ్ చేశారు. తెలంగాణ విద్యుత్‌శాఖ సమీక్ష జరిపినప్పుడు ఆశ్చర్యకరమైన విషయం బయటపడిందని దాదాపు 81వేల కోట్ల రుణాలు ఉన్నాయని తేలిందన్నారు. అంతేకాకుండా రూ.50వేల కోట్ల నష్టాల్లో ఉందని తెలిందన్నారు. పది ఏళ్ళ బిఆర్‌ఎస్ పాలనలో నియంతృత్వ పాలన ఉండేదన్నారు. ప్రజా సమస్యలపై ప్రశ్నించే వారి నిర్బంధాలకు గురి చేశారని గుర్తుచేశారు. అక్రమకేసులతో చాలా మందిని ఇబ్బందులకు గురి చేశారని తెలిపారు. నియంతృత్వ పాలన పోవాలనే రాష్ట్ర ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీని అసెంబ్లీ ఎన్నికల్లో గెలిపించారని చెప్పారు. రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత ప్రగతిభవన్‌ను ప్రజాభవన్‌గా మార్చారని, ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు ప్రజావాణి కార్యక్రమం కూడా అమలు చేయడం మంచి పరిమాణం అని హర్షం వ్యక్తం చేశారు. పెద్దపల్లి పార్లమెంటు నియోజకవర్గంలోని 90శాతం ప్రాంతాల్లో మిషన్ భగీరథ నీళ్లు రావడం లేదన్నారు.

చాలా జిల్లాల్లోనూ బిఆర్‌ఎస్ ప్రభుత్వం చేపట్టిన మిషన్ భగీరథ కార్యక్రమం ఫెయిల్ అయ్యిందన్నారు. మిగులు బడ్జెట్ ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని సుమారు ఆరు లక్షల కోట్ల అప్పుపాల్జేశారని చెప్పారు. జిల్లాల్లో అర్హులకు డబుల్ బెడ్రూమ్ ఇండ్లు కట్టించి ఇవ్వలేదని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు రూ.5లక్షల సాయం అందిస్తామని తెలిపారు. ఇందిరాగాంధీ హయాంలలో జరిగిన పరిపాలన మాదిరిగా తెలంగాణ రాష్ట్రంలోనూ పాలన ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారని చెప్పారు. తెలంగాణ వచ్చిన సమయంలో సింగరేణి సంస్థలో 62వేల ఉద్యోగాలు ఉండేవని చెప్పారు. తమ తండ్రి కాక వెంకటస్వామి కేంద్ర ప్రభ్వుతంతో ఆనాడు కోట్లాడి లక్ష ఉద్యోగాలు కాపాడారని గుర్తు చేశారు. బిఆర్‌ఎస్ ప్రభుత్వం ఏర్పడ్డ తరువాత కేవలం 39 వేల ఉద్యోగాలు మాత్రమే ఉన్నాయన్నారు. ఇంటింటికి ఉద్యోగం కల్పిస్తామని చెప్పిన బిఆర్‌ఎస్ ప్రభుత్వం సింగరేణి సంస్థలో చేపట్టిన కారుణ్య నియమాకాల్లో చాలా అవకతవకలు జరిగాయని చెప్పారు.

బిఆర్‌ఎస్ పరిపాలనలో సింగరేణి సంస్థకు కూడా అప్పుఉందని గుర్తు చేశారు. బిఆర్‌ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులపై సిఎం రేవంత్‌రెడ్డి శ్వేతపత్రం విడుదల చేసి రాష్ట్ర ప్రజలకు వివరించాలని కోరారు. బిఆర్‌ఎస్ ప్రభుత్వం హయంలో జరిగిన అవకతకలపై విచారణ చేపట్టిన బాధ్యలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## కాంగ్రెస్‌కు నష్టం జరుగుతుందని తెలిసినా
# తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ

### కుటుంబపాలన, నియంతృత్వానికి వ్యతిరేకంగా ప్రజల తీర్పు: సిఎం రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, డిసెంబరు 16, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం ఇస్తే కాంగ్రెస్ పార్టీకి నష్టం జరుగుతుందని తెలిసినా తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన నేత సోనియాగాంధీ అని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రశంసించారు. అంతేగాక తెలంగాణ ఇచ్చిన తర్వాత ఒక కుటుంబం సోనియాగాంధీ ఇంటికి వెళ్లి పాదాభివందనం చేసిందని, కానీ, ఆ కుటుంబానికి చెందిన వ్యక్తులు ద్రోహం చేసినప్పటికీ క్షమించిన గొప్ప నేతగా సోనియాను అభివర్ణించారు. గవర్నర్ ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై శనివారం జరిగిన చర్చకు సిఎం రేవంత్‌రెడ్డి సమాధానం ఇచ్చారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి ప్రసిద్ధ తెలంగాణ కవి అందెశ్రీ రచించిన ఎవడిపాలైందిరో తెలంగాణ...ఎముల పాలైందిరో తెలంగాణ.....కవితలోని పంక్తులను ముందుగా చదివి చర్చకు సమాధానం ఇవ్వడం విశేషం. ఎన్నికల్లో ప్రజలు విలక్షణ తీర్పు వెలువరించారని చెప్పారు.

### అడుగడుగునా రేవంత్ ప్రసంగాన్ని అడ్డుకున్న బిఆర్‌ఎస్ సభ్యులు

రేవంత్‌రెడ్డి ప్రసంగిస్తుండగా బిఆర్‌ఎస్ సభ్యులు అడుగడుగునా అడ్డుకునేందుకు ప్రయత్నించారు. ప్రతిపక్ష సభ్యుల తీరుపై స్పీకర్ ప్రసాద్‌కుమార్ పలుమార్లు అసహనం వ్యక్తం చేశారు. సిఎం మాట్లాడిన తర్వాత మాట్లాడేందుకు అనుమతిస్తామని చెప్పారు. రేవంత్ స్వయంగా కేటిఆర్ మాట్లాడేందుకు అనుమతించాలని స్పీకర్‌ను కోరగా కేటిఆర్ రెండుసార్లు రేవంత్‌రెడ్డి విమర్శలపై ప్రతిస్పందించారు.

## రాజీవ్ ఆరోగ్యశ్రీ రూ. 10 లక్షలకు పెంచాం

### అనుమతి ఉన్న ఆసుపత్రులు వైద్యం అందించకపోతే కఠిన చర్యలు: సిఎం

**హైదరాబాద్, డిసెంబరు 16, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో రాజీవ్ ఆరోగ్యశ్రీని రూ.10 లక్షలకు పెంచామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఎవరైనా సరే అనుమతి ఉన్న ఆసుపత్రుల్లో వైద్యం అందించకపోతే తమ దృష్టికి తీసుకి తీసుకురావాలన్నారు.అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఎం రేవంత్ రెడ్డి హెచ్చరించారు. పలు ఆసుపత్రుల్లో రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకాన్ని అమలు చేయడం లేదని, ప్రభుత్వం నుంచి బకాయిలు ఉండటంతో ఆసుపత్రుల యజమానులు ఆరోగ్యశ్రీ అమలుకు నిరాకరిస్తున్నట్లు సమాచారం.

## రేషన్ బియ్యాన్ని 70 శాతం కుటుంబాలు తినడం లేదు

### పౌరసరఫరాల శాఖ రూ. 56 వేల కోట్ల అప్పుల్లో ఉంది

### శాసనమండలిలో మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి

**హైదరాబాద్, డిసెంబరు 16, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పౌరసరఫరాల శాఖను పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందదిన ఆ శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెల్లడించారు. శనివారం తెలంగాణ శాసనమండలి సమావేశాల్లో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ సందర్భంగా ప్రతిపక్ష సభ్యులు మాట్లాడిన మాటలకు పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమాధానమిస్తూ పౌరసరఫరాల శాఖను పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

గత ప్రభుత్వం చర్యలతో పౌరసరఫరాల శాఖ రూ. 56 వేల కోట్ల అప్పుల్లో కూరుకు పోయిందన్నారు. దానికి సంవత్సర వడ్డీ రూ. 30వేల కోట్లు చెల్లించాల్సి వస్తుందన్నారు. పౌరసరఫరాల శాఖ అప్పులు ప్రస్తుతం రూ. 11వేల కోట్లు ఉన్నాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో రేషన్ కార్డు ఉన్న ప్రతి లబ్ధిదారునికి కేంద్ర ప్రభుత్వం 5 కిలోలు, రాష్ట్ర ప్రభుత్వం కిలో చొప్పున ఇస్తోందన్నారు. బియ్యం నాణ్యత లేకపోవడంతో 70 నుంచి 75 శాతం కుటుంబాలు ఆ బియ్యం తినడం లేదని తెలిపారు. ప్రభుత్వం కిలోకి రూ. 39 ఖర్చు చేసి ప్రజలకు అందిస్తున్నా నాణ్యత లేకపోవడం వల్ల వారు తినడం లేదని మంత్రి ఉత్తమ్ అన్నారు..

### సాలార్‌జంగ్ మ్యూజియంలో
## హుక్కా ప్రత్యేక ప్రదర్శన.. అరుదైన కళాఖండాలు




సాలార్‌జంగ్ మ్యూజయింలో ప్రత్యేక హుక్కా ప్రదర్శనలో ఏర్పాటు చేసిన అరుదైన కళాఖండాలు

**హైదరాబాద్ (చార్మినార్), డిసెంబరు 16, ప్రభాతవార్త :** సాలార్‌జంగ్ మ్యూజియం 73 వ వ వ్యవస్థాపక దినోత్సవం సందర్బంగా శనివారం సాలార్‌జంగ్ మ్యూజియంలో హుక్కా ప్రత్యేక కళాఖండాల ప్రదర్శనను ఏర్పాటు చేశారు.హుక్కా పొగ పీల చ్చటానికి ఉపయోగించే వెండి,గాజు పా త్రలు,పలు ఆకారాలలో ఉన్న కళాఖండాలను ప్రత్యేక ప్రదర్శనలో నెలకొల్పారు.మూడవసాలార్‌జంగ్ నవాబ్ మీర్ యూసుఫ్ అలీఖాన్ బహదూర్ మన దేశంతో పాటు పలు విదేశాలు నుంచి సేకరించిన హుక్కాకు సంబంధించిన 171 అరుదైన కళాఖండాలు ప్రత్యేక ప్రదర్శనలో ఉన్నాయి.శనివారం మధ్యాహ్నం సాలార్‌జంగ్ మ్యూజియం డైరెక్టర్ ఆశిష్ గోయల్ ఈ ప్రత్యేక ప్రదర్శనను జ్యోతి ప్రజ్వలనను చేసి ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ సాలార్‌జంగ్ మ్యూజియంకు ఎంతో పేరుందని,మ్యూజియం మరింత అభివృద్ధి చెందవలసిన అవసరం ఉందని తెలిపారు.కాగా పూర్వం కాలం నుంచి పందొమ్మిది శతాబ్దం వరకు హుక్కా పీల్చే సమయంలో ఉపయోగించిన గాజు,వెండి,పింగాణీ వస్తువులను హుక్కా ప్రదర్శనలో ఏరా ్పటు చేశారు. ఇండియా, చైనా, ఇటలీ, ఇంగ్లాండు, ఫ్రెంచ్ దేశాల లకు సంబంధించిన 19వ శతాబ్దానికి చెందిన కొబ్బరి కాయ,పక్షి,గ్లాసు,ఏనుగు తొండం మీద పులి,కూజాలు ఆకారాలలో ఉన్న కళాఖండాలు హుక్కా ప్రదర్శనలో ఉన్నాయి.ఈ కార్యక్రమంలో మ్యూజియం బోర్డు సభ్యులు కమలాకర్, అధికారులు కుసుం, రవికుమార్, నాయక్, ఎటి నాగేశ్వరరావుతో పాటు పలువురు పాలొ ్నారు.సాలార్‌జంగ్ మ్యూజియం వ్యవస్థాపక దినోత్సవం సందర్బంగా నిర్వహించిన పోటీలలో గెలు పొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు.

## అయ్యప్ప భక్తులకు సౌకర్యాలు ఏర్పాటు చేయండి

### కేరళ సిఎం పినరయి విజయ్‌కి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి లేఖ

**హైదరాబాద్, డిసెంబరు 16, ప్రభాతవార్త:** కేళలలోని శబరిమల అయ్యప్పస్వామి క్షేత్రంలో కనీస ఏర్పాట్ల లేని కారణంగా భక్తులు తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. భక్తులకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్‌కు లేఖ రాశారు. ప్రతి యేటా నవంబరు నుంచి జనవరి మద్యలో కోటి మందిపైగా భక్తులు వివిధ రాష్ట్రాల నుంచి మండల దీక్షను పూర్తిచేసుకుని అయ్యప్పస్వామి దర్శనం కోసం కేరళ రాష్ట్రంలోని శబరిమలకు వస్తున్న విషయం మీకు తెలిసిందే. ప్రతియేటా శబరిమలకు తెలుగు రాష్ట్రాల నుంచి వచ్చే భక్తుల సంఖ్య 15లక్షలకు పైగా ఉందన్నారు. భక్తులకు అవసరమైన ఏర్పాటు చేయాలని కోరారు. భక్తులకు పాదయాత్ర సమయంలో భోజనం, నీరు వైద్యంతో పాటు స్వాములకు అవసరమైన ఇతర ఏర్పాటు చేయాలని మనవి చేస్తున్నామన్నారు. అయ్యప్ప మండలదీక్షలో ఉన్న భక్తులకు శబరిమల యాత్ర సందర్భంగా కనీస సౌకర్యాలు కల్పించడం, వారి యాత్ర భక్తిప్రదంగా శుభప్రదంగా జరిగేలా చూడటం అత్యంత అవసరం అన్నారు. ఈవిషయంలో కేంద్ర ప్రభుత్వం సంపూర్ణ సహకారం భక్తుల సౌకర్యా ర్థం అందించేందుకు సిద్దంగా ఉన్నారు. ఈ విష యంలో మీరు వీలైనంత త్వరగా, ప్రత్యేక చొరవ తీసుకుని రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగాన్ని మొహరించి అన్ని రకాల చర్యలు తీసుకోవాలని లేఖలో కారారు.

# 54 లక్షల నల్లాకనెక్షన్లు ఇచ్చాం

### 12 లక్షల గ్యాస్ కనెక్షన్లు ఇచ్చాం

### కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి మహేంద్రనాథ్ పాండే

### వికసిత్ భారత సంకల్పయాత్ర వాహనం ప్రారంభం

### బాలానగర్ మండలం పెద్దయిపల్లిలో పర్యటన



సమావేశంలో మాట్లాడుతున్న కేంద్ర మంత్రి మహేంద్రనాథ్ పాండే

**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబరు 16 ప్రభాతవార్త :** దేశంలోని ప్రజలందరికి 2047 నాటికి మెరుగైన జీవన ప్రమాణాలు అందించడం ద్వారా అన్ని రకాలుగా దేశాన్ని అభివృద్ధి చేయాలన్నదే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి డా. మహేంద్రనాథ్ పాండే అన్నారు. శనివారం ఆయన మహబూబ్‌నగర్ జిల్లా బాలానగర్ మండలం పెద్దాయపల్లి గ్రామంలో కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహనకై ఏర్పాటు చేసిన వికసిత్ భారత్ సంకల్పయాత్ర వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించారు. అంతకు ముందు దేశ ప్రధాని నరేంద్రమోడీ శాసనసభ ఎన్నికల కారణంగా వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమాన్ని ప్రారంభించ లేకపోయిన రాష్ట్రాలలో ఈ కార్యక్రమాన్ని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా రాష్ట్రాల ప్రజలనుద్దేశించి ప్రధానమంత్రి ప్రసంగించిన అనంతరం కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి మహేంద్రనాథ్ పాండే పెద్దాయపల్లిలో మాట్లాడారు. దేశంలోని ప్రతి పౌరుడు అభివృద్ధి చెందాలన్న సంకల్పంతో 2047 నాటికి ప్రజలందరికి మెరుగైన జీవన ప్రమాణాలు అందించాలన్న ఉద్దేశంతో వికసిత్ భారత్ సంకల్ప కేంద్ర ప్రభుత్వం ద్వారా అమలు చేస్తున్న పథకాలను వివరించడమే కాకుండా కొత్త లబ్దిదరులను ఈ పథకాల కింద గుర్తించి వారికి లబ్ది చేకూర్చాలన్న ఉద్దేశం ముఖ్యం అని తెలిపారు. నవంబర్ 15న జార్ఖండ్‌లో కార్యక్రమం ప్రారంభ మైందని, కొత్తగా ప్రారంభమైన 4 రాష్ట్రాలలో జనవరి 26 వరకు ఈ కార్యక్రమంలో కొనసాగుతుందని తెలిపారు. జడ్చర్ల నియోజకవర్గంలో ఎక్కువమంది గిరిజనులు ఉన్న దృష్ట్యా ఈ కార్యక్రమాన్ని పెద్దాయపల్లిలో ప్రారంభిస్తున్నట్లు మంత్రి తెలిపారు. దేశంలోని 270 జిల్లాలలో గిరిజనులు ఎక్కువగా ఉన్నారని, ఈ సందర్భంగా మంత్రి కేంద్ర ప్రభుత్వం ద్వారా అమలు చేస్తున్న వివిధ పథకాల కింద లబ్ది పొందిన లబ్దిదారుల గురించి వివరిస్తూ ప్రధానమంత్రి ఉజ్వల పథకం కింద తెలంగాణలో 12 లక్షల ఎల్పిజి గ్యాస్ కనెక్షన్లను ఇవ్వడం జరిగిందని, ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద రెండున్నర లక్షల మందికి లబ్ది కలిగించామని, హర్‌ఘర్ జల్‌కింద 54 లక్షల ఇళ్లకు నల్ల కనెక్షన్లు ఇవ్వడం జరిగిందని కేంద్ర మంత్రి తెలిపారు. కలెక్టర్ జి.రవినాయక్ మాట్లాడుతూ వికసిత్ భారత్ సంకల్పయాత్ర ద్వారా మహబూబ్‌నగర్ జిలాలలో 6 వాహనాల ద్వారా అన్ని గ్రామాలను కవర్ చేయడం జరుగుతుందని విడియోలు, కరపత్రాల ద్వారా ప్రజలకు తెలియజేసి ఆయా పథకాల కింద లబ్దిపొందేలా చేస్తామని తెలిపారు.

# కాంగ్రెస్, బిజెపి ఒక్క ముస్లింను కూడా గెలిపించలేదు

### మంచి చేస్తే మెచ్చుకుంటాం.. లేదంటే వదలిపెట్టం

### నిర్మాణాత్మక ప్రతిపక్షంగా వ్యవహరిస్తాం: అక్బరుద్దీన్ ఒవైసి

**హైదరాబాద్, డిసెంబరు 16, ప్రభాతవార్త:** రాష్ట్ర శాసనసభలో నిర్మాణాత్మక ప్రతిపక్ష పాత్ర పోషిస్తామని అలిండియా మజ్లిస్ ఇత్తెహాదుల్ ముస్లిమీన్ (ఎఐఎంఐఎం) శాసనసభా పక్ష నాయకుడు అక్బరుద్దీన్ ఓవైసీ స్పష్టంచేశారు. గత బిఆర్ ఎస్ ప్రభుత్వం మంచి చేస్తే ప్రశంసించామని, చేయకపోతే విమర్శించామని, కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల కూడా తమ విధానం మారదని తేల్చిచెప్పారు. శాసనసభలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై జరిగిన చర్చలో అక్బర్ తనదైన శైలిలో మాట్లాడారు. తాను 25 ఏళ్లుగా ఎమ్మెల్యేగా ఉన్నానని, కానీ, ఇలాంటి రాజకీయ ప్రసంగాన్ని ఏ గవర్నర్ చేయలేదని విమర్శించారు. ఎన్నికల హామీలను ఎలా నెరవేరుస్తారో లేదా తమ ప్రభుత్వం ఏం చేస్తుందో గవర్నర్ ప్రసంగం ఉంటుందని కానీ, ఇది పక్కా రాజకీయ ప్రసంగంగా మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో అమలుకు తనకున్న పరిజ్ఞానం బట్టి రూ. 3,10,492.15 కోట్లు అవసరమవుతాయని, ఈ నిధులు ఎక్కడినుండి తెస్తారో చెప్పాలని ప్రశ్నించారు. కేవలం 6 గ్యారంటీల అమలుకే ఏడాదికి రూ. 2,16, 181 ఖర్చవుతాయని లెక్కలు చెప్పారు. ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రాగా, బిఆర్ ఎస్ ప్రతిపక్షంలో కూర్చున్నదనీ, ఇద్దరు కలిసి ఒక్క ముస్లిం ఎమ్మెల్యేను కూడా గెలిపించలేకపోయాయని, తాము ఎక్కడున్నామో అక్కడే ఉన్నామని వ్యంగ్యంగా విమర్శలు గుప్పించారు. తాము ముస్లింల కోసమే కాదని, ఎస్సి,ఎస్టి, బీసి ఇతర పేదవర్గాల కోసం కూడా పోరాడుతామన్నారు. పాతబస్తీ మారలేదని, ఇకనైనా మార్చేందుకు ప్రయత్నించాలని సూచించారు. పాతబస్తీలలో రోడ్ల వెడల్పు, చార్ మినార్ వద్ద పాదచారుల ప్రాజెక్టు చాలారోజులుగా పెండింగ్‌లో ఉందని కాంగ్రెస్ ప్రభుత్వమైనా వెంటనే పూర్తి చేసేందుకు కృషి చేయాలని కోరారు. మదర్సా బోర్డు ఏర్పాటు చేయాలని, పూజారిలకు ఇస్తున్నట్లే ముస్లిం మౌజాం, మౌల్వీలకు గౌరవవేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. ముస్లింలకు బడ్జెట్‌లో రూ. 4 వేల కోట్లు కేటాయిస్తామని మేనిఫెస్టోలో చెప్పారని, మిగతా స్కీంలకు కేటాయించే నిధులతో కలిపి కేటాయిస్తారా ? లేదా కేవలం మైనారిటి సంక్షేమ శాఖకు మాత్రమే కేటాయిస్తారా స్పష్టత ఇవ్వాలని కోరారు.

మైనారిటి సంక్షేమానికి కేటాయించే నిధులు గ్రీన్ ఛానల్‌కు అనుసంధానం చేయాలని అక్బరుద్దీన్ సూచించారు. అదే విధంగా ఆలేరు ఎన్‌కౌంటర్‌పై విచారణ జరిపించాలని మరోమారు డిమాండ్ చేశారు. లాల్‌ధర్వాజ దేవాలయం అభివృద్ధికి రూ. 20 కోట్లు కేటాయిస్తామని ఎన్నికల సందర్భంగా మాజీ సిఎం కేసిఅర్ హామీ ఇచ్చారని, ఆ విషయమై ప్రకటన చేయాలని కోరారు. పాతబస్తీలో రోడ్లు, వంతెనలు, డ్రైనేజీలు ఇతర సమస్యలు పరిష్కరించాలని, సమస్యలపై చర్చిందుకు శాసనసభ్యులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని, ఇప్పటికే ఒకసారి సమావేశమైనందుకు సిఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో మైనారిటి డిక్లరేషన్‌ను ఎందుకు చేర్చలేదని ప్రశ్నించారు.

మైనారిటి రిజర్వేషన్లను 4 నుంచి 12 శాతం పెంచుతామని ప్రకటించారని, వాటికి ఎలా సుసాధ్యం చేస్తారో చెప్పాలని ప్రశ్నించారు. ఆర్టీసి బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ స్కీం ద్వారా రూ .10 లక్షల బీమా సౌకర్యం కల్పించినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు చెప్పారు. ముస్లింల అభ్యున్నతికై దివంగత సిఎం వైఎస్ రాజశేఖరరెడ్డి, మాజీ సిఎం కేసిఆర్ కృషి చేశారని ప్రశంసించారు. ఇద్దరి హాయాంలోనే ఈ వర్గాల అభివృద్ధికి కృషి జరిగిందన్నారు. ఈ సందర్భంగా కేసిఆర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. తాము కాంగ్రెస్ పార్టీకి గతంలో మద్దతు ఇవ్వలేదని , కేవలం వైఎస్‌కు మాత్రమే మద్దతు ఇచ్చామని అక్బరుద్దీన్ ఓవైసీ స్పష్టతనిచ్చారు.

## అసెంబ్లీలో గవర్నర్ తమిళిసై ప్రసంగం వాస్తవ దూరం

### ఎంపి లక్ష్మణ్

**హైదరాబాద్, డిసెంబరు 16, ప్రభాతవార్త:** అసెంబ్లీ గవర్నర్ తమిళిపై ప్రసంగం వాస్తవానికి దూరంగా ఉందని బిజెపి ఎంపి డా.లక్ష్మణ్ అన్నారు. శనివారం పార్టీ కార్యాలయంలో మాట్లాడారు. ఆరు గ్యారెంటీలకు నిధులు ఎలా తెస్తారన్న విషయంలో స్పష్టం లేదన్నారు. గవర్నర్ ప్రసంగం చూస్తే హామీల అమలుపై అనుమానాలు ఉన్నాయన్నారు. గవర్నర్ ప్రసంగంలో రైతు రుణమాఫీ, రైతు బంధు మాటలే లేవని పేర్కొన్నారు. మొదటి కేబినెట్ సమావేశంలోనే మెగా డిఎస్‌సిపై ప్రకటన అన్నారు ఏమైందన్నారు. హామీలు అమలుకు కొత్త ప్రభుత్వానికి వంద రోజుల సమయం ఇచ్చి, ఆపై ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తామన్నారు.

## ఛత్తీస్‌గఢ్‌లో ఎదురుకాల్పులు

### తప్పించుకున్న మావోయిస్టులు

**చర్ల, ప్రభాతవార్త :** ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో మావోయిస్టులకు భద్రతా బలగాలకు మధ్య ఎదురుకాల్పులు చోటు చేసుకున్నాయి. కూంబింగ్ లక్ష్యంగా అడవి బాట పట్టిన పోలీసులకు పెద్ద కొర్మా అటవీ ప్రాంతంలో గాలింపు చర్యలు చేపట్టిన భద్రత బలగాలకు మావోయిస్టులకు తారస పడడంతో ఇరువురి మధ్య కొద్ది సేపు ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. పోలీసుల దాడి నుండి మావోయిస్టుల చాకచక్యంగా తప్పించుకున్నారు. తప్పించుకున్న మావోయిస్టుల కోసం కూంబింగ్ కొనసాగుతుందని బీజాపూర్ పోలీసు ఉన్నతాధికారులు తెలిపారు. కాల్పుల అనంతరం ఆ ప్రాంతాన్ని స్వాధీనం చేసుకుని పరిశీలించగా మావోయిస్టులకు సంబంధించిన నిత్యావసర వస్తువులు పేలుడు పదార్థాలు లభ్యమయ్యాయి. కాగా ఈ ఘటన శనివారం రాత్రి జరగడంతో ఆదివారం ఉదయం వెలుగులోకి వచ్చింది. ఈ ఎదురు కాల్పుల్లో గంగులూరు ఏరియా కమిటీ కార్యదర్శి మొడియం దినేష్, ఏల్‌వోఎస్ కమాండర్, దూల కారం పాల్గొన్నట్లు విచారణలో వెల్లడైందని బీజాపూర్ పోలీసులు వెల్లడించారు.

# ప్రజలకు సిఎం అబద్ధాలు చెప్పే యత్నం

### సభలోనూ తప్పుదారిపట్టించే ప్రయత్నం

### మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు



గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మాణంపై చర్చ సందర్భంగా సిఎం రేవంత్‌రెడ్డి నిరాధార ఆరోపణలు చేశారని మాజీమంత్రి, బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే హరీష్‌రావు ఆరోపించారు. శనివారం శాసనసభ వాయిదా పడిన అనంతరం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడారు. రాష్ట్ర ప్రజలకు

### అసెంబ్లీ మీడియా పాయింట్

సిఎం అబద్దాలు చెప్పే ప్రయత్నం చేస్తున్నారని ఎన్నికల్లో చెప్పినట్లు సభలోనూ తప్పుదారిపట్టించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. పూర్తి ప్రజాస్వామ్యంగా ఉంటామన్న కాంగ్రెస్‌నేతలు సభ మొదటిరోజే ప్రతిపక్షాల గొంతు నొక్కాలని చూశారన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి గంటసేపు మాట్లాడారని ..తాము పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేవనెత్తితే ..స్పీకర్ తమవైపు చూడటం లేదన్నారు. సిఎం మాట్లాడిన తర్వాత క్లారిఫికేషన్‌కు అవకాశం ఇస్తామని మూడు నిమిషాలు ఇచ్చి మూడు సార్లు మైక్ కట్ చేశారన్నారు. తమ తప్పులు ఎక్కడ ఎత్తిచూపుతారోనని ప్రతిపక్షాల గొంతు నొక్కే ప్రయత్నం అధికార పార్టీ చేస్తుందని ఆరోపించారు. అలాగే అమరవీరుల కుటుంబాలను బిఆర్‌ఎస్ ప్రభుత్వమే గౌరవించిందని అమరులకు నివాళిగా సచివాలయం ఎదుటే స్మారకాన్ని నిర్మించిన విషయాన్ని గుర్తుచేశారు. రాష్ట్ర సచివాలయంలో ఎవరు కూర్చున్నా ఎదుట స్మారకాన్ని చూసి ప్రతి నిమిషం అమరుల త్యాగాలు గుర్తుకు రావాలని భావించామన్నారు. కానిస్టేబుల్ కృష్ణయ్య కుమార్తెను దగ్గరికి తీసుకుని డాక్టర్‌ను చేసింది తమ ప్రభుత్వమే అన్నారు. ఆనాడు తెలంగాణ ఉద్యమాన్ని అడుగడుగునా వ్యతిరేకించిన రేవంత్‌రెడ్డి ఇవాళ ఉద్యమకారులపై ప్రేమ ఉన్నట్లు మాట్లాడుతున్నారని తెలంగాణ ఉద్యమకారులకు గురించి మాట్లాడే హక్కు ఈప్రభుత్వానికి లేదన్నారు. గత దశాబ్ద కాలంలో తెలంగాణలో వ్యవసాయ రంగం 6.59శాతం వృద్ధి సాధించి రెండోస్థానంలో నిలిచిందని నీతి అయోగ్ ఇచ్చిన నివేదికలో స్పష్టంగా ఉందని తమ ప్రభుత్వం వ్యవసాయం పై పెట్టిన దృష్టివల్లే ఈవృద్ధి సాధ్యమైందన్నాని హరీశ్‌రావు అన్నారు. వాస్తవాలు ఇలా ఉంటే సిఎం రేవంత్‌రెడ్డి అవాస్తవాలు మాట్లాడి సభను తప్పుదాని పట్టిస్తున్నారని ఆరోపించారు.

# ఆరు గ్యారెంటీలను వందరోజుల్లోనే అమలుపరుస్తాం

### డిప్యూటీ సిఎం, ఆర్థిక, ప్రణాళిక, ఇంధన శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క

**హైదరాబాద్ (రవీంద్రభారతి) డిసెంబరు 16, ప్రభాతవార్త :** గత శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తమ మ్యానిఫెస్టోలో ప్రకటించిన 6 గ్యారెంటీలను వందరోజుల్లోనే తప్పక అమలుపరిచి మాటనిలబెట్టుకుంటామని, శాసనసభ మొట్టమొదటి సమావేశం రోజునే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మహాలక్ష్మి పథకాన్ని ప్రారంభించడం, పేదవారు ఆరోగ్యవంతులుగా ఉండేందుకు రాజీవ్ ఆరోగ్యశ్రీని 10లక్షలకు పెంచి 2పథకాలు అమలుచేయడం జరిగిందని తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళిక, ఇంధనశాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. తమ ప్రభుత్వం గిరిజనులు ఎదుర్కొంటున్న అన్ని సమస్యలను తప్పక పరిష్కరిస్తామని భరోసానిచ్చారు.



మంత్రి డా. సీతక్కకు ఘనంగా ఆత్మీయ సత్కారం చేస్తున్న మల్లు భట్టి విక్రమార్క తదితర గిరిజన ఎమ్మెల్యేలు, తదితరులు

గిరిజన సంఘాల్లో, ఉద్యమాల్లో ప్రజల ఆశలు హక్కుల కోసం పోరాడిన యోధులకు, రాష్ట్రవ్యాప్తంగా కదిలివచ్చిన గిరిజనులందరికి, ముఖ్యంగా గిరిజనులంతా ఒక్కటేనన్న స్ఫూర్తినిస్తూ అన్నిసంఘాలు, తెగలు ఏకతాటిపైకొచ్చి ఆత్మీయ సమ్మేళనం పెట్టుకొని తమ ఎమ్మెల్యేలకు ఆత్మీయసత్కారం పెట్టినందుకు కాంగ్రెస్‌పార్టీ, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, మంత్రివర్గం తరఫున హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ ప్రభుత్వం తెలంగాణ ప్రజలందరిదీనని, పీడిత బడుగు బలహీన గిరిజన దళిత అణగారిన వర్గాల వారిది, నోరులేని వారందరి గొంతుగా నిలిచే ఇందిరమ్మ రాజ్యం, కాంగ్రెస్ ప్రభుత్వమని స్పష్టం చేశారు.రాష్ట్రంలో బడుగు బలహీన అణగారిని వర్గాల అభ్యున్నతికి పెద్దయెత్తున నిధులు కేటాయించడమే కాకుండా జీవితంలో మంచిమార్పు, స్థితిగతులు మార్పు, సంక్షేమ, అభ్యుదయ పలు ఉపాధి తదితర పథకాలు అమలుచేయడానికి సంపూర్ణ కృషిచేస్తామని, చివరిగా కాంగ్రెస్ పార్టీని దీవించి గెలిపించి అధికారంలోకి తీసుకొచ్చిన తెలంగాణ ప్రజల ఆశలను, నమ్మకాన్ని వమ్ముచేయకుండా అహర్నిశలు పనిచేస్తామని భట్టివిక్రమార్క హామీనిచ్చారు. తెలంగాణ గిరిజన ఉద్యోగ, ప్రజా, విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం రవీంద్రభారతి ప్రధాన మందిరంలో గౌరవ మంత్రివర్యులు, గిరిజన ఎమ్మెల్యేల ఆత్మీయ సత్కారం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పార్టీలకు అతీతంగా ఇటీవలి తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో గెలుపొందిన గిరిజన ఎమ్మెల్యేలతో కలిసి తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమశాఖల మంత్రి డా. ధనసరి అనసూయ సీతక్కకు ఘనంగా ఆత్మీయ సత్కారం కావించి శుభాభినందనలు తెలిపారు.

# శాసనసభలో ఆకట్టుకున్న కూనంనేని ప్రసంగం

### కెసిఆర్ విజన్ ఉన్న నేత.. హక్కులు హరించినందుకే ఇంటికి

### ఆ తప్పులు కాంగ్రెస్ ప్రభుత్వం చేయరాదన్న కూనంనేని

**హైదరాబాద్, డిసెంబరు 16, ప్రభాతవార్త :** గవర్నర్ ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై జరిగిన చర్చలో పాల్గొన్న సిపిఐ సభ్యుడు కూనంనేని సాంబశివరావు సభ్యులను ఆకట్టుకునేలా ప్రసంగించారు. అదే సమయంలో బిఆర్ ఎస్ సభ్యుడు హరీశ్‌రావు ఆగ్రహానికి కూనంనేని గురయ్యారు. తన ప్రసంగంలో మాజీ సిఎం కేసీఆర్ విజన్ ఉన్న నాయకుడని ప్రశంసించారు. అయితే ఆయన కొన్ని తప్పులు చేయడం వల్ల ఓడిపోయారని చెప్పారు. ఎమ్మెల్యేల కొనుగోలు చేయడం మొదటి తప్పని, అదే విధంగా ప్రజల హక్కులను హరించడం రెండో తప్పని, ధర్నాలు చేసేందుకు కూడా వీలు కల్పించకపోవడం ఇంకోతప్పని ఆరోపించారు. అదే విధంగా దళిత సిఎం, మూడెకరాల భూమితో పాటు ఇంటికో ఉద్యోగం ఇస్తానని ఇవ్వకుండా మోసం చేశారని ఆరోపించారు.

ఈ సందర్భంగా హరీశ్‌రావు జోక్యం చేసుకుని కూనంనేని వ్యాఖ్యలపై అభ్యంతరం చెప్పారు. తాము ఇంటికో ఉద్యోగం ఇస్తామని ఎక్కడ చెప్పాలని ప్రశ్నించారు. అసలు తాము ఆ హామీ ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అకారణంగా విమర్శలు చేయొద్దని కోరారు. ఆ తర్వాత కూనంనేని చర్చను కొనసాగించారు. ప్రధాన ప్రతిపక్ష పార్టీగా బిఆర్‌ఎస్ నిర్మాణాత్మక పాత్ర పోషించాలని, తాను విమర్శలు చేయడం లేదని సూచించారు.

ఈ దశలో మరోమారు హరీశ్‌రావు అభ్యంతరం చెప్పేందుకు ప్రయత్నించగా, మా వాయిస్ అణచివేసేందుకు ప్రయత్నిస్తారా ప్రయత్నించండి....మీతో అదే సమస్య మమ్మల్నేం చేయలేరు...బయటికి పొమ్మంటే పోతాం.., హరీశ్‌రావు తనను బెదరించలేరని కూనంనేని ధీటుగా బదులిచ్చారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ జోక్యం చేసుకుని సభ్యుడు మాట్లాడిన తర్వాత మాట్లాడాలని హరీశ్‌రావుకు సూచించారు.

# 'సలార్' తొలి టిక్కెట్ కొనుగోలు చేసిన రాజమౌళి

ప్రభాస్ మోస్ట్ అవైటెడ్ పాన్ఇండియా మూవీ సలార్-సీజ్‌ఫైర్.. విడుదల తేదీ సమీపిస్తున్న కొద్దీ అంచనాలు పెరిగిపోతున్నాయి.. ప్రశాంత్‌నీల్ దర్శకత్వం వహించారు.. డొమస్టిక్, ఓవర్సీస్ ప్రాంతాల్లో గ్రౌండ్‌బ్రేకింగ్ కలెక్షన్లు సాధించటానికి సిద్ధంగా ఉంది.. ప్రభాస్‌తో బిగ్గెస్ట్ బ్లాక్‌బస్టర్




బాహుబలిని అందించిన దర్శకుడు రాజమౌళి ఈచిత్రం ఫస్ట్ టిక్కెట్‌ను కొనుగోలు చేశారు. నైజాంలో సినిమాను విడుదల చేస్తున్న మైత్రీ మూవీ మేకర్స్ ఈ ఫొటోను షేర్ చేసింది..ఫొటోలో రాజమౌళితోపాటు ప్రభాస్, పృధ్వీరాజ్ సుకుమారన్,ప్రశాంత్ నీల్, మైత్రీ నవీన్, హోంబలే ఫిలిమ్స్ విజయ్ కిరంగదూర్ ఉన్నారు.. హైదరాబాద్ సంధ్య 70ఎంఎం ఉదయం 7 గంటల ఆట టిక్కెట్‌ను రాజమౌళి కొనుగోలు చేశారు. శ్రుతిహాసన్, జగపతిబాబు ముఖ్యపాత్రల్లో నటిస్తున్నారు.


# మాస్ మహారాజా మూవీలోకి క్లాస్ మహారాణి ...



మాస్ మహారాజా రవితేజ, బ్లాక్‌బస్టర్ దర్శకుడు హరీష్‌శంకర్ అప్‌కమింగ్ సినిమాలోకి క్లాస్ మహారాణి వచ్చారు.. ఈ మ్యూజికల్ మాస్ కాంబోలో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు.. ఈచిత్రానికి వివేక్ కూచిభొట్ల సహనిర్మాత.. ఈచిత్రం లో భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తోంది.. ఈచిత్రంలో ఆమె టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇవ్వబోతోంది.. మేకర్స్ రిలీజ్ చేసిన క్యారెక్టర్ ఇంట్రడక్షన్ పోస్టర్‌లో భాగ్యశ్రీ చాలా గ్లామరస్‌గా కన్పించింది.. చీరలో చాలా క్లాసీగా అందంగా కన్పించింది.. హరీష్ శంకర్ హీరోయిన్స్‌ను అద్భుతంగా చూపిస్తారు.. రవితేజ భాగ్యశ్రీల క్లాస్, మాస్ కాంబినేసన్ ప్రేక్షకులను అలరించబోతోంది.. రవితేజ హరీష్ శంకర్ ముచ్చటగా మూడోసారి కలిసి చేస్తున్న చిత్రం కావటంతో అభిమానుల్లో ట్రేడ్‌లోనూ క్రేజ్ ఉంది.. మరిన్ని వివరాలు త్వరలో తెలియజేస్తామన్నారు.

# 'ఫైటర్' మూవీ నుంచి 'షేర్ కుల్ గయ' సాంగ్

బాలీవుడ్ స్టార్ యాక్టర్ హృతిక్ రోషన్ హీరోగా దీపికాపదుకొనే హీరోయిన్‌గా దర్శకుడు సిద్ధార్థ్ ఆనంద్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రంఫైటర్. ఏరియల్ యాక్షన్ డ్రామాగా రూపొందుతోంది.. ప్రారంభం నాటి నుంచి అందరిలో భారీ అంచనాలు ఏర్పడ్డాయి.. వయాకామ్ 18



స్టూడియోస్, మార్‌ఫ్లిక్స్ సంస్థలపై మమతా ఆనంద్, రామనన చిట్, అంకు పాండే గ్రాండ్‌గా నిర్మిస్తున్నారు. విశాల్‌శేఖర్ సంగీతం అందిస్తునాననరు. ఈమూవీలో అనిల్‌కపూర్, అక్షయ్ ఒబెరాయ్, సంజీదా షేక్ నటిస్తున్నారు.. ఈచిత్రం వచ్చే ఏడాది జనవరి 25న విడుదల కానుంది.. ఈచిత్రం షేర్ కుల్ గయ.. సాంగ్‌ను విడుదల చేశారు.. హృతిక్ రోషన్, దీపిక డాన్స్ మూమెంట్స్ అభిమానులను ఫిదా చేస్తున్నాయి.. భారీ అంచనాల మధ్య ఈచిత్రం వచ్చేఏడాదిలో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

# పాన్ఇండియా యాక్షన్‌డ్రామా నుంచి శ్రుతిహాసన్ క్యారెక్టర్ పోస్టర్

వరుస హిట్‌లతో పాన్ఇండియా ఫేమ్ సంపాదించిన అడివిశేష్, తన అప్‌కమింగ్ పాన్ఇండియా యాక్షన్‌డ్రామా శేష్ ఎక్స్ శ్రుతి కోసం హీరోయిన్‌శ్రుతిహాసన్‌తో జతకట్టనున్నారు. హిందీ, తెలుగు భాషల్లో తెరకెక్కుతోంది.. అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో సుప్రియ యార్లగడ్డ నిర్మిస్తున్నారు. అమెరికాలో పుట్టిపెరిగిన షానీల్ డియో దర్శకత్వం వహిస్తున్నారు.. ఈచిత్రం నుంచి శ్రుతిహాసన్ ఫస్ట్ గ్లింప్స్‌ను శనివారం విడుదల చేశారు.. ఆ క్యారెక్టర్‌ను స్వయంగా పరిచయం చేసిన అడివి శేష్ క్యారెక్టర్ పోస్టర్ తర్వాత ఈ కొత్త పోస్టర్ మూవీ రెండో విజువల్ ఎస్సెట్‌గా నిలిచింది.. తాజా పోస్టర్‌లో శ్రుతిహాసన్ తన కళ్లలో కోపం, ఆవేశాన్ని వ్యక్తంచేస్తూ కన్పించింది. ఇంటెన్స్, ఎమోషన్స్‌తో ప్రేక్షకులను ఆకర్షిస్తోంది.. టైటిల్‌ను డిసెంబర్ 18న అనౌన్స్‌చేస్తాని మేకర్స్ తెలిపారు. అడివి శేష్ తన ఇన్‌స్టాగ్రామ్‌లో పేజీలో శ్రుతిహాసన్ పోస్టర్‌ను పంచుకున్నారు. ఆమె కళ్లల్లో కోపాన్ని చూడండి... అంటూ కామెంట్ పెట్టారు. సునీల్ నారంగ్ సహనిర్మాత.. మరిన్ని వివరాలను త్వరలో తెలియజేస్తామని అన్నారు.






లేటెస్ట్ ఫొటో షూట్: కోమలీ ప్రసాద్

# అలాంటి .. పట్టింపులు లేవు

**హీరో అడివి శేష్ తాజాగా గూఢచారి2. అన్నపూర్ణ స్టూడియోస్ నిర్మిస్తున్న శేష్‌ఎక్స్ శ్రుతి లాంటి మరో రెండు బిగ్గెస్ట్ పాన్ఇండియా చిత్రాలతో ప్రేక్షకులను అలరించటానికి సిద్ధమవుతున్నారు.. ఆదివారం అడివి శేష్ పుట్టినరోజు, ఈసందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు.**

**2023 ఎలా గడిచింది?**

2023 మొత్తం ప్రిపరేషన్‌లోనే గడిచింది.. గూఢచారి 2తోపాటు నేను, శ్రుతిభాసన్ కలిసి చేసునతన్న సినిమాకు రైటింగ్, ప్రిపరేషన్ చాలా వర్క్‌చేశాం.

**మీ నుంచి ఈ ఏడాదిలో ఒక్క సినిమా కూడ రాలేదనే ఫీలింగ్ ఉందా?**

అలాంటి పట్టింపులేమీ లేవు.. ఫేస్ బౌలర్స్ అందరికీ ఒకే స్పీడ్ ఉండదు..కదా.. (నవ్వుతూ) . ప్రతిమనిషి వాళ్లకి వాళ్ల స్పీడ్ ఉంటుంది..చేసింది బాగుండాలి... అదే ముఖ్యం.. అయితే మేజర్, హిట్2 బ్యాక్‌టు బ్యాక్ వచ్చినట్టు నెక్స్ట్ ఇయర్ ఇపుడు చేస్తున్నరెండు సినిమాలు బ్యాక్‌టు బ్యాక్ వస్తాయి.

**మీ ప్రయాణం ఎక్కడి వరకూ వచ్చిందనేది ఆలోచిస్తుంటారా?**

జర్నీ ఎక్కడి వరకూ వచినచందనే దానిక కంటే ఆ జర్నీని ఎంత ఆనందిస్తున్నామనేది ముఖ్యం.. చాలా కాలలం ఇది చేయాలి... అది చేయాలనే పరుగులోనే ఉండిపోయాను... దీంతో జ్ఞాపకాలు ఉండేవి కాదు.. దీన్ని ఆస్వాదించే సమయం ఉండేది కాదు.. ఇపుడు అనుభూతి చెందాలని కోరుకుంటున్నాను. అందుకే దీనిపై ఎక్కువ ఒత్తిడి తీసుకోను.



**ఇకపై మీ సినిమాలన్నీ హిందీలో కచ్చితంగా ఉంటాయా?**

అది సినిమా కథను బట్టి ఉంటుంది. జీ2 చాలా మ్యాసివ్ ఫిల్మ్.. ఐదుదేశాల్లో జరిగే కథ.. ఆ స్కేల్ స్పాన్‌కి హిందీ ఆడియెన్స్‌కు కచ్చితంగా నచ్చుతుందనే నమ్మకం ఉంది.. శ్రుతిహాసన్‌తో చేసునతన్న సినిమా ప్రోపర్‌గా హిందీ, తెలుగు రెండు భాషల్లో సెపరేట్‌గా షూట్ చేస్తున్నాం.. కల్చర్ ప్రకారం ప్రతి సీన్ ట్రీట్‌మెంట్ కూడ డిఫరెంట్‌గా ఉంటుంది.. నటీనటుల ఎంపికలో కూడ చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నాం.

**దర్శకత్వంలో మీ ఇన్‌వాల్వ్‌మెంట్ ఏ మేరకు ఉంటుంది?**

నేను గుడ్ యాక్టర్, గ్రేట్ రైటర్,, బ్యాడ్ డైరెక్టర్ అని ఫీలవుతా(నవ్వుతూ)... దర్శకుడికి చాలా ఓర్పు కావాలి... నేను ప్రతిది మనసుతో ఆలోచిసానతను. అది నటుడిగా చేయాల్సిన పని.. కానీ దర్శకుడు మెదడుతో ఆలోచించారు. అదొక డిఫరెంట్ స్కిల్ సెట్.. నేను యాక్టింగ్ రైటింగ్ ప్రిపేర్ చేస్తాను.. నేను రాసే కథలు కూడ కేవలం నా కోసమే.. ఇపుడు చేస్తున్న రెండు సినిమాల తర్వాత కేవలం నటుడిగానే మరో రెండు చిత్రాలు చేయబోతున్నాను.

**శ్రుతిహాసన్‌తో చేస్తున్న సినిమా ఎలా ఉండబోతుంది?**

వెరీ ఇంటెన్స్ యాక్షన్ లవ్‌స్టోరీ... హైలీ ఎమోషనల్ యాంగ్రీ ఫిల్మ్.. చాలా న్యూ జోనర్ ఫిల్మ్

**ఈచిత్రంలో షానీల్ ఇయో దర్శకుడిగా పరిచయం చేయాలనే ఆలోచన మీదేనా?**

క్షణం షూటింగ్ జరుగుతున్నపుడు ఒక షార్ట్‌ఫిల్మ్ చూపించాడు.. అది ఆల్‌రెడీ కేన్స్ ఫిల్మ్‌ఫెస్టివల్‌లో ఎంపికైందని కూల్‌గా చెప్పాడు.. తనలో అంత ప్రతిభ ఉందా అని సర్‌ప్రైజ్ అయ్యాను.. తన లక్ష్యమే దర్శకత్వమని చెప్పాడు.. అప్పటి నుంచే తనని దర్శకుడిగా పరిచయం చేయాలని ఫిక్స్ అయ్యాను.

# వసంత్ రవి ద్విభాషా చిత్రం టైటిల్ 'ఇంద్ర'



వసంత్ రవి హీరోగా జెఎస్ఎం పిక్చర్స్ , ఎంపరర్ ఎంటర్‌టైన్‌మెంట్ సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రానికి ఇంద్ర టైటిల్‌ను ఖారారు చేశారు. తెలుగు, తమిళ, భాషల్లో రూపొందుతోంది.. సస్పెన్స్ థ్రిల్లర్‌గా రూపొందుతోంది.. ఈ చిత్రాన్ని జెఎస్ఎం పిక్చర్స్ ఏఆర్ జాఫర్ సాదిక్, ఎంపరర్ ఎంటర్‌టైన్‌మెంట్ ఇర్ఫాన్ మాలిక్‌తో కలిసి నిర్మిస్తున్నారు.. శబరీష్ నందా ఈచిత్రం ద్వారా దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. మెహ్రీన్ ఫిర్జాదా హీరోయిన్. అవి కా సురేంద్రన్, సునీల్, కల్యాణ్ మాస్టర్ ముఖ్యపాత్రల్లో కన్పించబోతున్నారు.

# 'కింగ్' నాగార్జునచే 'హనీమూన్ ఎక్స్‌ప్రెస్' పోస్టర్ రిలీజ్

ఎన్ఆర్ఐ ఎంటర్‌టైన్‌మెంట్స్ సమర్పణలో న్యూరీల్ ఇండియా ఎంటర్‌టైన్‌మెంట్స్ ప్రై.లి. పతాకంపై చైతన్యరావు, హెబ్బాపటేల్ హీరోహీరోయిన్లుఆ నటించిన చిత్రం హనీమూన్ ఎక్స్‌ప్రెస్... తనికెళ్ల భరణి, సుహాసిని ముఖ్యపాత్రల్లో నటిస్తున్నారు. కళ్యాణి మాలిక్ సంగీతం అందించారు.. కెకెఆర్, బాలరాజ్ సంయుక్తంగా నిర్మించారు.. బిగ్‌బాస్ సెట్‌లో కింగ్ రూమ్‌లో





ఈచిత్రం మొదటి పోస్టర్‌ను నాగార్జున చేతులమీదుగా విడుదల చేశారు. నాగా ర్జున మాట్లాడుతూ, దర్శకుడు బాల నాకు సుపరిచితుడు అని అన్నారు. మా విద్యా ర్థులకు ఈచిత్రంలో అవకాశాలు ఇచ్చాడన్నారు. ఈచిత్ర కథ వినోదాత్మకంగా సమాజానికి చక్కటి సందేశం కలిగి ఉందన్నారు.. కళ్యాణి మాలిక్ సంగీతం బాగుందన్నారు. తప్పకుండా విజయం సాధించాలని అన్నారు. దర్శకుడు మాట్లాడుతూ, నేను లాస్‌ఏంజిల్స్‌లో ఉంటూ,, హాలీవుడ్ చిత్రాలకు పనిచేశానని తెలిపారు. కానీ తెలుగుసినిమా చేయాలని అనేది నా కల అన్నారు.. అక్కినేని అమల గారి ప్రోద్భలంతో ఇండియాకు వచ్చి నాగార్జున, అమలగారి ప్రోత్సాహంతోనే టాలీవుడ్‌లోకి రావటం జరిగిందాన్నరు.. ఈచిత్రం రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతోందని తెలిపారు. హెబ్బాపటేల్ అద్భుతంగా నటించారని అన్నారు. యూత్‌కు నచ్చేఅంశాలన్నీ ఉంటాయన్నారు.త్వరలో రిలీజ్ వివరాలను తెలియజేస్తామన్నారు.

# 'మాయవన్'లో నీల్ నితిష్ ముఖేష్

హీరో సందీప్‌కిషన్, దర్శకుడు సివి కుమార్ కాంబినేషన్‌లో వచ్చిన సెన్సేషనల్ హిట్ ప్రాజెక్టు జెడ్,మాయవన్‌లో తర్వాత రెండో భాగం కోసం రెండోసారి చేతులు కలిపారు.. మాయవన్ అనే టైటిల్‌తో రూపొందుతోది.. ఈ సీక్వెల్‌ను ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు.. సైన్స్‌ఫిక్షన్ యాక్షన్ థ్రిల్లర్ నేపథ్యంలో రూపొందే ఈచిత్రాన్ని ప్యాక్డ్ పాత్రలను



పోషించటానికి కొత్తగా మేకోవర్ అవుతున్నారు.. నీల్ తన పాత్ర కోసం తన డిక్షన్‌పై వర్క్‌చేస్తున్నారు. బరువు కూడ తగ్గుతారు. మాయావన్‌లో సందీప్ కిషన్ సరసన ఆకాంక్ష రంజన్ కపూర్ హీరోయిన్‌గా నటిస్తోంది.. పలు ఓటిటి సిరీస్‌లో నటించిన ఆమె మాయావన్‌తో వెండితెరకు పరిచయం కాబోతోంది.. సంతోష్ నారాయణన్ సంగీతం అందిస్తున్నారు

# నెలాఖరుకు 'ఉమాపతి' ట్రైలర్

గ్రామీణ ప్రేమ కథా చిత్రాలకు ఆడియెన్స్ సపోర్ట్ ఎపుడూ ఉంటుంది.. ఇపుడు అలాంటి ఓ కథతో ఉమాపతి అనే చిత్రంరాబోతోంది.. ఈసినిమాలో అనురాగ్ హీరోగా నటిస్తున్నారు.. చిన్నారి పెళ్లికూతురు ఫేమ్ అవికాగోర్ హీరోయిన్‌గా నటిస్తోంది.. క్రిషి క్రియేషన్స్ బ్యానర్‌పై కే.కోటేశ్వరరావు నిర్మిస్తున్నారు. సత్య ద్వారంపూడి దర్శకత్వం వహిస్తునాననరు. ఇప్పటిఏ ఈ చిత్రం నుంచి విడుదలైన పోస్టర్లు, పాటలకు, టీజర్‌కు మంచి స్పందన వచ్చింది.. తాజాగా



ట్రైలర్‌ను విడుదల చేశారు. అందమైన గ్రామీణ వాతావరణం, ఊళ్లో రకరకాల మనస్థత్వాలున్న మనుషులు, అల్లరి చిల్లరగా తిరిగే హీరో, రెండు ఊళ్లమధ్య గొడవలు ఉన్నట్టు ..ఆ గొడవలే హీరో, హీరోయిన్ల ప్రేమకు అడ్డంకిగా మారేట్టు చూపించినసీన్లు బాగున్నాయి.. ట్రైలర్‌లోసహజత్వం కన్పిస్తోంది.. విజువల్స్ ఎంతో అద్భుతంగా ఉన్నాయి. ఆర్ఆర్ చక్కగాఉంది.. కుటుంబ సమేతంగా చూడదగ్గ వినోదాత్మక చిత్రంగా తెరకెక్కిస్తున్నట్టు ట్రైలర్‌ను చూస్తే తెలుస్తోంది.. శక్తికాంత్ కార్తీక్ సంగీతం అందిస్తునాననరు.. ఈచిత్రం డిసెంబర్ 29న విడుదల కానుంది.

# 'మంగళప్రదమైన ధనుర్మాసం'



నీళాదేవి వక్షః స్థలం మీద నిద్రించుచున్న శ్రీకృష్ణపరమాత్మను శ్రీగోదాదేవి (ఆండాళ్ తల్లి) నిదుర లేపింది. అనగా మేల్కొల్పిందన్నమాట! పారమార్థిక సంపదతో (108) ఉపనిషత్తుల సారాన్ని తిరుప్పావై పాశు రాలతో నేర్పింది. రోజుకొక్క పాశురం చొప్పున 30 రోజులు 30 పాశురాలను గానం చేసింది. తాను ధరించి భరింపచేసిన పుష్పమాలికతో ఆనందకిశోరుణ్ణి కట్టివేసి భక్తి తత్వాన్ని అనుభవింపచేసింది. అట ువంటి ఆండాళ్ తల్లికి (గోదాదేవి) నమస్కారములు!

మన భారతీయ సంప్రదాయంలో పండుగలకు చాలా పెద్దపీట వేశారనే చెప్పాలి. మనమంతా తరచూ ఏదో ఒక పండుగని చేసుకుంటూ ఇల్లు వాకిళ్లు, ఊరు వాడా పండుగ వాతావరణంతో కళకళడుతుంటుంది. ఈ పండుగలు మానవ జీవితానికి ఆనందాన్ని, సంతోషాన్ని పంచుతూ అందరూ వసుదైక కుటుంబంలోని వ్యక్తుల లాగా ఒకచోట చేరి మధురమైన తీపి జ్ఞాపకాన్ని పంచుకుంటాము. ఈ పండుగల సందర్భంగా స్నేహానికి, ప్రేమ, ఆప్యాయతలకి ప్రతీకలుగా చెప్పుకోవచ్చు. మనం జరుపుకునే ఈ పండుగలు అన్నింటిని అలాగే కొన్ని మాసాల్లో వచ్చే పండుగలకు భక్తులు ఎంతో నిష్ఠతో భక్తిశ్రద్ధలతో పూజలు చేస్తారు. అలాంటి విశిష్టమైన మాసాలు శ్రావణమాసం కార్తీక మాసం, మాఘమాసం చాలామంది ఈ మాసాలకే ఎక్కువ ప్రాధాన్యత ఉంది అనుకుంటారు. కానీ కార్తీక మాసం తర్వాత వచ్చే మార్గశిర మాసంలో ప్రారంభమయ్యే ధనుర్మాసానికి కూడా ఆధ్యాత్మిక ప్రాధాన్యత ఉంది. ఈ మాసం శ్రీమహావిష్ణువుకు ఎంతో ప్రీతికరమైన మాసం. 12 మాసాల్లో కనిపించని మాసం విశిష్టమైన మాసం ధనుర్మాసం. మార్గశిరం పుష్యమాసాలతో కలిసి అంతర్లీనమై వచ్చే ఈ ధనుర్మాసానికి ఎంతో ప్రాశస్త్యం ఉంది. లక్ష్మీదేవికి - శ్రీ మహావిష్ణువుకి అత్యంత ప్రీతికరం ఈ మాసం. ఈ మాసంలో ఏ పుణ్యకార్యం చేసిన అధికమైన ఫలం లభిస్తుంది. ధనుర్మాసంప్రారంభం కాగానే సంక్రాంతి పండగ నెల కూడా ప్రారంభమవుతుంది. ఈ మాసం నుంచి రకరకాల రంగవల్లులు తీర్చిదిద్దుతాము. గొబ్బిళ్ళు పెడతాము. గోపూజ చేస్తాము. హరిదాసులు రావడం మొదలుపెడతారు. ఆపై గంగిరెద్దులు ఆడించే వాళ్ళు కూడా వస్తారు. ఇంకా ఈ నెలరోజులు విష్ణు కథా గానం చేస్తారు. ఈ ధనుసంక్రమణంలో ధనస్సుకి సంబంధించిన ప్రత్యేక కార్యక్రమాలు మాత్రమే చేస్తారు. భూప్రీత్యర్థం, బలిప్రీత్యర్థం, విష్ణు ప్రీత్యర్థం, సూర్యునికి ప్రీత్యర్థం.. ఇలా భగవంతుని ప్రీతకరమైనవన్నీ చేస్తాము. కానీ సాధారణ శుభ కార్యలైన వివాహ శుభకార్యాలు, గృహప్రవేశాలు, కొత్తపనులు, కొత్త వస్తువులు కొనడం, వాడడం లాంటివి చేయ్యరు.

సాధారణంగా ధనుర్మాసం చాంద్రమానాన్ని అనుసరించి డిసెంబరు 16లేదా 17వ తేదీన వస్తుంది. ధనుర్మాసం అనగానే పాత్ర కాలంలోనే ఆలయాలన్ని తెరుచుకుంటాయి. అంటే బ్రహ్మీ ముహూర్తంలో ఆలయాలు అన్నింటి ముందు రకరకాల రంగవల్లులతో తీర్చి దిద్దుతారు. సూర్యోదయానికి ముందే అర్చనలు కూడా పూర్తి చేస్తారు. దీనికి ప్రత్యేకత రావడానికి గల కారణాలు తెలుసుకుందాం. గోదాదేవి సీతాదేవిలాగా 'అయోనిజ' ఆమె తులసి వనంలో దొరికింది. శ్రీరంగానికి దగ్గరలో ఉన్న శ్రీ విల్లిపుత్తూర్ అనే గ్రామంలో వటపత్ర సాయికి ఒక దేవాలయం ఉంది. ఆ దేవాలయానికి దగ్గరలో ఒక పెద్ద తులసి వనం ఉంది. విష్ణు చిత్తులనే ఒక అళ్వారు ఉండేవారు. ఇక్కడ 12 మంది



ఆళ్వారులు విష్ణు సేవకులు. ఈ 12 మందిలో ప్రథములు విష్ణు చిత్తులవారు వీరికి పిల్లలు లేరు. వీరు స్వామి వారికి పూజ చేసే క్రమంలో ప్రతినిత్యం తులసి వనం నుంచి పూలు కోసి తీసుకువెళ్లేవారు. ఇలా తీసుకువెళ్లే క్రమంలో తులసిచెట్టు మొదట్లో ఒక పాప దొరికింది. ఆమె సంపంగి పువ్వుల దండలాగా ఉంది. తండ్రి ఆమెకు 'కోదై' అని పేరు పెట్టారు. తమిళంలో కోదై అంటే 'దండ' అని అర్థం. ఆ 'కోదై' కాస్త కాలక్రమంలో 'గోదా' అయింది. ఈ పాపని తీసుకుని అల్లారు ముద్దుగా పెంచుకుంటూనే నిత్యం విష్ణు సేవ, విష్ణు ప్రార్థన, విష్ణు కథామృత శ్రవణం చేసేవారు. నిత్య తండ్రి చేసే పూజా విధానం వింటూ మనసుకి ఆకళింపు చేసుకుని కృష్ణ రూపాన్ని ధ్యానిస్తూ ఉండేది. ఆమె పెరిగి పెద్దయ్యాక తానే స్వయంగా దండలు కట్టేది. ఈమె ఒకరోజు మా కట్టి ఆ మాలని ఆసక్తితో తన మెడలో వేసుకుని బావి దగ్గరికి వెళ్లి బావిలో తన ప్రతిబింబాన్ని చూసుకునేది ఆమె ఇలా వేసుకున్నదండనే స్వామి వారికి సమర్పించేవారు తండ్రి. ఇది అర్చకులు చూసి ఇలాంటి దండలు తేవద్దని హెచ్చరించారు. కూతురు చేస్తున్న పనికి తండ్రి బాధపడ్డారు ఒకరోజు స్వామి వారు విష్ణు చిత్తుల వారికి కలలో కనబడి ఆమె మెడలో వేసుకున్న దండే కావాలని చెప్పారు. ఈ క్రమంలో కూతురికి వివాహం చేయాలని అనుకొని కూతురికి చెప్పారు. కానీ గోదాదేవిని శ్రీరంగంలో ఉండే రంగనాథ స్వరూపం బాగా ఆకర్షించింది. ఆస్వామినే వివాహం చేసుకుంటానని తండ్రికి చెప్పింది. తండ్రి కాదనేటప్పుడు గోపికలు చేసిన కాత్యాయిని వ్రతాన్ని ఆచరించింది. ఈమె ఈ ధనుర్మాసం నెలరోజులు ప్రాతఃకాలానికి ముందే నిద్రలేచి స్నామాచరించి శ్రీ రంగానథుణ్ణి మేలుకొలపడానికి అనేక భక్తి గీతాలను ఎంత శ్రావ్యంగా గానం చేసింది. ఇలా గానం చేసిన వాటినే తమిళ మరియు ద్రవిడ భాషలో 'పాశురము' అంటారు. ఇలా 30 రోజులు 30 పాశురాలు గానం చేస్తుంది. నెలరోజులు తిరుప్పావై వ్రతం చేసింది. ఇలా ఆమె పాసురాల్ని గానం చేస్తు ఆమె అర్చించిన ఆకు కుసుమాలనే ప్రతిరోజు ఒక్కొక్క పువ్వు చొప్పున మళ్లీ విష్ణుమూర్తికి సమర్పించే విధానమే తిరుప్పావై, అంటే తిరువ్రతం అంటారు. దీనిని శ్రీ వ్రతం, ధనుర్మాస వ్రతం, కాత్యాయని వ్రతం, మార్గాళి వ్రతం అని ఇలా ఎన్నో పేర్లతో పిలుస్తారు.

ఇలా ఆమె గానామృతంకి భక్తికి మెచ్చి శ్రీమహావిష్ణువు శ్రీరంగనాథుని రూపంలో వచ్చి గోదాదేవిని వివాహం చేసుకున్నారు. ఆపై గోదాదేవిని తనలో ఐక్యం చేసుకున్నారు కావున ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో ధనుర్మాసం నెల రోజులు లేదా మనికి కుదిరినన్ని రోజు సూర్యోదయానికి ముందే గోదాదేవి వ్రతమాచరించి కట్టె పొంగలి, పరమాన్నం, దద్దోజనం, అప్పాలు, చక్కెరపొంగలి, గుగ్గిళ్లు, పులిహోర పప్పుల పరమాన్నం ఇలా వీటిలో ఏదో ఒక వంటకాన్ని నివేదన చేసి ప్రతినిత్యం తులసి దళాలు లేదా బిల్వ పత్రాలతో అమ్మవారిని స్వామీ వారిని పూజిస్తే భగవదనుగ్రహం కలిగి చక్కని ఫలితాలు లభిస్తాయి ఫ్రెండ్స్ అందరికీ ధనుర్మాస ప్రారంభ శుభాకాంక్షలు.

- పింగళి భాగ్యలక్ష్మి..

# 1వ పాశురం




**మార్‌గత్తి త్తిజ్గళ్ మదినిఱైన్ద నన్నాళాల్**
**నీరాడప్పోదువీర్, పోదుమినోనేరిఱ్ఱైయీర్**
**శీర్‌మల్‌గుం ఆయ్‌ప్పాడి శెల్వచ్చిఱుమీర్‌గాళ్**
**కూర్వేల్ కొడున్దొఱిలర్ నన్దగోపన్ కుమరన్**
**ఏరాన్దకణ్ణి, యశోదై యిళజ్జమ్**
**కార్‌మేనిచ్చెజ్గన్, కదిర్ మదియంపోల్ ముగత్తాన్**
**నారాయణనే,నమక్కేపఱై తరువాన్**
**పారోర్ పుగర్త్తి, ప్పడిన్దేలో రెమ్బావాయ్॥**

మార్గశిరమాసమిది, మంచి ముహూర్తమిది. శుక్లపక్షమి చంద్రుడుదయించే శుభముగాను, బల్లెమును చేబూని బహుజాగరూకుడై రక్షించునందుడు, నందగోపాలుని, అందాల కనులున్న అమ్మ యశోదకు, సింహము పిల్లంటి శ్రీకృష్ణుని, సూర్యచంద్రుల వంటి చూపున్న వాని నీలిమేఘము బోలు మేనున్న వాని, దేదీప్యమానమై వెలుగు మోము వాని, "నమో నారాయణా"నీవే మా దిక్కంచు, దీక్షతో సేవించి దీవెనలను పొంద సిరులొలుకు రేపల్లె శ్రీలక్ష్మలారా! జ్ఞానమనెడు జలముతో స్నానమాడ రండి లోకులందరు మెచ్చ, లోకములు మెచ్చ.


**భావము:** మార్గశిరమాసము. వెన్నెలతో నిండిన మంచిరోజు. మార్గశిరస్నానము చేయుగోరు అందమైన ఆభరణములు గల, ఐశ్వర్యము నిండిన వ్రేపల్లెలో నివసించు, సకల సంపదలుగల బాలికలారా, రండు ఎవరిని అర్థించని మనము నారాయణుని అర్థించి 'పఱ'యను సాధనమును పొందుదము. అదియే మన వ్రతము. ఈ వ్రతము శ్రద్ధతో చేయుదము. అందరు మనలను పొగడుదురు. మన ఇష్టదైవము కృష్ణుడు, నందగోపాలుడు, వేలాయుధముతో యశోదాదేవి బాలసింహము అయిన కృష్ణుడిని కాపాడు తున్నాడు. నల్లని శరీరముగల, సౌందర్యముతో నిండిన కన్నులు గల, సూర్యచంద్రుని ముఖము గల, ఎర్రని నేత్రములు గల, తాపమును పోగొట్టగల, మన ఇష్టదైవము అయిన కృష్ణుడిని ప్రార్థించి 'పఱ'యను సాధనమును అడుగుదాం రండు అని అండాళ్ తల్లి గోపికలను ఆహ్వానిస్తున్నది.

**ఫలం:** కాలం కలిసిరావటానికి. ❒

# చలికాలం చిక్కులా !

**కాలాన్ని బట్టి చర్మం తీరూ మారుతుంది. ఈ కాలంలో పొడారడం, పగుళ్లు రావడం వంటి ఇబ్బందులెన్నో! వీటి నుంచి ఈ చిట్కాలతో ఉపశమనం పొందొచ్చు. అదెలాగంటే...**

ఈ కాలంలో మాయిశ్చరైజర్ ఆధారిత ఉత్పత్తులనే వాడాలి. ముఖ్యంగా అవి చర్మం లోకి త్వరగా ఇంకి, పోష కాలం దించేవై ఉండాలి. స్నానం చేశాక తేమ



ఉన్న ప్పుడే ఈ క్రీము రాసు కోవాలి. ముఖం కడిగి ప్రతిసారీ, ముఖ్యంగా రాత్రి నిద్రపోయే ముందూ తప్పనిసరిగా రాయడం అలవరుచుకుంటేనే తాజాగా, తేమగా కనిపించొచ్చు.

**బ్యాక్టీరియాకు దూరం...** రోజులో ఒక్కసారి మాత్రమే సన్‌స్క్రీన్ రాస్తే సరిపోతుందనుకోవద్దు. కనీసం రెండు మూడు సార్లైనా దీన్ని రాసుకోవాలి. హైపర్ పిగ్మెంటేషన్ సమస్య ఉన్నవారు అస్సలు అశ్రద్ధ చేకూడదు. ఈ సీజన్‌లో హైలురోనిక్ యాసిడ్ ఉన్న మాయిశ్చరైజర్‌ను వినియోగిస్తే చర్మం పగుళ్లు రాకుండా మృదువుగా ఉంటుంది. ఉదయం ఈ యాసిడ్ బేస్డ్ క్రీంను తేలికనదాన్ని ఎంచుకొని, రాత్రి నిద్రకు ముందు చిక్కని (హెవియర్) మాయిశ్చరైజర్‌ను వినియోగిస్తే మంచిది. అలాగే క్రీం లేదా మాయిశ్చరైజర్లను గాజుసీసాల నుంచి వేళ్లతో తీయకుండా చెక్క చెంచా వినియోగించాలి. లేదా మాయిశ్చరైజర్లను గాజుసీసాల నుంచి వేళ్లతో తీయకుండా చెక్క చెంచా వినియోగించాలి. లేదా చేతులను శుభ్రపరుచుకొని క్రీం తీసుకోవాలి. లేదంటే వేళ్లకున్న బ్యాక్టీరియా.. క్రీం లోపలికి చేరే ప్రమాదం ఉంది. తర్వాత దీన్ని వాడినప్పుడు అది చర్మంపైకి చేరి అనారోగ్యాలకు కారణం కావొచ్చు.

**డీహైడ్రేషన్ రానివ్వొద్దు...** శీతాకాలంలో చాలామంది చలిగా ఉందనో, దాహం వేయడం లేదనో నీళ్లను తాగరు. మీరూ ఇలా చేస్తున్నారా? వద్దు. ఇది డీహైడ్రేషన్‌కు దారితీసి చర్మం పెళుసుబారేలా చేస్తుంది. పగుళ్లూ వస్తాయి. దీంతోపాటు రోజు నిద్రపోయే ముందు మేకప్ తొలగించి ముఖం శుభ్రపరచాలి. లేదంటే చర్మకణాల పనితీరు మందగిస్తుంది. అందులోని రసాయనాలు ముఖంపై ముడతల్లోకి ఇంకి చర్మం సంబంధిత సమస్యలను తెస్తాయి. ❒

# పెళ్లికి లేటాయెనా?

పై చదువులూ, ఉద్యోగంలో స్థిరత్వం అంటూ కొందరమ్మాయిలు పెళ్లిని వాయిదా వేస్తున్నారు. కుటుంబ జీవితం చాలని ఉద్యోగాన్ని పక్కన పెట్టేయడం ఎలా సరి కాదో, కెరియరే ముఖ్యమనుకుని పెళ్లిని నిర్లక్ష్యం చేయడమూ అంతే పొరపాటని మానసిక నిపుణులు హెచ్చరిస్తున్నారు. రెంటికీ ప్రాధాన్యత ఇవ్వాలి. తగిన వయసులోనే పెళ్లీ చేసుకోవాలి. లేదంటే అనర్థాలు తప్పవు అంటున్నారు. ఎందుకో కారణాలు కూడా చెబుతున్నారు.

- డిగ్రీ కాకుండానే సంబంధాలు వచ్చాయి కదాని తొందరపడి ఏదో ఒకటి ఎంచుకోవద్దు. కానీ భవిష్యత్తులో ఎలా ఉండాలి. ఏం చేయాలని కలలు కంటున్నారో, ఎలాంటి వ్యక్తి అయితే జీవితం సజావుగా, సంతోషంగా సాగుతుందో నిశితంగా ఆలోచించండి. అలాంటి వ్యక్తి మీకు తారసపడితే సరే లేదంటే మీ భావాలను అమ్మా నాన్నలకు చెప్పండి.
- పెళ్లికి ముందే ఇల్లూ, కెరియర్ గురించి చర్చించి, తగిన నిర్ణయం తీసుకోండి.
- పెళ్లికి పరిపక్వత అవసరమే. కానీ వయసు పెరిగేకొద్దీ అభిప్రాయాలు స్థిర పడతాయి. సర్దుబాటు గుణం సన్న గిల్లుతుంది. 'నేనింతే, నాకు తగ్గట్టుగా అవతలి వారు ఉండాలే కానీ నేను రాజీపడేది లేదు' అనిపిస్తుంది. అప్పుడిక పెళ్లి ఆనందానికి బదులు ఆందోళన మిగులుస్తుంది.
- స్వేచ్ఛ, స్వతంత్ర భావాలూ అలవాటయ్యాక భాగస్వామి కంటే కెరియరు, సొంత వ్యాపకాలు ముఖ్యమనిపిస్తాయి. దాంతో విభేదాలు తలెత్తే అవకాశముంది. సర్దుబాట్లు బానిసత్వంలా అనిపించి, తనకు నచ్చినట్లు యథేచ్ఛగా జీవించడం మేలనిపిస్తుంది. కానీ తాత్కాలికంగా ఆహా అనిపించే ఆ ఏకాంతం కొన్నాళ్లకి కారడవిలో చీకటిలా మారి ఒంటరితనంతో తల్లడిల్లేట్లు చేస్తుంది.
- సాధారణంగా స్త్రీలకు 40 తర్వాత శారీరక వాంఛలు తగ్గుముఖం పడతాయని అధ్యయనాలు చెబుతున్నాయి. అలాంటప్పుడు లేట్ మ్యారేజెస్ లో ఆలుమగల మధ్య సత్సంబంధాలు కొరవడి, అనురాగం బలపడదు.
- వయసుతోబాటు బాధ్యతలు, ప్రాధాన్యతలు మారి ఆలుమగల మధ్య అంతరాలు చోటుచేసుకుంటాయి. అప్పుడిక ప్రేమకి చోటెక్కడిది? ద్వేషం బయల్దేరుతుంది.



- మూడు పదులు దాటాక సంతానోత్పత్తి సామర్థ్యం తగ్గి పిల్లలు పుట్టే అవకాశాలు తక్కువవుతాయి. గర్భం ధరించినా ప్రసవం కష్టమవుతుంది. అన్నిటినీ మించి తగిన వయసులో పిల్లలు పుడితే వాళ్ల అల్లరిచేష్టలను భరించే ఓర్పూ సహనం ఆందోళన తప్పవు. ❒

# మొటిమలు తగ్గించే బొప్పాయి..



తియ్యతియ్యగా నోరూరించే బొప్పాయిలోని పోషకాలు ఆరోగ్యానికే కాదు అందానికీ మేలు చేస్తాయి. అదెలాగంటే..

- కప్పు బొప్పాయి గుజ్జుకి పాలల్లో నానబెట్టిన ఓట్స్‌ని జతచేసి కొద్ది తేనె కలపాలి. ఈ మిశ్రమాన్ని చర్మానికి రాసి మృదువుగా రుద్దాలి. రోజూ ఇలా చేస్తే చర్మానికి తేమ అంది నిగారింపు వస్తుంది.
- పావుకప్పు బొప్పాయి గుజ్జుకి కోడిగుడ్డులోని తెల్లసొన, టేబుల్ స్పూన్ నిమ్మరసం కలపాలి ఈ మిశ్రమాన్ని కుదుళ్లకు పట్టించి ఓ పావుగంట ఆరనివ్వాలి. ఆపై గోరు వెచ్చని నీళ్లతో డిగేయాలి. ఇలా వారానికోసారి చేసి చూడండి. జుట్టు పట్టుకుచ్చులా మెరిసిపోతుంది.
- మొటిమల మచ్చలతో ముఖం కాంతి విహీనంగా మారినప్పుడు టేబుల్ స్పూన్ బొప్పాయి గుజ్జులో చెంచా చొప్పున తులసిపొడి, తేనె కలిపి రోజూ ఉదయాన్నే ముఖానికి రాయాలి. ఇందులో ఉండే పపైన్ అనే ఎంజైమ్ వాపుని తగ్గించి చర్మాన్ని కాంతి మంతంగా మారుస్తుంది. ❒

# క్రిస్మస్ కేకులు

## క్యారెట్ కేక్



**కావలసినవి:** మైదా-225గ్రా., వంటసోడా-ఏడు గ్రా. పంచదార-325గ్రా., దాల్చినచెక్క-రెండు గ్రా. కోడిగుడ్లు-నాలుగు, నూనె-235గ్రా. వాల్‌నట్లు-120గ్రా. క్యారెట్లు-250గ్రా, చీజ్ ఐసింగ్ కోసం

**తయారుచేసే విధానం:** చీజ్-200గ్రా, ఐసింగ్ షుగర్, గిలక్కొట్టిన క్రీం -100గ్రా చొప్పున, నిమ్మకాయ పొట్టు-కొద్దిగా

**కేక్ తయారీ:** వెడల్పాటి గిన్నెలో నూనె పంచదార, కోడిగుడ్ల సొన తీసుకుని నురగ వచ్చే దాకా బాగా గిలక్కొట్టాలి. ఇప్పుడు క్యారెట్ తప్ప మిగిలిన పదార్థాలన్నీ అందులో వేసి బాగా కలపాలి. చివరగా తురిమిన క్యారెట్ చేర్చాలి. ఈ మిశ్రమాన్ని టిష్యూ పరిచిన ఓవెన్ పాత్రలోకి తీసుకుని 170డిగ్రీల ఉష్ణోగ్రతలో అరగంట సేపు బేక్ చేయాలి. ఆ తరువాత బయటకు తీసి మరికాసేపు ఫ్రిజ్‌లో ఉంచి కేక్‌ముక్కల్లా కోస్తే చాలు. కమ్మని క్యారెట్ కేక్ సిద్ధం.

**ఐసింగ్ తయారీ:** పైన పేర్కొన్న పదార్థాలన్నింటినీ బాగా కలిపితే ఐసింగ్ తయారవుతుంది. ఈ మిశ్రమాన్ని కేక్‌పై పూతలా రాయాలి.

## పైనాపిల్ అప్‌సైడ్ కేక్



**కావలసినవి:** బ్రౌన్‌షుగర్(ముడి పంచదార)-పావు కప్పుమైదా- ఒకటిన్నర కప్పులు, బేకింగ్ పౌడర్-టీస్పూన్‌బేకింగ్‌సోడా- టీస్పూన్, తేనె- ముప్పావుకప్పుచీజ్-ముప్పావు కప్పు, పైనాపిల్‌జ్యూస్-పావు కప్పు వెనీలా ఎసెన్స్-టేబుల్ స్పూన్, నెయ్యి-ముప్పావు కప్పు నిమ్మరసం- 2టేబుల్‌స్పూన్లు, ఆరెంజ్ తొక్కల తురుము-టీస్పూన్ పైనాపిల్ ముక్కలు-20

**తయారుచేసే విధానం:** ఓవెన్‌ను ముందుగానే 180 డిగ్రీల దగ్గర వేడిచేసి ఉంచుకోవాలి. కేకు టిన్నుకి నెయ్యి రాసి బ్రౌన్ షుగర్ చల్లాలి. ఓ గిన్నెలో మైదా, బేకింగ్ పౌడర్, బేకింగ్ సోడా, ఉప్పువేసి కలపాలి. మరో గిన్నెలో నెయ్యి, తేనె, చీజ్, పైనాపిల్ జ్యూస్, వెనీలాఎసెన్స్, నిమ్మరసం, ఆరెంజ్‌తొక్కల తురుము వేసి గిలకొట్టాలి. ఇప్పుడు ఈ మిశ్రమాన్ని మైదా మిశ్రమంలో వేసి బాగా కలపాలి. కేకు టిన్నులో అడుగున పైనాపిల్ ముక్కలు పేర్చాలి. దానిమీద జాగ్రత్తగా కేకు మిశ్రమాన్ని వేసి సుమారు 25 నుంచి 30 నిమిషాలు బేక్ చేయాలి. కేకు గోధుమరంగులోకి మారాక బయటకు తీసి అరగంట సేపు చల్లారనివ్వాలి. తరువాత జాగ్రత్తగా టిన్నును ప్లేటులోకి బోర్లించి ముక్కలుగా కోసి అందించాలి.

## బాదం కేక్‌కు కావలసినవి

**కావలసిన పదార్థాలు :** బాదం- ఒక కప్పు, మొక్కజొన్నపిండి-అరకప్పు మైదా-అరకప్పు, వంటసోడా-చెంచా, వెన్న-వంద గ్రా, పంచదార-పొడి కప్పున్నర, వెనిల్లా ఎసెన్సు-అరచెంచా, గుడ్లసొన-రెండు కప్పులు (ఆరుగుడ్లు), క్రీం-పావుకప్పు

**తయారుచేసే విధానం:** బాదంను ముందురోజు నానబెట్టి మర్నాడు మిక్సీలో వేసి మెత్తగా రుబ్బాలి. ఒక పాత్రకు కొద్దిగా వెన్నరాసి పైన రెండుచెంచాల మైదా చల్లి పక్కన పెట్టుకోవాలి. మొక్కజొన్న పిండిలో మిగిలిన మైదా, వంటసోడా కలిపి ఉంచుకోవాలి. బాదం ముద్దలో వెన్న వేసి బాగా కలియతిప్పాలి. వెన్న రాసి పక్కన పెట్టిన పాత్రలో వేసి బేక్ చేయాలి. అరగంట య్యాక బయటకు తీసి పంచదార పొడి చల్లితే బాదం కేక్‌సిద్ధ మయినట్టే.



## బనానా-కాఫీ కేక్

**కావలసిన పదార్థాలు :** అరటిపండ్లు - 2 గుండ్రంగా కట్ చేసుకోవాలి) బ్రౌన్ సుగర్-1 కప్పు, నూనె- అరకప్పు, మైదాపిండి- 1 కప్పు, బేకింగ్ పౌడర్, బేకింగ్ సోడా- 1 టేబుల్ స్పూన్ చొప్పున, పాలు-అరకప్పు, చాక్లెట్ చిప్స్-1 టేబుల్ స్పూన్

**తయారీ :** ముం దుగా అరటి పండు ముక్కలు, నూనె, బ్రౌన్ సుగర్ మిక్సీ బౌల్‌లో వేసుకుని మిక్సీ పట్టుకోవాలి.అనంతరం ఆ మిశ్రమంలో మైదాపిండి, బేకింగ్ పౌడర్, బేకింగ్ సోడా వేసుకోవాలి. ఇందులో కొద్దికొద్దిగా పాలు పోసు కుంటూ క్రీమ్‌లా బాగా కలుపుకోవాలి. తర్వాత నచ్చిన షేప్‌లో ఉండే బేకింగ్ బౌల్ తీసుకుని.. దానిలోపల నూనె పూయాలి.

5. ఈ మిశ్రమాన్ని బౌల్‌లో మేసు కుని.. చాక్లెట్ చిప్స్ జల్లుకుని.. ఓవెన్‌లో బేక్ చేసుకోవాలి. కాస్త చల్లారిన తర్వాత నచ్చి విధంగా గార్నిష్ చేసుకుని.. సర్వ్ చేసుకోవాలి.



# ముగ్గులకు ఆహ్వానం



ముగ్గుల సీజన్ వచ్చేసింది. న్యూఇయర్, సంక్రాంతి పండుగలకు ముగ్గులతో స్వాగతం పలికేందుకు మహిళలు సిద్ధపడు తున్నారు. ఈ సందర్భంగా వార్త 'చెలి' కూడా మీ ముగ్గులను ఆహ్వానిస్తోంది...

**సూచనలు**

- ☛ మీరు పంపే ముగ్గులను ఎ4 పేజీలోనే పంపాలి.
- ☛ పేపర్‌కు ఒకసైడు మాత్రమే మీ ముగ్గులు ఉండాలి.
- ☛ ముగ్గులు ఎన్ని చుక్కలో స్పష్టంగా రాయాలి. ముగ్గుల కలర్ క్వాలిటీ కూడా బాగా వుండాలి.
- ☛ ముగ్గులతో పాటు మీ పాస్‌ఫొటోలను పంపాలి.
- ☛ మీ అడ్రసును స్పష్టంగా రాయాలి.
- ☛ ఈమెయిల్‌లో ముగ్గులను పంపేవారు దయచేసి ఇంటర్నెట్ ముగ్గులనుకాపీచేసి పంపితే వాటిని ప్రచురించం.
- ☛ కొత్త ముగ్గులకు ప్రాధాన్యత ఇవ్వబడును.
- ☛ గత సంవత్సరం పంపిన ముగ్గులను మళ్లీ పంపవద్దు.

**మా చిరునామా:**
**ఎడిటర్, వార్త**
**(చెలిడెస్క్),**
**396, డిబిఆర్ మిల్స్‌రోడ్,**
**లోయర్‌ట్యాంక్‌బండ్,**
**హైదరాబాద్- 500080.**
**మెయిల్ : cheli@vaartha.com**

# ఒకే ఇన్నింగ్స్‌లో విజయం సాధించిన ఉమన్ ఇండియా



## ఇంగ్లండ్‌పై 347 పరుగుల భారీ తేడాతో విక్టరీ

**న్యూఢిల్లీ:** మహిళల క్రికెట్‌లో టీమిండియా తన పట్టుకొనసాగిస్తోంది. 17 ఏళ్లుగా ఓటమిలేని జట్టుగా కొనసాగుతోంది. ఇంగ్లండ్‌జట్టుపై సొంతగడ్డపై జరిగిన ఏకైక టెస్ట్‌లోకూడా భారీ విజయం సాధించింది. ముంబై వేదికగా శనివారం ముగిసిన ఈ మ్యాచ్‌లో సమిష్టిగా చెలరేగిన టీమిండియా 347 పరుగుల భారీ తేడాతో గెలిచింది. మహిళల క్రికెట్ చరిత్రలోనే భారీ పరుగుల తేడాతో గెలిచిన జట్టుగా భారత్ నిలిచింది. ఈ విజయాన్ని భారత్ ఆటగాళ్లు వినూత్న రీతిలోసంబరాలు చేసుకున్నారు.

ట్రోఫీతో ఫోటోలు దిగే సమయంలో విభిన్నంగా సెల్ఫీలు తీసుకుని ట్రెండింగ్‌లోనిలిచారు. జెమీమా రోడ్రిగ్స్ నేలపై పడుకుని సెల్ఫీ తీయడం సోషల్‌మీడియాలో వైరల్ అయింది. ఏకైక మ్యాచ్ విజయానంతరం ట్రోఫీ అందుకుని నేరుగా జట్టులోకి కొత్తగా వచ్చిన అరంగేట్ర ప్లేయర్‌కు అందించింది. 2007 టి20 ప్రపంచకప్ విజయానంతరం టైటిల్ అందుకున్న అప్పటి కెప్టెన్ మహేంద్రసింగ్‌ధోనీ తీసుకెళ్లినేరుగా యువ ఆటగాళ్లకు ఇచ్చాడు.

అప్పటినుంచి ప్రతి కెప్టెన్ టైటిల్ తీసుకెళ్లి టీమ్‌లోనియువ ఆటగాళ్లకు అందిస్తోన్నారు. 479 పరుగుల లక్ష్యంతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన ఇంగ్లండ్ జట్టును దీప్తిశర్మ 32/4, పూజావస్త్రాకర్ 23/3, రాజేశ్వరి గైక్వాడ్ 20/3 వికెట్లు తీయడంతో 131 పరుగులకే కుప్పకూలింది. ఒక్కసెషన్‌లోనే ఇంగ్లండ్ ఆలౌట్ కావడం గమనార్హం. ఒకే ఒక్క సెక్షన్‌లోప్రత్యర్థిని ఆలౌట్‌చేసిన జట్టుగా భారత్ రికార్డు సాధించింది. ఇంగ్లండ్ బ్యాటర్లలో చార్లీడీన్ 33 బంతుల్లో 3 ఫోర్లతో 20 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచింది. మొదట బానయటింగ్‌చేసిన హర్మన్‌సేన తొలి ఇన్నింగ్స్‌లోనే 428 పరుగుల భారీస్కోరు చేసింది. అరంగేట్రప్లేయర్ సతీశ్‌శుభా 69, జెమీమా రోడ్రిగ్స్ 68, యస్తికా భాటియా 66చ, దీప్తిశ్మ 67 అర్ధసెంచరీలతో చెలరేగిపోయారు.




# సన్‌రైజర్స్ జట్టులోకి రోహిత్‌శర్మ?

**ముంబయి:** ఐపిఎల్ 2024 సీజన్‌నేపథ్యంలోకెప్టెన్‌ను మారుస్తూ ముంబై ఇండియన్స్ తీసుకున్న నిర్ణయం తీవ్ర చర్చనీయాంవం అయింది. రోహిత్‌శర్మను తప్పించి పాండ్యాను కొతనతకెప్టెన్‌గా ముంబయి ఇండియన్స్ నుప్రకటించడంతో రోహిత్‌ఫ్యాన్స్ సుమారు నాలుగు లక్షలమందివరకూ ముంబంయి ఇండియన్స్ సోషల్‌మీడియా హ్యాండిల్‌ను అన్‌ఫాలోచేసారు. కొందరయితే జట్టు జెర్సీ, క్యాప్‌లను తగులబెడుతున్నారు. రోహిత్‌శర్మ ముంబయి జట్టునుంచి తప్పుకోవాలని డిమాండ్‌చేస్తున్నారు. తెలుగు రాష్ట్రాల అభిమానులు కొతనతప్రతిపాదనను తెరపైకి తెచ్చారు. రోహిత్ ముంబయి జట్టును వీడి సన్‌రైజర్స్ హైదరాబాద్‌లోకి వచ్చేయాలని కోరుతున్నారు.

ఆరంభంలో రోహిత్ హైదరాబాద్ జట్టు డెక్కన్ ఛార్జర్స్ తోనే ఆడాడని, 2009లో టైటిల్ గెలవడంలోకూడా రోహిత్‌కీలకపాత్రపోషించాడనిగుర్తుచేస్తున్నారు. ప్రస్తుతం ఆరెంజ్ ఆర్మీకి కెప్టెన్ అవసరం ఉందని, రోహిత్ జట్టులోకి వస్తే తిరుగుండదని పోస్టులు వెల్లువెత్తిస్తున్నారు. సన్‌రైజర్స్ మేనేజ్‌మెంట్‌కూడా రోహిత్‌తో సంప్రదింపులు జరపాలనికోరుతున్నారు. సన్‌రైజర్స్ ను రోహిత్ అంగీకరిస్తాడా అంటే అవునని చెప్పలేం. రోహిత్‌ను సంప్రదించాకేహార్ధిక్‌కు కెప్టెన్సీ ఇచ్చినట్లు ముంబయి మేనేజ్‌మెంట్ తెలిపింది. పాండ్యా ట్రేడింగ్‌దగ్గర్నుంచి కెప్టెన్‌గాప్రకటించేవరకూ ప్రతి విషయం రోహిత్‌కు తెలుసునని ఆతడితో మాట్లాడామని చెపుతోంది. అందువల్ల ముంబయి జట్టును వీడి సన్‌రైజర్స్ కు రోహిత్ ప్రాధాన్యత ఇస్తాడనికూడా భావించలేమని కొందరు రోహిత్ ఫ్యాన్స్ పేర్కొంటున్నారు. తన చివరిమ్యాచ్ ముంబయి ఇండియన్స్ తోనే ఆడతానని కూడా రోహిత్ గతంలో చెప్పాడు. అవసరమైతే ఐపిఎల్‌నుంచి తప్పుకుంటాడేమోకానీ ఫ్రాంచైజీ మారడని రోహిత్ వీరాభిమానులు నెట్టింట కామెంట్లు హోరెత్తించారు.

# ఆసీస్ తొలిటెస్ట్ మ్యాచ్‌లోనే బాబర్ ఘోర వైఫల్యం



**పెర్త్:** ఆస్ట్రేలియాతో తొలిటెస్టు సందర్భంగా పాకిస్థాన్ జట్టు మాజీ కెప్టెన్ బాబర్ ఆజమ్ విఫలం అయ్యాడు. స్థాయికి తగినట్లు రాణించలేక విమర్శలు ఎదుర్కొంటున్నాడుఏ. భారత్ వేదికగా వన్డే ప్రపంచకప్ 2023లో పాక్ ఘోర ఓటమి నేపథ్యంలో బాబర్ కెప్టెన్సీ నుంచి తప్పుకున్న సంగతి తెలిసిందే. మూడు ఫార్మాట్లలోను కెప్టెన్‌గా నిష్క్రమించాడు. ఆతడి స్థానంలో టెస్టుకెప్టెన్‌గా షాన్ మసూద్, టి20 నాయకుడుగా షాహిన్‌అఫ్రిదిలు బాధ్యతలు చేపట్టారు. ఈ నరకమంలో కెప్టెన్ మార్పు తర్వాత పాక్‌జట్టు తొలిసారి ఆసీస్ పర్యటనకువెళ్లింది. తొలిమానయచ్‌లో ఆసీస్ 113.2 ఓవర్లలో 487 పరుగులకు ఆలౌట్ అయింది. ఓవర్‌నైట్ స్కోరు 346/5తో ఇన్నింగ్‌స కొనసాగించిన ఆసీస్ 141 పరుగులు జోడించి మిగిలిన ఐదు వికెట్లునష్టపోయింది. ఈక్రమంలో శనివారం మూడోరోజు ఆటసందర్భంగా ఐదోస్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన బాబర్ 54 బంతులతో 21పరుగులుమాత్రమే చేసి ఔట్ అయ్యాడు. మిచెల్ మార్ష్ బౌలింగ్‌లో అలెక్స్ కానయరీకి క్యాచ్ ఇచ్చి పెవిలియన్‌చేరాడు. ఈనేఉపతనయంలో ఆతడి బ్యాటింగ్ తీరుపై మరోసారి విమర్శలు వస్తున్నాయి. ఆసీస్ పాక్ మ్యాచ్‌కు కామెంట్రీ ఇస్తున్న పాక్ దిగ్గజ పేసర్ వసీం అక్రమ్ సైతం బాబర్‌ప్రదర్శనపై పెదవి విరిచాడు. ఇందుకు సంబంధించిన విడియో ఇపుడు వైరల్ అవుతోంది.

## వన్డేవరల్డ్‌కప్‌కు ముందే కెప్టెన్సీ మార్పుపై రోహిత్ లీక్


**ముంబయి:** రోహిత్‌శర్మను కెప్టెన్‌గా మారుస్తారన్న అంశానినన ప్రపంచకప్‌కుముందే రోహిత్ శర్మ చెప్పాడు. వన్డే ప్రపంచకప్‌కు ముందే రోహిత్‌శర్మకు కెప్టెన్సీ మార్పుపై ముంబయి ఇండియన్స్ చెప్పేసిందని తెలుస్తోంది. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఫ్రాంచైజీ రోహిత్‌శర్మకు కెప్టెన్సీ మార్పు వెల్లడించిందని తెలుస్తోంది. దీనితో పాండ్యా సారథ్యంలో ఆడేందుకు రోహిత్‌కూడా అంగీకరించినట్లు తెలుస్తోంది. ముంబయి ఇండియన్స్ జట్టు తమ జట్టు మాజీ ప్లేయర్ హార్ధిక్ పాండ్యాను దక్కించుకోవాలనిభావించాకా ఆతడిని సంప్రదిం చింది. తనకు జట్టు పగ్గాలు ఇస్తేనే వస్తానన్న కండిషన్ పెట్టాడని సమాచారం. ముంబయి ఇండియన్స్ ఆతడిని కొనుగోలుచేసిన దానికంటే రెట్టింపు మొత్తం డిమాండ్‌చేసిందని, అయినా సిద్ధంఅయి ముంబయి మేనేజ్‌మెంట్ ఆమొత్తంటైటాన్స్ కు ఇచ్చేందుకు ఒప్పుకుంద ని తెలుస్తోంది. అలాగే రోహిత్‌నుద్దేశించి ముంబయి ఇండియన్స్ కూడా పోస్టుపెట్టింది. 2013లో జట్టుకెప్టెన్‌గా వచ్చావు. నువ్వు అప్పుడు ఒక్కటేఅడిగావు. మాపైనమ్మకం ఉంచం డి అని నువ్వుమాకు చెప్పావు. నీ కెప్టెన్సీ లో ఐదు ఐపిఎల్‌ట్రోఫీలు, ఒక ఛాంపియన్‌ట్రోఫీని అందించాడు. ధన్యవాదాలు కెప్టెన్ రోహిత్‌శర్మ అని ట్వీట్‌చేసింది.

# పాకిస్థాన్‌లోనే ఛాంపియన్స్ ట్రోఫీ




**న్యూఢిల్లీ:** ఆసియాకప్ 2023 నిర్వహణకు సంబంధించి భారత్‌పాక్‌లమధ్య చాలా వివాదాలే నడిచాయి. బిసిసిఐ టీమిండియాను పాక్‌కు పంపించేందుకు నిరాకరించింది. తర్వాతకొన్ని మ్యాచ్‌లు మాత్రమే పాకిస్థాన్‌లోజరిగాయి. ఇపుడు ఛాంపియన్స్ న్స్ ట్రోఫి 2025పైనా నీలినీడలు కమ్ముకున్నాయి. ఎందుకంటే పాకిస్థాన్‌లోనే ఛాంపియన్స్ ట్రోఫీ జరగాల్సి ఉంది. దీనికోసం టీమిండియా పాకిస్థాన్‌కువెళుతుందా లేక గతంలో మాదిరిగానే మ్యాచ్‌లు రెండు వేదికలుగా జరుగుతాయా అన్న సందేహాలు పెరిగాయి. అయితే ఐసిసి పాకిస్థాన్ మధ్య ఒప్పందాలు జరిగాయి. ఆతిథ్యంపై పాకిస్థాన్‌క్రికెట్‌బోర్డు ప్రకటన చేసింది. దుబాయిలోని ఐసిసి ప్రధాన కార్యాలయంలో బోర్డుఛైర్మన్ జకా ఆష్రఫ్, ఐసిసి జనరల్ కౌన్సెల్ జోనాథన్ హాల్‌మధ్య హోస్టింగఖ్ హాకునకల ఒప్పందంపైసంతకంచేసినట్లు పీసీబీ వెల్లడించింది. దీనితో ఇపుడు పాకిస్థాన్‌లోనే ఛాంపియన్స్‌ట్రోఫీ జరుగుతుందని నిర్ధారణ అయింది. అయితే టీమిండియా పాల్గొనడంపై బిసిసిఐ మళ్లీకసరత్తులుచేసి స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది.

# రతన్ టాటాకు బెదిరింపు కాల్స్!



**ముంబై, డిసెంబరు 16:** ఈ మధ్యకాలంలో ప్రముఖ వ్యాపార వేత్తలకు బెదిరింపు లు వస్తున్నాయి. గతంలో రిలయన్స్ అధినేత ముఖేష్ అంబానీకి కూడా బెదిరింపు మెయిల్స్ వచ్చాయి. అయి తే ముంబై వేదికగా మరో సారి ఇలాంటి బెదిరింపులు కలకలం రేపుతున్నాయి. దిగ్గజ పారిశ్రామికవేత్త రతన్ టాటా ప్రాణానికి ముప్పు ఉందని కాల్స్ వచ్చిన విషయం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. ఇటీవల ముంబై పోలీసు కంట్రోల్ రూమ్‌కు గుర్తు తెలియని వ్యక్తి నుంచి కాల్ వచ్చినట్లు తెలుస్తోంది. కాల్ చేసిన వ్యక్తి రతన్ టాటా ప్రాణాలకు ముప్పు ఉందని చెప్పినట్లు పోలీసులు తెలి పారు. అలాగే ఆయనకు భద్రత పెంచాలని లేకుంటే సైరస్ మిస్త్రీలాగే అవుతుందని చెప్పడం పలు అనుమా నాలకు దారితీస్తోంది. సైరస్ మిస్త్రీ టాటా సన్స్ కు మాజీ ఛైర్మన్‌గా బాధ్యతలు నిర్వహించారు. గత యేడాది అహ్మదా బాద్ నుంచి ముంబై వస్తుండగా రోడ్డు ప్రమాదానికి గురై మరణిం చారు. ఈ వారం ప్రారంభంలో ఈ ఘటన చోటు చేసుకుంటే, మూడు రోజుల ఆలస్యంగా వెలుగులోకి వచ్చినట్లు తెలిపారు ముంబై పోలీసులు. దీంతో పోలీసు ఉన్నతాధికారులు అప్రమత్తమయ్యారు. వెంటనే రతన్ టాటా భద్రతను పెంచేందుకు చర్యలు ప్రారంభించారు. ఆయన ఇంటి పరిసరాల్లో విస్తృతంగా తనిఖీలు చేపడుతున్నారు. రతన్ టాటాకు ప్రాణ హాని ఉందని పోలీసులకు వచ్చిన కాల్‌ని ట్రేస్ చేశారు క్రైం బ్రాంచ్ పోలీసులు. అయితే ఈ కాల్ కర్ణాటక నుంచి వచ్చినట్లు తెలిసింది. వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు ఫోన్ చేసిన వ్యక్తిని పట్టుకుని ముంబైకి తీసు కొచ్చారు. అతనిని విచారించగా పుణెకు చెందిన వాడిగా గుర్తించారు.

# కళతగ్గిన బులియన్ మార్కెట్



**ముంబై, డిసెంబరు 16:** ఈ వారం బంగారం ధరలు భారీగా తగ్గాయి. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర శనివారం రూ.450 తగ్గింది. ఈ క్రమంలో దేశంలోని ప్రధాన నగరంలో రిటైల్ విక్రయ ధరలను పరిశీలిస్తే, చెన్నైలో రూ.57,900, ముంబైలో రూ.57,300, ఢిల్లీలో రూ.57,450, కోల్‌కతాలో రూ.57,300, బెంగళూరులో రూ.57,300, కేరళలో రూ.57,300, పుణెలో రూ.57,300, వడోదరలో రూ.57,350, జైపూర్‌లో రూ.57,450, లక్నోలో రూ.57,450, కోయంబత్తూరు లో రూ.57,900, నాసిక్‌లో రూ.57,330, మైసూరులో రూ.57,300, బళ్లారిలో రూ.57,300, గురుగావ్‌లో రూ.57,450, నోయిడాలో రూ.57,450గా కొనసాగుతున్నా యి. ఇదే క్రమంలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధరపై రూ.490 దిగివచ్చింది. దీంతో చెన్నైలో రూ.63,160, ముంబైలో రూ.62,510, ఢిల్లీలో రూ.62,660, కోల్‌కతాలో రూ.62,510, బెంగళూరులో రూ.62,510, కేరళలోరూ.62,510, పుణెలో రూ.62,510, వడోదరలో రూ.62,560, జైపూర్‌లో రూ.62,660, లక్నోలో రూ.62,660, కోయం బత్తూరు లో రూ.63,160, నాసిక్‌లో రూ.62,540, మైసూరులో రూ.62,510, బళ్లారిలో రూ.62,510, గురుగావ్‌లో రూ.62,660, నోయిడాలో రూ.62,660 వద్ద ఉన్నాయి. అదేవిధంగా తెలుగు రాష్ట్రాల్లోని విజయవాడ, విశాఖపట్నం, హైదరాబాద్‌లలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.57,300, 24 క్యారెట్ల బంగారం ధర 62,510 రూపాయలుగా కొనసాగుతున్నాయి.

# మొబైల్ తయారీ రంగంలో 12 లక్షల కొలువులు..

**న్యూఢిల్లీ, డిసెంబరు 16:** ప్రస్తుత ఆర్థిక సంవత్స రంలో మొబైల్ తయారీ రంగం 50 బిలియన్ డాలర్లకు చేరుకుంటుందని కేంద్ర ఐటి శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. ఈ రంగంలో మొత్తం ఎగుమతులు 15 బిలియన్ డాలర్లకు చేరుకుంటాయని కేంద్రమంత్రి తెలి పారు. ఇక దేశంలో మొత్తం ఎగుమతులు లక్ష కోట్ల డాలర్లకు చేరుకోనున్నాయని అశ్విని వైష్ణవ్ చెప్పుకొచ్చారు. మొబైల్ తయారీ రంగంలో రానున్న రోజుల్లో 12 లక్షల ఉద్యోగాలు రానున్నాయని మంత్రి తెలిపారు. మీడియాతో మాట్లాడిన అశ్విని వైష్ణవ్, భారతదేశం నుంచి ఎగుమతి అవుతున్న కేటగిరీల్లో మొబైల్ ఫోన్స్ నాల్గవ అతిపెద్ద ఎగుమతి కేటగిరీగా ఉంది. వచ్చే యేడాది లేదా రెండేళ్లలో మొబైల్ ఫోన్, ఎలక్ట్రానిక్స్ ఎగుమతులు మొదటి 2 లేదా 3వ స్థానానికి చేరుకోను న్నట్లు మంత్రి తెలిపారు. ప్రస్తుతం దేశంలో ప్రాసెస్ చేసిన పెట్రోలి యం, వజ్రాలు, ఇనుము, ఉక్కు, ఫార్మాస్యూటికల్స్ టాప్5 జాబితా లో ఉన్నాయి. భారతదేశం అక్టోబరు 2022 నుంచి స్మార్ట్‌ఫోన్ ఎగు మతుల్లో ఒక బిలియన్ డాలర్లకు పెరిగింది. 2023-24 ఆర్థిక సంవ త్స రానికిగానూ మొదటి 6 నెలల్లో, స్మార్ట్‌ఫోన్ ఎగుమతుల్లో 6.53 బిలియన్ డాలర్లకు పెరిగింది. ఇక 2022-23లో మొత్తం 10.95 బిలియన్ల ఎగుమతులు జరిగాయి. స్మార్ట్‌ఫోన్ ఎగుమతుల్లో గణనీయ మైన పెరుగుదలకు ఆపిల్ ఇండియా కీలక పాత్ర పోషించింది. మొత్తం స్మార్ట్‌ఫోన్ ఎగుమతుల్లో ఆపిల్ 62శాతంగా నమోదయ్యా యి. స్మార్ట్‌ఫోన్ ఎగుమతుల్లో భారతదేశం వేగవంతమైన వృద్ధి సాధించిందని అశ్విని వైష్ణవ్ చెప్పుకొచ్చారు. ప్రభుత్వం చేపట్టిన మేక్ ఇన్ ఇండియా కార్యక్రమం విజయవంతమైందని ఆయన అన్నారు. భారతదేశం మొత్తం ఎగుమతుల్లో 2023 యేడాదికిగాను 775.5 బిలియన్ డాలర్లుగా ఉందని, వీటిలో సరుకుల ఎగుమతులు 450.4 బిలియన్ డాలర్లు కాగా, సేవల ద్వారా 325.4 బిలియన్ డాలర్లుగా నమోదైనట్లు కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Plot No. 12213A, Industrial Estate, Jedcherla Mandal, Mahaboobnagar-509301 Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. RNI No. APTE:/2002/09201